
KLVA102M 300

ప్రజాశక్తి

ప్రజాశక్తి 33వ వార్షికోత్సవ


ప్రత్యేక అనుబంధం

గుంటూరు జిల్లా   ఆగష్టు, 2013   Advt feature



మారుతున్న మీడియా

నీరుగారుతున్న ప్రజాస్వామిక చైతన్యం



- వి.శ్రీనివాసరావు, సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు

చట్టసభలూ, కార్యనిర్వాహకశాఖా, న్యాయస్థానాలూ ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలంటారు. నాలుగో స్తంభం మీడియా. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క-అని ప్రజాస్వామ్యానికి అబ్రహాం లింకన్ నిర్వచనం చెప్పారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చట్టాలు రూపొందించాలి. ఆ చట్టాలను అమలు చేసే బాధ్యత కార్యనిర్వాహకశాఖలది. అంటే అధికారవర్గానిది (బ్యూరోక్రసీ). ఈ చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించి వాటి ద్వారా ఏ పౌరుడికైనా అన్యాయం జరిగితే సరిదిద్దే చర్యలు తీసుకునేది న్యాయస్థానాలు. ఈ మూడు వ్యవస్థలపై నిఘా పెట్టి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించి చైతన్యపరిచే పాత్ర మీడియాది. స్వాతంత్ర్యానంతరం బూర్జువా విలువలతో పోల్చి చూసినప్పుడు ఈ నాలుగో స్తంభం తన పరిధిలో సానుకూల పాత్ర పోషించిందనే చెప్పుకోవచ్చు. ప్రధానంగా 70వ దశకంలో ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పౌరహక్కుల కోసం సాగిన పోరాటంలో పత్రికలు నిర్వహించిన పాత్ర అమోఘం. 1990వ దశకం మన దేశచరిత్రలో ఒక మలుపు. స్వావలంబన నుండి సరళీకరణ విధానాలకు మళ్లిన సందర్భమది. సంక్షేమ ఆర్థిక విధానాల నుండి స్వేచ్ఛామార్కెట్ ఆర్థిక విధానాలకు దారి మళ్లిన కాలం. అప్పటి నుండి బూర్జువావ్యవస్థ తిరోగమనం ఆరంభమైంది. ప్రజలకిచ్చిన సౌకర్యాలన్నింటినీ లాక్కొని సంపన్నులకు కట్టబెడుతున్న వైనం చూస్తున్నాం. ఆర్థికవ్యవస్థలో వచ్చిన మార్పుల కనుగుణంగానే ఇతర వ్యవస్థలూ నడుచుకుంటున్నాయి. ఇందులో మీడియా అగ్రభాగాన ఉంది. ప్రజాస్వామ్యం నుండి కార్పోరేట్‌స్వామ్యం దిశగా దాని ప్రయాణం సాగుతోంది.

సాంకేతికంగా ముందడుగు

ఈ కాలంలో మీడియా స్వభావంలో చాల మార్పులొచ్చాయి. ఒకప్పుడు కేవలం ప్రింట్ మీడియానే ఉండేది. ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా ప్రవేశంతో దాని దశే మారిపోయింది. టివి, కలర్ టివి, కేబుల్ టివి, డిటిహెచ్, ఐపీటివి...ఇలా టివి రంగమే మారిపోయింది. మొదట్లో ఒక ఛానల్లోనే ఎంటర్‌టైన్‌మెంట్, న్యూస్ కలసి వచ్చేవి. ఇప్పుడు న్యూస్ ఛానల్స్ వేరుపడిపోయాయి. 24 గంటల వార్తాఛానళ్లు వచ్చేశాయి. ఇందులో కూడా స్పోర్ట్స్, బిజినెస్ ఛానళ్లు వేరుపడ్డాయి. మరోవైపు ఇంటర్‌నెట్ సమాచార విప్లవాన్నే తీసుకొచ్చింది. ఏ సమాచారమైనా క్షణాల్లో ప్రపంచమంతా



కొత్త పద్ధతుల్ని కనిపెట్టారు. కనిపెడుతున్నారు. ఏ క్షణంలో జరిగిన వార్త ఆ క్షణంలోనే టీవీల ద్వారా లైవ్ టెలికాస్ట్ అవుతున్న రోజుల్లో అదే వార్త మరుసటి రోజు పత్రికల్లో వస్తే ఎవరూ చదవరు. ఏదైనా కొత్తవిషయం పత్రికల్లో కనపడాలి. దాని కోసం జర్నలిజంలోనే మార్పులొచ్చాయి. జరిగిన ఒక ఘటన గురించి కాకుండా దాని పూర్వరంగం, భవిష్యత్తుల గురించిన ఊహాగానాలకు ప్రాధాన్యత పెరిగింది. అన్ని పత్రికల్లోనూ ఒకే విషయం వస్తే దాని కోసం ఒక పత్రిక చదివితే సరిపోతుంది. తమ పత్రిక ప్రత్యేకత చాటుకోడానికి కొత్తకోణంలో స్టోరీలివ్వాలన్న దాహం పెరుగుతోంది. దాని కోసం అందరూ, అన్ని పత్రికలూ చదవాల్సిన పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఈరోజు మాస్పెషల్ ఇదీ అని హెూటళ్ల ముందు బోర్డులు తగిలించినట్లుగా పత్రికలూ ప్రత్యేక స్టోరీలను ప్రచురించి తమ ప్రత్యేకతను చాటుకోడానికి తపన పడుతున్నాయి. టీవీలు-పత్రికల మధ్యపోటీ, పత్రికల్లోనే పత్రికల మధ్య పోటీ- ఇలా పోటీ ప్రపంచంలో మీడియా కూడా పోటీ పడుతోంది. పాఠకులకు, వీక్షకులకు వాస్తవాలు చెప్పడం, చైతన్యపర్చడం, వాటి ఆధారంగా తమంతట తాముగా ప్రజలే జడ్జిమెంటుకు రాగలగడం కాకుండా తాము ఒక అజెండా పెట్టుకొని దాని ఆధారంగా ప్రజలను తామే నడిపించాలన్న తపన మీడియాలో పెరుగుతోంది. వాస్తవాలనుండి సత్యాన్ని గ్రహించే మీడియా స్థానంలో అజెండా సెట్టింగ్ మీడియా ప్రవేశించింది. సరళీకరణ విధానాల ఫలితమిది. దూసుకొస్తున్న మరో మీడియం ఇంటర్‌నెట్. చాపకిందనీరులాగా మధ్యతరగతి బుద్ధిజీవుల్లో అభిప్రాయాల మార్పిడి జరిగిపోతోంది. వేలు, లక్షల సంఖ్యలో నెటిజన్లు ట్విట్టర్ వంటి అనేక ప్రోగ్రామ్‌ల ద్వారా వర్చువల్ స్పేస్‌లో కలుసుకుంటున్నారు. దీన్నే సోషల్ నెట్‌వర్కింగ్ అంటున్నారు. వ్యాపార, వాణిజ్యాలకు కూడా ఇది సాధనంగా మారింది. సాంకేతికంగా వివిధరకాల సాధనాలు కలగలసిపోయి ఒకే సాధనంగా మారుతున్న రోజుల్లోకి ప్రవేశిస్తున్నాం. ఉదాహరణకు స్మార్ట్‌ఫోన్. ఒక మొబైల్ సహాయంతో ఫోన్ వాడటకమే కాకుండా ఇంటర్‌నెట్, ఈబుక్ రీడింగ్, టీవి, కెమేరా, వాయిస్‌రికార్డింగ్... ఇలా వాడుకోవచ్చు. దీన్నే టెక్నలాజికల్ కన్వర్జెన్స్ అంటున్నారు. జర్నలిస్టులకు ఇదెంతో సౌకర్యవంతంగా ఉండే సాధనం.

స్వాతంత్ర్యానికి ముందు తర్వాత మీడియా

ఆధునిక మీడియా పెట్టుబడిదారీ వ్యవస్థలో పుట్టింది. మిగతా విభాగాల మాదిరిగానే దానికీ వర్గస్వభావం ఉంది. ఏ మీడియా ఏ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందనే దాన్ని బట్టి ఆ మీడియా స్వభావం కూడా ఉంటుంది. స్వాతంత్రోద్యమ కాలంలో స్థూలంగా మీడియా స్వాతంత్రోద్యమానికి ప్రతినిధిగా వ్యవహరించింది. బ్రిటీషువారిని సమర్థించే మీడియా కూడా ఉన్నప్పటికీ ప్రజల్లో వాటికంత ఆదరణ లేదు. బూర్జువా మీడియా ఆ కాలంలో అభ్యుదయకర పాత్రనే పోషించింది. కమ్యూనిస్టు మీడియా ప్రవేశంతో శ్రామికవర్గానికి కూడా స్వంత మీడియా ఏర్పడింది. బూర్జువా మీడియాతో పోల్చుకుంటే ఇది మరింత రాడికల్ మీడియా. శ్రామిక ప్రజలకు హక్కుల్ని చాటిచెప్పి వారిని పోరాటయోధులుగా మార్చిన ఘనత కమ్యూనిస్టు మీడియాకే దక్కుతుంది. స్వాతంత్ర్యానంతరం బూర్జువా మీడియా పెట్టుబడిదారుల కొమ్ముకాసే విధంగా మారిపోయింది. కమ్యూనిస్టులపై విషప్రచారం ఇందులో ఒక భాగం. అయినా వార్తల్ని చేరవేసే లక్ష్యాన్ని మాత్రం వీడలేదు. దీనితో పోల్చుకున్నప్పుడు కమ్యూనిస్టు మీడియాకు హంగూ ఆర్భాటం తక్కువ. వనరులు తక్కువ. ప్రభుత్వ ప్రోత్సాహం కరువు. బూర్జువా మీడియా చేరినంత విశాలంగా, వేగంగా కమ్యూనిస్టు మీడియా ప్రజలకు చేరలేకపోయింది. దానితో బూర్జువా మీడియా ప్రభావమే ప్రజలపై ఎక్కువగా ఉండేది. అయితే ఈ మీడియాలో కూడా అభ్యుదయ భావాలు కలవారుండేవారు. వారి కలానికి కొంత స్వేచ్ఛ ఉండేది. అందువల్ల అభ్యుదయ భావాలకూ బూర్జువా మీడియాలో స్థానం లభించేది. కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉండే ప్రాంతాల్లో వారి కార్యకలాపాలకూ కొంత స్థలం కేటాయించేవారు. తమ అభిప్రాయాలను ఎడిటోరియల్ రూపంలోనో, వ్యాసాలు, వ్యాఖ్యానాల రూపంలోనో రాసుకునేవారు. వార్త, వ్యాఖ్యానం రెండు వేర్వేరన్న అభిప్రాయం ప్రబలంగా ఉండేది. ఈ విభజన వాస్తవాలు తెలుసుకోడానికి ప్రజలకు అనుకూలంగా ఉండేది.

సరళీకరణ యుగంలో మీడియా

1990ల తర్వాత ప్రవేశించిన సరళీకరణ ఆర్థిక విధానాల ప్రభావం అన్ని రంగాలతో పాటు మీడియాపైనా పడింది. ప్రజలకు వాస్తవాలు చేరవేసే సాధనంగా గాక లాభాలు సంపాదించి పెట్టే సాధనంగా మీడియా మారిపోసాగింది. మీడియా నడవాలంటే డబ్బులు కావాలన్న భావం పోయి, దాని స్థానంలో డబ్బు సంపాదించడమే లక్ష్యంగా మీడియా నడవసాగింది. నల్లడబ్బును పెట్టుబడిగా మార్చుకునేందుకు ఇదొక మంచి మార్గం. అన్ని పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టినట్లుగానే మీడియాలోనూ పెడుతున్నారు. విదేశీ పెట్టుబడులు కూడా దొడ్డిదారిన ధారాళంగా ప్రవేశిస్తున్నాయి. ఇతర వ్యాపారాలకు లేని రాజ్యాంగబద్ధ హక్కులు మీడియాకు మాత్రమే ఉన్నాయి. ఆ పవిత్ర హక్కుల్ని వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమంటే పౌరహక్కులను హరించడం తప్ప మరోటి కాదు.

కార్పొరేట్‌స్వామ్యం

సరళీకరణ విధానాలతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం వచ్చింది. ఇప్పుడిది కార్పోరేట్‌స్వామ్యం. ప్రజాస్వామ్యాన్ని ఆలంబనగా చేసుకొని ఇది విస్తరించింది. ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టింది. ప్రభుత్వం, మార్కెట్, సివిల్ సొసైటీ (స్వచ్ఛంద సంస్థలకు ఆధునిక రూపం), మీడియా-ఈ నాలుగూ కార్పోరేట్‌స్వామ్యానికి మూలస్తంభాలుగా మారాయి. వాటివాటి పరిధిల్లో ఈ నాలుగూ ఒకే లక్ష్యానికనుగుణంగా పనిచేస్తాయి. ప్రభుత్వ కార్యకలాపాల్లో సివిల్ సొసైటీల పాత్ర పెరిగింది. వారు ఆ నిధులతో శ్రామికప్రజల్ని ప్రభావితం చేస్తుంటారు. మీడియా వారి కార్యకలాపాలకు ఎక్కడలేని ప్రచారం కల్పిస్తుంది. సివిల్‌సొసైటీ కార్యకలాపాల్లో మీడియా మేనేజ్‌మెంట్ ఒక ముఖ్యభాగం.

మారుతున్న మీడియా

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా ఉండాల్సిన మీడియా అదే ప్రజాస్వామ్యాన్ని పట్టుగొమ్మగా చేసుకొని విస్తరిస్తోంది. ప్రజాస్వామ్యం బలపడటానికి తోడ్పడాల్సిన మీడియా అదే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి తాను బలపడుతోంది. లాటిన్ అమెరికా అనుభవం దీనికి సజీవ ఉదాహరణ. 1960లలోనే అమెరికా బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా స్వచ్ఛంద సంస్థలూ, మాస్‌మీడియా కలసి ఐయంఎఫ్ అనుకూల ఉదారవాద ఆర్థిక విధానాలను ముందుకు తీసుకుపోయాయి. దాని పర్యవసానాలను వారు దీర్ఘకాలం నుండి అనుభవిస్తున్నారు. మనదేశంలో స్వాతంత్రోద్యమకాలం నాటితో పోల్చితే ఇది పూర్తిగా విరుద్ధమైన పాత్ర. ఇలా యూటర్న్ తీసుకోడానికి కారణాలేంటో ఇప్పుడు పరిశీలిద్దాం:

సరుకుగా సమాచారం

అన్ని సరుకుల్లాగానే వార్త కూడా వ్యాపార సరుకుగా మారిపోయింది. దాన్ని కొనుక్కోవచ్చు. గతంలో ఎవరైనా ఏదైనా విషయాన్ని ప్రచారం పెట్టుకోవాలనుకుంటే అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చుకునేవారు. ఇది అడ్వర్‌టైజ్‌మెంటు అని అందరికీ సులభంగా తెలిసిపోయేది. నమ్మడం నమ్మకపోవడం వారిష్టం. కాని ఇప్పుడు వార్తల రూపంలో ఒక కంపెనీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా విలేకరులే స్వంతంగా రాస్తున్నారు. చదివేవారు దాన్ని సులభంగా నమ్ముతారు. ఈ వ్యాపార సంస్కృతి రాజకీయాల్లోనూ ప్రవేశించింది. పెయిడ్‌న్యూస్ పేరుతో వార్తలు వస్తున్నాయి. మామూలు వార్తకు దీనికీ తేడా తెలుసుకోలేం. పాఠకుల్ని ప్రభావితం చేసే కొత్త విధానమిది.

కార్పోరేట్ యాజమాన్యాలు

ఒకప్పుడు పత్రికలను ఏదో ఒక భావజాలంతో ప్రభావితమైనవారు పెడుతుండేవారు. ఇప్పుడది పూర్తిగా మారిపోయింది. తమ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాల కోసమే కాకుండా ఇదే ఒక వాణిజ్యంగా భావించి పత్రికలు లేదా టివి ఛానళ్లు పెడుతున్నారు. వార్తను ఒక పవిత్ర వస్తువుగా భావించడం లేదు. వాణిజ్య సరుకుగా మార్చారు. ఇది కూడా అన్నింటిలాగే కొనడానికీ, అమ్మడానికీ వీలైన సరుకు. తాజా ఉదాహరణ: ఇటీవల ఎన్నికల్లో పెయిడ్‌న్యూస్ పేరుతో వార్తలను కూడా అమ్ముకోవడం. దీనిపై ప్రస్తుతం దేశవ్యాపితంగా చర్చసాగుతోంది. కార్పోరేట్ యాజమాన్యాల గుత్తాధిపత్యంలోకి సమాచార వ్యవస్త వెళ్లిపోతోంది.

ఇన్‌ఫోటైన్‌మెంట్

సమాచార, వినోద వ్యవస్థలు రెండూ కలసి "సమాచార వినోదం" (ఇన్‌ఫోటైన్‌మెంట్)గా మారింది. ఉదాహరణకు ప్రముఖ పత్రిక టైమ్, చలనచిత్ర నిర్మాణ సంస్థ వార్నర్ బ్రదర్స్ కలసి టైమ్-వార్నర్‌గా రూపుదిద్దుకుంది. సినిమా, పత్రిక, టివి, ఇంటర్‌నెట్ అన్నీ ఒకే కంపెనీగా మారడం. ఈ గుత్తాధిపత్యం చేతిలో 'సత్యం' బలిపశువుగా మారనుంది. ఈ వ్యవస్థపై ఆధిపత్యం చేసేవారు ఏది చెపితే అదే సత్యంగా మారిపోతుంది. ఒకప్పుడు ఒక అబద్ధాన్ని వందసార్లు చెపితే నిజమవుతుందని సామెత. కాని ఇప్పుడు ఒక్కసారితోనే అబద్ధాన్ని నిజంగా అందరిచేతా నమ్మించగలుగుతోంది కార్పొరేట్ మీడియా.

కార్పోరేట్ ఫైనాన్స్ మీడియా

కార్పోరేట్ యాజమాన్యంలో మీడియా ఉండటమే కాదు వారి చేతనే పోషించబడుతోంది. టీవీలలో వచ్చే అడ్వర్‌టైజ్‌మెంట్స్ అన్నీ రెండు వందల గుత్త కంపెనీలిచ్చేవి. వారు కేటాయిస్తున్న యాడ్‌నిధితోనే అన్ని ఛానళ్లూ నడుస్తున్నాయి. వారు ప్రస్తుతం సంవత్సరానికి రు.2500 కోట్లు కేటాయిస్తున్నారు. దీన్ని వచ్చే ఐదేండ్లలో పదివేల కోట్లకు పెంచాలని యాడ్ కంపెనీలు భావిస్తున్నాయి. ఈ డబ్బునంతా ఆయా కంపెనీలు తమ సరుకులపై వేసి వినియోగదారుల నుండే వసూలు చేస్తారు. ఉదాహరణకు నీవొక టీవీ కొనుక్కుంటావు. దానికోసం నెలకు రెండు వందలో లేక మూడువందలో కనెక్షన్‌కోసం చెల్లిస్తావు. నీవు చెల్లించే డబ్బుతో విధిగా యాడ్స్ కూడా చూడాలి. ఒక ఐదు నిముషాల ప్రోగ్రామ్ ఉంటే పది నిముషాలు యాడ్స్ ఉంటాయి. యాడ్స్ చూడకుండా తప్పించుకోడానికి వీల్లేని రీతిలో ఆయా ప్రోగ్రామ్స్‌ను రూపొందిస్తారు. ఉదాహరణకు ఒక లైవ్‌షోలో ప్రశ్న సంధించి సమాధానం కోసం కమర్షియల్‌బ్రేక్ (యాడ్స్‌కు ముద్దుపేరు) తర్వాత చూడమంటారు. ఒకవేళ మరో ఛానల్‌కు మారితే ఈ లోగా సమాధానం మిస్ అవుతామనే భయంతో వాటిని చూస్తావు. యాడ్స్ ఇచ్చే కంపెనీలు ఆయా ఛానళ్ల ప్రోగ్రామ్స్‌పై సవాలక్ష షరతులు విధిస్తాయి. ఎలాంటి ప్రోగ్రామ్స్, ఏ సమయంలో ప్రసారం చేయాలో వారే నిర్దేసిస్తారు. ఒక కార్యక్రమం బాగులేకుంటే జనం ఆ ఛానల్ చూడరు గాబట్టి జనాన్ని ఆకట్టుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడానికి వారు 'సూచనలు' చేస్తారు. ఏ కార్యక్రమం చూడాలో వీక్షకులు నిర్ణయించుకునే అవకాశం లేదు. వారు నిర్దేశించిన కార్యక్రమాన్ని విధిగా నీవు చూడాలి. నీ మైండ్ సెట్‌ను వారే ఫిక్స్ చేస్తారు. ఇలా కార్యక్రమం కోసం యాడ్స్ కాకుండా యాడ్స్ కోసం టివి కార్యక్రమాలు తయారవుతున్నాయి.

యాడ్స్ డిపార్ట్‌మెంట్లు

నేడు మీడియాలో సర్వాధికారాలు కలిగిన సంస్థలుగా యాడ్ ఏజెన్సీలు, సంస్థలు, డిపార్ట్‌మెంట్లు మారిపోతున్నాయి. మార్కెట్ తత్వం అన్నింటికీ మార్గదర్శకమవుతోంది. యాడ్స్‌లో నటించడం, తయారుచేయడం, మార్కెటింగు ఇలా ఇది ఒక పెద్ద పరిశ్రమగా మారిపోయింది. సినిమాల్లోకి రావాలన్నా ఇది రాచమార్గంగా మారింది. దీనికి అనుబంధంగా మోడల్స్ వ్యవస్థ తయారైంది. మోడల్స్‌ను తయారు చేయడానికి, ఆకర్షించడానికి ఫ్యాషన్ పరిశ్రమ రూపొందింది. ఫ్యాషన్ పరిశ్రమను వృద్ధి చేయడానికి అందాలపోటీలు నిర్వహిస్తున్నారు. దానికోసం కోర్సులు నడుస్తున్నాయి. కాస్మోటిక్ పరిశ్రమ వృద్ధి చెందుతోంది. ఈ విషవలయంలో చిక్కాని యువతులు బలైపోతున్నారు. పత్రికల్లో ఫ్యాషన్ వార్తలకు ప్రాధాన్యత పెరిగింది. అర్ధనగ్నదృశ్యాలు సర్వసాధారణమైపోయాయి. ఎడిటోరియల్ విభాగాలు అనుబంధ విభాగాలుగా మారిపోతున్నాయి. వాటికి యాడ్ ఏజెన్సీలు దిశానిర్దేశం చేస్తున్నాయి. సరళీకరణ విధానాలను బలపర్చడమే కాకుండా సరికొత్త తాత్వికతను వారు ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. సమాజాన్ని విస్మరించి తన గురించి మాత్రమే తాను ఆలోచించేవిధంగా పౌరులను తీర్చిదిద్దడమే దీని అంతిమ లక్ష్యం. వ్యక్తిగత ధోరణులు విస్తరింపచేయడం ద్వారా సమిష్టితత్వాన్ని దెబ్బ తీస్తున్నారు. తద్వారా సంఘటిత ఉద్యమాలు పెరక్కుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

పబ్లిక్ రిలేషన్స్ (పిఆర్వో వ్యవస్థ)

నేడు ప్రతి పరిశ్రమ, డిపార్ట్‌మెంట్‌లో పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్‌మెంటు అనేది ఉంటుంది. కస్టమర్స్‌ను ఎలా ఆకర్షించాలి, ఎలా ఆకట్టుకోవాలి అనేది వీరి ప్రధాన వృత్తి. ప్రజల బలహీనతల్ని నిరంతరం అధ్యయనం చేస్తూ వారి మనోభావాలకనుగుణంగా వార్తల్ని, ప్రోగ్రామ్స్‌ను రూపొందించేందుకు వీరు ప్రయత్నిస్తుంటారు.

రాజకీయాల్లో కార్పోరేట్ మేనేజ్‌మెంట్ సంస్కృతి

యాడ్స్, పిఆర్వో వ్యవస్థలు రెండూ క్రమంగా బలమైన శక్తులుగా మారుతున్నాయి. వ్యాపారాల్లోనే కాకుండా రాజకీయాల్లో కూడా వీరు ప్రముఖపాత్ర వహిస్తున్నారు. ఆధునిక బూర్జువా రాజకీయ వేత్తలు వీరి సలహాలననుసరించే నినాదాలు, వాగ్దానాలు రూపొందిస్తున్నారు. రాజకీయ వేత్తలకు శిక్షణ కూడా వీరే ఇస్తుంటారు. నిద్ర లేచింది మొదలుకొని వారు నాయకుల వెన్నంటి ఉంటారు. బట్టలు ఎలా కట్టుకోవాలి, తిండి ఎలా తినాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలి, వారిని ఆకర్షించే విధంగా ఎలా మాట్లాడాలి, ఉపన్యాసాలు ఎలా చేయాలి, మీడియాలోకి ఎలా ఎక్కాలి వగైరా..వగైరా.. అంశాలన్నీ నేర్పిస్తుంటారు. తద్వారా బూర్జువా వర్గం తాత్కాలికంగానైనా శక్తివంతంగా మారుతోంది. వారి పనిలో నైపుణ్యం పెరుగుతోంది. ఎన్నికల్లో గెలవడం వారి అంతిమ లక్ష్యంగా ఉంటుంది. డబ్బు, ప్రచారం దీనికి సాధనాలుగా మారుతున్నాయి. మీడియా పాత్ర ఇందులో ఇమిడిపోతోంది.

అజెండా సెట్టింగు

ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని కనుగుణంగా వార్తల్ని రూపొందించడం. వాస్తవాలతో వారికి పనిలేదు. వంటలు వండినట్లుగా వార్తల్ని కూడా వండేస్తున్నారు. మసాలాలు దట్టించి రుచికరంగా తయారు చేస్తున్నారు. దానికయ్యే యావత్‌ఖర్చును మన జేబుల్లోంచే పెట్టిస్తున్నారు. పైగా లాభాలు దండుకుంటున్నారు. పాఠకులు లేదా వీక్షకులు ఆ అజెండాలో అంతర్భాగంగా మారిపోతున్నారు. తమ అజెండా కనుకూలంగా ప్రజల్లో ఒక రకమైన మాస్ హిస్టీరియా (వేలంవెర్రి)ని సృష్టిస్తుంటారు. ఎవరైనా వారి అజెండాకు భిన్నంగా మాట్లాడితే వారిని ఉలిపికట్టె కింద జమ కట్టి ఒంటరి పాటు చేసే ప్రయత్నం చేస్తారు. ఉదాహరణకు సిపియం పార్టీ నాయకులు ఒక విలేకరుల సమావేశం పెట్టి మురికివాడల ప్రజల సమస్యల గురించి వివరించారనుకోండి. దానిపై వారు కొన్ని ప్రశ్నలడుగుతారు. అవి అసలు విషయానికి సంబంధించి ఉండవు. ఏ ప్రత్యేక తెలంగాణా గురించో లేక మరోపార్టీతో వివాదం గురించో అడుగుతారు. మనం చెప్పిన విషయంతో సంబంధం లేకుండా వారడిగిన ప్రశ్నల ఆధారంగా తమ స్వీయ అజెండాకు అనుగుణంగా వార్త రాసేస్తారు. పార్టీలోపల తమ అజెండాను ప్రవేశపెట్టే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి ప్రయోగాలకు పూనుకుంటుంటారు. వైయస్ మరణంపై తెలుగు ఛానల్ ఒకటి టెలికాస్ట్ చేసిన వార్త రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చిన విషయం మనకు గుర్తుంది. తమిళనాడులో సిఐటియు నాయకులు వరదరాజన్ మృతిపై పియంకె ఛానల్ ఇచ్చిన వార్త ఎలాంటిదో మనకు తెలుసు.అవే ఛానళ్లు ప్రజలకుపయోగపడే వార్తలకు అంత ప్రాధాన్యతనివ్వవు. ప్రపంచీకరణ ప్రభావాలకు న్యాయస్థానాలు ఎలా గురయ్యాయో, కార్మికులకున్న రాజ్యాంగ హక్కులను ఎలా మరచిపోతున్నాయో ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరిచ్చిన తీర్పును ఏ ఛానలుకానీ, పత్రికకానీ ప్రకటించలేదు. అరుణాచల్‌ప్రదేశ్‌లోకి చైనా మిలటరీ చొచ్చుకువచ్చి ఇద్దరు జవాన్లను కూడా కాల్చేసిందని మీడియా కోడై కూసింది. ఇది ఎంత పచ్చి అబద్ధమో మన విదేశాంగశాఖే వివరణ ఇవ్వాల్సి వచ్చింది. చైనా వ్యతిరేకతను రెచ్చగొట్టే అజెండా కనుగుణంగానే ఇలాంటి వార్తల్ని సృష్టించారు. దీని వెనుక సామ్రాజ్యవాదుల, ఆయుధతయారీ కంపెనీల ప్రయోజనాలున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇలాంటి ఉదాహరణలెన్నయినా ఇచ్చుకోవచ్చు.

ద్వంద్వ ప్రవృత్తి

వార్త పవిత్రం, వ్యాఖ్యానం స్వంతం అనేది గతం. ప్రస్తుతం వ్యాఖ్యానమే వార్తగా మారింది. ప్రజల్ని చీలగొట్టేందుకు మీడియా నగ్నంగా ప్రయత్నిస్తోంది. పోస్టుమోడ్రనిస్టు దృక్పథమే వారికి దిశానిర్దేశం చేస్తోంది. శ్రామికవర్గం కోర్కెల పట్ల వ్యతిరేక వైఖరి, కార్పోరేట్ల ఆందోళన పట్ల అధిక శ్రద్ధ నేడు మీడియాలో కనిపిస్తున్న వైఖరి. ఉదాహరణకు వైద్యవిద్యార్థులు సమ్మె చేస్తే సమాజానికి ఎంత నష్టం జరుగుతుందో లెక్కలతో సహా మీడియా ప్రచురించింది. అదే మీడియా కుల, మత, ప్రాంతీయోద్యమాలు నడిచినప్పుడు వాటిని బలపరుస్తోంది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సందర్భంగా ఉస్మానియా, ఆంధ్ర విశ్వవిద్యాలయంతో సహా విద్యాలయాలు ఎన్నిరోజులు మూతపడ్డా దాని వల్ల విద్యా సంవత్సరం ఎలా నష్టపోతుందో మాత్రం ఒక్క ప్రధాన మీడియా కూడా లెక్కలివ్వలేదు. ఎన్ని ఆర్టీసీ బస్‌లు తగలబడ్డా పట్టించుకోలేదు. అదే కార్మికులు సమ్మెచేస్తే లెక్కలేస్తుంది.

రియాల్టీ, లైవ్ షోలు

ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్లలో ఇవి సర్వసాధారణమై పోయాయి. ఇదే న్యూస్ ఛానళ్లు కూడా నడవడం మొదలు పెట్టాయి. ప్రతివార్తనూ నాటకీయం చేసి వీక్షకుల దృష్టి తమ ఛానల్‌పైనే ఉండేట్లు చూసుకోవడం. ఒక ఘటనను ఆసరా చేసుకొని చిలవలు పలవలు చేసి జరగరానిదేదో

మిగతా ...4లో

మారుతున్న మీడియా

2వ పేజీ తరువాయి

జరగబోతున్నట్లు బిల్డప్ ఇవ్వడం. అంతా అయ్యాక శుభం కార్డు వేయడం. ఇలా మానవ ప్రవృత్తిలోని బలహీనతల్ని బయటకు లాగి మెస్మరైజ్ చేయడం.. మీడియాలో ఇదొక కళగా మారింది.

సెలబ్రిటీ కల్చర్

వ్యాపార ప్రయోజనాలకోసం వ్యక్తిఆరాధనను ప్రోత్సహించడాన్ని కార్పోరేట్‌యుగంలో సెలబ్రిటీ కల్చర్ అంటున్నారు. వ్యక్తులకు లేని గొప్పతనాన్ని ఆపాదించి వారిని సమాజానికి రోల్‌మోడల్స్‌గా చెపెట్టడం. ఆ తర్వాత వారిని తమ సరుకుల అమ్మకాలకు కమాడిటీ అంబాసిడర్స్ లేదా ప్రమోటర్స్‌గా కాంట్రాక్టు కుదుర్చుకోవడం.~లాంటి వారినే బూర్జువాపార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలకు కూడా వాడుకుంటుంటారు.

మీడియాక్రసీ

జనం కోసం, జనం చేత, జనం యొక్క అనేది పోయి మీడియా కోసం, మీడియా కొరకు, మీడియా చేత రూపొందించబడిన కార్యక్రమాలు తయారయ్యాయి. వీక్షకుడు లేదా పాఠకుడు చదరంగంలో పావుగా మారిపోతున్నాడు. వివిధ రంగాల్లో మేటిగాళ్లను సెలబ్రిటీలుగా సృష్టించి వారి ద్వారా పాఠకులు లేదా వీక్షకుల బుర్రలను 'బాగు' చేయడం అనే పనికి పూనుకుంటున్నారు. నిజజీవితంలో ఒక సినీ కళాకారుడేంటో అందరికీ తెలుసు. కాని వారి చేత ఒక సినిమాలో జనబాంధవుడిగా చూపెట్టి తద్వారా వారి ఇమేజ్‌ను పెంచి వారి చేతనే యాడ్స్ చేయించడం. జనానికి జీవిత సూక్తులు చెప్పించడం వంటివి చేస్తుంటారు. ఉదాహరణకు మొన్నటి ఎన్నికల్లో సినీ, క్రీడాకారుల చేత ఓటు విలువ గురించి యాడ్స్ ఇప్పించారు. కాని తీరా ఎన్నికలొచ్చే సరికి వారే ఓటేయలేదు. రాజకీయాల్లోనూ ఈ సెలబ్రిటీ కల్చర్‌ను ప్రవేశపెడుతున్నారు. సమిష్టి నాయకత్వాన్ని బలహీనపరచి దాని స్థానంలో వ్యక్తులను శక్తులుగా మార్చే యత్నం చేయడం, వారి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, ఆ పలుకుబడితో జనాన్ని కంట్రోలు చేసే ప్రయత్నం చేయడం జరుగుతోంది.

ప్రజల ప్రజాస్వామిక చైతన్యాన్ని అణచివేయడం

అనుభవం నుండి పాలకవర్గాలు కూడా పాఠాలు నేర్చుకుంటాయి. 1970లలో ఉద్యమాలను అణచి తమ పరిపాలనను శాశ్వతం చేసుకోవాలనుకున్నారు. ఆఖరికి తెగబడి ఎమెర్జెన్సీ విధించారు. కాని ప్రజల ప్రజాస్వామిక చైతన్యం ముందు ఓడిపోకతప్పలేదు. భౌతికంగా అణచివేయడం సాధ్యం కాదనుకున్న పాలకవర్గాలు ప్రజలను మానసికంగా, సైద్ధాంతికంగా తమకనుకూలంగా మలచుకోవాలనుకున్నారు. అందుకు మీడియా వారి చేతిలో సాధనంగా మారింది. ప్రజాస్వామిక చైతన్యాన్ని అణచేసాధనంగా మీడియా రూపాంతరం చెందుతోంది. ఇదే వర్తమానంలో ప్రమాదకర అంశం.

ఘోస్ట్ (దెయ్యం) జర్నలిజం

దెయ్యాలు వేదాలు వల్లించడం అని మన పెద్దలు చెప్పారు. కాని ఇక్కడ దెయ్యం (ఘోస్ట్) మనకు కనపడరు. వినిపిస్తుంటారు. ఒక జర్నలిస్టు దేహంలోకి ఈ ఘోస్ట్ దూరిపోతాడు. తనకు కావాల్సిన ప్రశ్నల్ని వారి చేత ప్రతికక్షులను అడిగిస్తుంటారు. అనుకున్న దాన్ని వారి ద్వారా రాబట్టడమే ఈ ఘోస్ట్‌ల లక్ష్యం. దాని కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తుంటారు. ఇలాంటి జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు అవార్డులిచ్చి సత్కరిస్తుంటారు. వారినీ సెలబ్రిటీలు మారుస్తారు. కార్పోరేట్ జర్నలిజానికి ఇలాంటి వారిని ప్రతినిధులుగా మనం భావించవచ్చు.

వైరుధ్యాల నడుమ సానుకూలపాత్ర

ఈ ధోరణులన్నింటి గురించి చెప్పుకుంటున్నామంటే ఇక మీడియాలో మంచి అన్నది లేదని అర్థం కాదు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా ఉన్నంతలో కొంత సానుకూల పాత్ర పోషిస్తున్న స్థితి లేకపోలేదు. అభ్యుదయ భావాలుగల జర్నలిస్టులు తమ స్థానాలను ఉపయోగించుకొని సామాజిక దృక్పథంతో సానుకూల పాత్ర పోషిస్తున్నారు. యాజమాన్యాల నుండి గడ్డుపరిస్థితులను కూడా వారు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో వివిధ మీడియా గ్రూపుల మధ్య వ్యాపార, రాజకీయ ప్రయోజనాలున్నాయి. ఈ వైరుధ్యాల మూలంగా ఒకరి గోతిని మరొకరు తవ్వే ప్రయత్నం చేస్తుంటారు. దొంగలు దొంగలు తిట్టుకుంటే ఊళ్లో పెద్ద మనుషుల పేర్లన్నీ బయటకొస్తాయని సామెత. అలాగే వీరూ తమ స్వప్రయోజనాల కోసమైనా కొన్ని వాస్తవాలను ప్రజలకు చెపుతారు. ఆ రూపంలో సమాజానికి కొంత మేలు జరుగుతోంది.

ప్రత్యామ్నాయ జర్నలిజం

ప్రజాస్వామిక స్ఫూర్తితో మీడియాను నడపడమే ప్రస్తుతదశలో ప్రత్యామ్నాయ జర్నలిజం లక్ష్యం కావాలి. ఇది ఎంత కష్టమో వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇలాంటి మీడియాకు ప్రోత్సాహం ఉండదు. యాడ్స్ రావు. దాడుల్ని ఎదుర్కోవాలి. ఇలాంటి చోట పనిచేసే వారికి ఎంత సమర్థత ఉన్నా గుర్తింపు రాదు. రానీయరు. అయినా ఉత్తమ ప్రజాస్వామిక సమాజాన్ని సాధించాలంటే జర్నలిస్టులు కూడా కొన్ని త్యాగాలకు సిద్ధపడాలి. దీన్ని మరో స్వాతంత్ర్యోద్యమంగా భావించి కలంతో సమరం చేయాలి. ప్రత్యామ్నాయ జర్నలిజానికి మూడు లక్షణాలుండాలి. ఒకటి: ఆధునికత, రెండు: వృత్తినైపుణ్యం, మూడు: సామాజిక వర్గ దృక్పథం. మొదటి రెండు లక్షణాలుండి మూడోది లేకుంటే అది అభ్యుదయానికి పనికి రాదు. అది ప్రజాశత్రువులకు ఉపయోగపడుతుంది. మూడోది మాత్రమే ఉండి మొదటి రెండు లేకుంటే ఎంత మంచి అభిప్రాయమైనా, సమాచారమైనా ప్రజల్లోకి పోదు. ఏదైనా ఒక అభిప్రాయం ప్రజలకు పడితే అది శక్తిగా మారుతుంది. ఒక భావజాలాన్ని ప్రజలంగీకరిస్తేనే అది భౌతికశక్తిగా మారుతుందని లెనిన్ చెప్పారు. సమాచారం ఆధారంగా స్వతహాగా పాఠకుడు లేదా వీక్షకుడు జడ్జిమెంటుకు రాగలిగే విధంగా వార్తల్ని మలచడమే ఉత్తమ జర్నలిజం. ఈ కోవలో అవసరమైన శిక్షణ సిబ్బందికి ఇవ్వాలి. అది నిరంతరం సాగాలి. ఒకసారి నేర్చుకుంటే సరిపోతుందనుకుంటే అది పొరపాటు. అభివృద్ధి మార్పులో ఉంటుంది. మార్పు నిరంతరం సాగుతుంది. ఏ క్షణంలో అది ఆగిపోతుందో ఆ క్షణంలో అభివృద్ధి కూడా ఆగిపోతుంది. ఒక వ్యక్తి శక్తి అతని భుజబలంలో లేదని, ఒక మార్పుకు ఎలా స్పందిస్తాడనేదానిపై ఆధారపడి ఉంటుందని ప్రముఖ సైంటిస్టు డార్విన్ అన్నారు. తను మారుతూ సమాజాన్ని మార్చాలన్న ధ్యేయంతో ఏ జర్నలిస్టయినా సాగితే అదే ప్రత్యామ్నాయ జర్నలిజానికి నిర్వచనంగా మారుతుంది.

ప్రత్యామ్నాయానికి ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు బాటలు పరుస్తూనే ఉంటారు. చైనా విప్లవం గురించి ప్రపంచానికి ఎడ్గార్‌స్నో (అమెరికన్ జర్నలిస్టు) తన 'చైనాపై అరుణతార' ద్వారా వివరించకుంటే ప్రపంచ ప్రజలకు దాని గురించి తప్పుడు అభిప్రాయం ఏర్పడి ఉండేది. అయితే ఒక వాస్తవాన్ని వివరించడంతోనే ఆయన తన పని ముగించలేదు. దాన్ని ఒక శిల్పంలా మలచారు. పాఠకుడి దృష్టి తన గ్రంథం నుండి మరలకుండా చేయగలిగారు. అంతటి ప్రతిభావంతంగా ఆయన దాన్ని రాశారు. కాని అది కవిత్వమో, కాల్పనికతో కాదు. మంచి అంశానికి మంచి శిల్పం, రూపం కూడా జోడిస్తేనే దానికి జీవం వస్తుంది. గ్రామీణ ప్రజల సమస్యలను చిత్రీకరించడంలో ద హిందూ గ్రామీణ ఎడిటర్ సాయినాథ్ కూడా అలాంటి ప్రతిభనే ప్రదర్శిస్తుంటారు. రైతాంగా ఆత్మహత్యల్ని ఆయన అజెండాగా మార్చగలిగారు. ప్రస్తుతం మీడియాలో వస్తున్న ధోరణి పెయిడ్ న్యూస్‌ను కూడా ఆయన చర్చనీయాంశంగా మార్చగలిగారు. ఇంకా ఎందరో ఇలాంటి ఉత్తమ జర్నలిస్టులున్నారు. అందరి పేర్లూ ఇక్కడ పేర్కోలేకపోయినా అలాంటి వారి రచనలు నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజానికి బాటలు వేయాలి. అప్పుడే కార్పోరేట్ గాలికి ఎదురీదే శక్తి జర్నలిస్టులకొస్తుంది. ఎదురీదగలిగినవారే విజయం సాధించగలుగుతారు. ■

పాఠశాల విద్యారంగం - సూచనలు



కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్సీ

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఏ రాష్ట్రంలో జరగనంతగా ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్య కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ జరిగినది.సమాజంలో బలహీన వర్గాలు, పేదల్లో తమ పిల్లలను బాగా చదివించాలనే తపన పెరిగినది. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం హైస్కూళ్లు 11,286, యుపి స్కూళ్ల 9,290, ప్రాథమిక పాఠశాలలు 58,468 ఉన్నాయి. వీటిలో హైస్కూళ్లలో 32 లక్షల మంది, యు.పి. స్కూళ్లలో 11 లక్షల మంది, ప్రాథమిక పాఠశాలలో 34 లక్షల మంది చదువుతున్నారు. హైస్కూళ్లలో 34.72 శాతం, యు.పి. స్కూళ్లలో 51.48 శాతం, ప్రాథమిక పాఠశాలలో 38.47 శాతం మొత్తం 40.37 శాతం ప్రయివేటు స్కూళ్లలో చదువుతున్నారు.

ప్రాథమిక పాఠశాలలు - మార్పులు

2002లో సర్వశిక్షాభియాన్ ప్రారంభమైన తర్వాత యాక్సెస్(ఖ౩౩వం) పేరులో కిలోమీటరులోపు ఒక స్కూల్ ఉండాలని ప్రతిపాదించి విపరీతమైన సంఖ్యలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశారు. గత 12 ఏళ్లలో సర్వశిక్షాభియాన్ ద్వారా 20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఫలితాలు ఆశించిన విధంగాలేవు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో 0-10 పిల్లలుగలవి 3,126, 11-20 పిల్లలుగలవి 7,715 స్కూళ్లు, 21-60 పిల్లలుగలవి 32,206 స్కూళ్ల ఉన్నాయి. ఈ పాఠశాలలు తల్లిదండ్రులకు విశ్వాసం కలిగించడంలేదు. వంద మందికిపైగా పిల్లలుగల పాఠశాలలు పది శాతమే ఉన్నాయి.

జరగాల్సినవి

- ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రవేశపెట్టాలి.
- ప్రతి మండలంలో కనీసం 20 ప్రాథమిక పాఠశాలలు వంద మందికిపైగా పిల్లలు, ఐదు తరగతి గదులు, ఐదుగురు టీచర్లు, ఒక ఇంగ్లీషు టీచర్, ఒక హెడ్మాస్టరు మొత్తం ఏడుగురు ఉండే విధంగా తీర్చిదిద్దాలి.
- పాఠశాలకు ప్రహరీగోడ, టాయిలెట్లు, మంచినీరు మొదలైన మౌలిక వసతులు కల్పించాలి.

హైస్కూళ్లు

రాష్ట్రంలో ప్రభుత్వరంగంలో 11,286 హైస్కూళ్లు ఉన్నాయి. వీటిలో 1,716 ప్రభుత్వ హైస్కూళ్లు, 312 మున్సిపల్ హైస్కూళ్లు, 821 ఎయిడెడ్ హైస్కూళు , మిగతావి జిల్లా పరిషత్ హైస్కూళ్లు ఉన్నాయి. వీటిలో 2008లో 6,500 హైస్కూళ్లను సక్సెస్ హైస్కూళ్లుగా ప్రకటించి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారు. లెక్కలు, సైన్స్, ఇంగ్లీష్ పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాలలతో పోల్చినపుడు హైస్కూళ్లు మెరుగ్గా ఉన్నాయి. ఫలితాల సాధనలో విజయం సాధిస్తున్నాయి. ఈ సంవత్సరం హైస్కూళ్లలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరుతున్నారు.

జరగాల్సినవి

- ఇంగ్లీషు మీడియం బోధనకు ప్రత్యేక టీచర్ల ఏర్పాటు.
- బయాలజీ, సోషల్ టీచర్ పోస్టుల సృష్టి.
- భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయడం.
- కంప్యూటర్ సబ్జెక్టును ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా కంప్యూటర్ టీచర్స్ నియామకం
- ఆర్.ఎం.ఎస్.ఎ ద్వారా అదనపు తరగతి గదుల మంజూరు.
- ప్రహరీగోడలు, మంచినీరు, టాయ్‌లెట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ.

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు

దశాబ్దకాలంలో వీటి సంఖ్య విస్తృతంగా పెరిగినది. ప్రస్తుతం రాష్ట్రంలో 32 వేల ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలున్నాయి.

జరగాల్సినవి

- ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడానికి కఠినమైన చట్టం తేవాలి.
- ఫీజుల నియంత్రణ యంత్రాంగం ఏర్పాటు చేయాలి.
- తగిన మౌలిక వసతులు లేనిచో ప్రయివేటు పాఠశాలలకు అనుమతి ఇవ్వరాదు.
- ఈ పాఠశాలల నిర్వహణ, పని గంటలు, టీచర్ల అర్హతలు, జీతభత్యాలపై ప్రభుత్వ అదుపు ఉండాలి.

జాతీయ విద్యాహక్కు చట్టం

జాతీయ విద్యాహక్కు చట్టంలో మార్పులు చేసి 6-14 సంవత్సరాల పిల్లలకు నిర్బంధ విద్య బదులుగా 3-17 సంవత్సరాల పిల్లలకు అని చేర్చాలి. ప్రీ ప్రయిమరీ తరగతులు విద్యాహక్కు చట్టంలో భాగం కావాలి.

రాష్ట్ర స్థాయి బాలల హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ విద్యాహక్కు చట్టం అమలు రాజీవ్ విద్యామిషన్‌కు అప్పగించారు. విద్యాశాఖ, రాజీవ్ విద్యామిషన్‌కు మధ్య సమన్వయం లేదు. విద్యాహక్కు చట్టం అమలుకు విద్యాశాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

సంక్షేమ హాస్టళ్లు

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ ఆధ్వర్యంలో 2,263 హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో 1,534 బాలుర, 729 బాలికల హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో 1,81,518 పిల్లలు ఉన్నారు. వీటిలో 1,670 ప్రభుత్వ భవనాలలో 590 అద్దె భవనాల్లో ఉన్నాయి.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 442 హాస్టల్స్ ఉన్నాయి. వీటిలో 68,960 విద్యార్థులు ఉంటున్నారు.

బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1,391 హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో 1,075 బాలుర, 316 బాలికల హాస్టళ్లు కలవు.

జరగాల్సినవి


- అద్దె భవనాలలో ఉండే హాస్టళ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. సొంత భవనాలు నిర్మించాలి.
- ఎస్‌సి/ఎస్‌టి సబ్‌ప్లాన్‌లో భాగంగా హాస్టళ్లకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి.
- ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నియోజకవర్గానికి ఒకటి చొప్పున 294 నిర్మించాల్సి ఉండగా ఇప్పటికీ 90 మాత్రమే నిర్మించారు.

ఎయిడెడ్ పాఠశాలలు

గురుకుల పాఠశాలలు		
ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు	-	204
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు	-	290
గిరిజన గురుకుల పాఠశాలలు	-	141
మోడల్ స్కూల్స్	-	355
జ్యోతిబాపూలే బి.సి. గురుకుల పాఠశాలలు	-	49

రాష్ట్ర విద్యారంగ అభివృద్ధిలో ఎయిడెడ్ పాఠశాలలు కీలకపాత్ర పోషించాయి. గత 15 ఏళ్లుగా టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు. తొమ్మిది వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి. మిగిలిన పిల్లలతోపాటు ఎయిడెడ్ పిల్లలకు కూడా దుస్తులు, ట్రిపుల్ ఐటి సీట్లు లాంటి అంశాలు కల్పించాలి.

మీడియా, సంస్కృతి-ప్రజలు



- ఎన్. రామ్
ప్రముఖ పాత్రికేయులు

సుందరయ్య శతజయంతి సందర్భంగా 'మీడియా, సంస్కృతి-ప్రజలు' అన్న అంశంమీద మాట్లాడే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. సుందరయ్య మహోన్నత విప్లవకారుడు. ఉదాత్త మానవుడు. సుందరయ్యకు నివాళిగా మార్క్సిస్టు (ఇంగ్లీషు) పత్రికలో ప్రకాష్ కరత్ ఒక వ్యాసం రాస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాతగా, వ్యవసాయ విప్లవ వ్యూహకర్తగా, మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రాల పరిరక్షకుడిగా ప్రజలతో మమేకమైన గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. భారత కమ్యూనిస్టుపార్టీ-మార్క్సిస్టు ఆవిర్భావకాలం (1964) నుండి 1976 వరకూ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఇక ఆంధ్ర ప్రదేశ్‌కు కామ్రేడ్ సుందరయ్య జీవిత విశేషాలు, కార్యకలాపాల గురించి కొత్తగా నేను చెప్పదగింది ఏమీ లేదు. అవన్నీ ఇక్కడి ప్రజలకు తెలుసు. అందుకే ఆయనకు అంత గుర్తింపు, సుందరయ్య అంటే అంత ఆరాధన. అయితే సుందరయ్యతో నా వ్యక్తిగత పరిచయం గురించి కొంతయినా చెప్పడం అప్రస్తుతం కాదనుకుంటున్నాను.

నేను విదేశాల్లో చదువు ముగించుకొని వచ్చిన విద్యార్థిగా తొలిసారిగా పి.ఎస్. (పుచ్చలపల్లి సుందరయ్య)ను కలిసాను. కొలంబియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం స్కూల్‌లో నా చదువు ముగించుకొని 1968లో ఇక్కడికి తిరిగి వచ్చాను. వియత్నాంలో అమెరికా సాగిస్తున్న సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలు సాగుతున్న కాలం అది. నల్లజాతి ప్రజానీకం లెవన్ ఫార్టీ (11.40) ఉద్యమంతో అమెరికన్ విశ్వవిద్యాలయాలు హోరెత్తిన కాలం అది. బహుశా ఆ ప్రభావాలూ నామీద ఉన్నాయి. 1969 నాటికి నేను అతివాద (రాడికల్) రాజకీయాలవైపు మొగ్గాను. ఆ ఏడాదిలోనే పి.ఎస్.ను తొలిసారిగా చెన్నైలో కలిసాను. తరువాత తరువాత తరచూ కలిసేవాడిని. 1970 వచ్చేసరికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఏర్పడింది. 1970 డిసెంబర్‌లో ఎస్.ఎఫ్.ఐ. తొలి మహాసభ తిరువనంతపురంలో జరిగింది. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ పి.ఎస్. దాదాపు దశాబ్దంపాటు విద్యార్థి ఉద్యమ బాధ్యతలు కూడా చూసారు. కామ్రేడ్ పి.ఎస్. విద్యార్థి ఉద్యమంలో క్యాడర్‌ను నిర్మించేందుకు అమితశ్రద్ధ చూపించేవారు. నాకు కళాశాల రోజుల్లో విద్యార్థి ఉద్యమంతో సంబంధాలు లేవు. పార్టీతో సంబంధాలు ఏర్పడ్డాక కొంతకాలం ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదివాను. అయితే ఆ కాలంలో విద్యార్థి ఉద్యమంలో క్యాడర్‌గా ఎదిగివచ్చిన అనేకమంది ఇవాళ వివిధ రాష్ట్రాల్లో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) అగ్ర నాయకులుగా వున్నారు. ఈ వేదికమీద నాతోపాటు ఉన్న కామ్రేడ్ మధు కూడా ఆ కోవకు చెందిన నాయకుడే. వీళ్ళంతా సుందరయ్య 'తయారీ' అని చెప్పుకోవడం కద్దు.

కొంతకాలం అజ్ఞాతవాసం గడిపినా మొత్తంగా కామ్రేడ్ సుందరయ్య జీవితం తెరిచిన పుస్తకంలాంటిది. సుందరయ్యగది క్రమశిక్షణగల, ఎంతో నిరాడంబరమైన జీవనశైలి. తొలిసారి ఆయన్ని కలిసినప్పుడే నాకు అలాంటి అభిప్రాయం ఏర్పడిపోయింది. చెన్నై సెంట్రల్ (అప్పటి మద్రాసు) రైల్వేస్టేషన్‌లోనే తొలిసారి కామ్రేడ్ పి.ఎస్.ను కలిసినప్పుడు ఆయన చేతిలో ట్రాన్సిస్టర్ ఉండింది. అదేదో శాటిలైట్ లాంటిదో ఏంటో అనుకున్నాను నేను. ట్రాన్సిస్టరంటే మహా ఆపేక్ష ఆయనకి. దాన్ని ఎవరికన్నా ఇవ్వగా నేను చూడలేదు. అలాగే ఆరోగ్యం బాగున్నంతకాలం తన బ్యాగేజీ తానే మోసుకునేవారు. ఎవరి చేతికీ ఇచ్చేవారు కాదు. కానీ ఇవాళ చూడండి 'పెద్దమనుషులు' చేతులు ఖాళీగా, ఊపుకుంటూ వెళ్ళడం మీకు ఎక్కడబడితే అక్కడ కనబడు తుంటుంది. కామ్రేడ్ పి.ఎస్. తాను స్వయంగా చేయగలిగిన పనులు వేరే వాళ్ళకు అప్పగించడాన్ని ఏనాడూ అనుమతించ లేదు. ఆయనకు మీడియా అంటే అమిత ఆసక్తి. కేరళలో ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్‌లాగా పిఎస్ మొదటనుండీ చెయ్యి తిరిగిన రచయితా కాదు. కానీ కామ్రేడ్ యం.బి. (మాకినేని బసవపున్నయ్య) తదితరులనుండి నేను విన్నది ఏమిటంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాపక్షాన నిలిచే పత్రికలను ఏర్పాటు చెయ్యడంలో కామ్రేడ్ సుందరయ్యే ఆద్యుడు. ప్రజాశక్తి కన్నా ముందు 'స్వతంత్ర భారత్' పత్రికను స్థాపించాడు. అంటే పి.ఎస్. ఎంత నిర్మాణదక్షుడో కదా. పార్టీ నిర్మాణంతోపాటు పత్రికా నిర్మాణం మెళకువలు తెలియడం, అంతకుమించి ఆ పత్రికకు ఒక దార్శనికతను రూపొందించడం, ఏయే అంశాలను పత్రిక 'కవర్ చెయ్యాలి' అనేదానిమీద స్పష్టత ఉండడం, పత్రికకు కావల్సిన సంస్థాగత నిర్మాణానికి పునాది వెయ్యడం ఇవన్నీ గొప్ప అంశాలు. కళలు, సంస్కృతి మాదిరే మీడియా కూడా ప్రజలకోసం అనే స్పష్టమైన దృక్పథం కామ్రేడ్ పి.ఎస్.ది. ఆనాటికే సాహిత్య కళా సాంస్కృతిక రంగాల్లో కళకళ కోసమా, ప్రజలకోసమా అన్న చర్చ సాగుతూ ఉంది. మీడియా కూడా సంస్కృతిలో ఒక భాగమే. సమాజంలో అంంతర్భాగమే. కాబట్టి మొరటు ప్రచారాలు కట్టిపెట్టి క్రియాశీలంగా, శక్తివంతంగా ప్రజలపక్షాన నిలబడాలి అన్న వాదనకు కామ్రేడ్ పి.ఎస్. బద్ధుడై ఉన్నారు. పుస్తకాలన్నా, మ్యాపులన్నా పి.ఎస్.కు ఎంత ఇష్టమో అందరికీ తెలుసు. జీవిత పర్యంతం ఆయనకు ఈ రెండూ ప్రాణంగా ఉండేవి. మంచి పుస్తకాలు సేకరించడం, వరసబెట్టి చదవడం, మ్యాపులు సేకరించడం-ఇవీ ఆయన వ్యాపకాలు. జోసెఫ్ నీథమ్ వెలువరించిన 'సైన్స్ అండ్ సివిలైజేషన్ ఇన్ చైనా' గ్రంథ ప్రకరణాలన్నీ సేకరించడానికి ఆయన ఎంత కష్టపడ్డాడో స్వయానా నాకు తెలుసు. ఈ గ్రంథాలను 'ఎడిట్' చేసిన జోసెఫ్ నీథమ్ స్వయానా ఒక శాస్త్రవేత్త. ఎవరు కనబడ్డా ఆ పుస్తకాలు ఎక్కడన్నా దొరికితే పట్రాండయ్యా అనేవాడు కామ్రేడ్ పి.ఎస్. మొత్తం 24 పుస్తకాలు అవి. కామ్రేడ్ పి.ఎస్. చనిపోయేనాటికి 5-6 భాగాలు వచ్చాయి. ఇక్కడ చెప్పుకోవాలసిన విషయం ఏమిటంటే కామ్రేడ్ పి.ఎస్. తన తరం మొత్తానికీ పుస్తకాలు చదివే అలవాటు చేశాడు. విప్లవకర కార్యకలాపాలలో పాల్గొనే వారినే కాదు, ప్రజాస్వామిక పోరాటాల్లో పాల్గొనేవారు, ప్రజలకోసం పనిచెయ్యాలి అనుకునేవారు జీవిత పర్యంతం జ్ఞానాన్ని సముపార్జించుకుంటూనే ఉండాలన్న అంశాన్ని బోధపరిచాడు కామ్రేడ్ పి.ఎస్. ఆయనకు పుస్తకాలు సేకరించడం, చదవడం ఇతరులకు మాదిరి ఒక హాబీ కాదు. అదొక అకుంఠిత దీక్ష. పుస్తకాల పట్ల సాధారణ ఆసక్తి కలిగి ఉండడం కన్నా మిన్నగా వివిధ దృక్కోణాలను సంతరించుకోవాలనే జిజ్ఞాస కామ్రేడ్ పి.ఎస్.ది. నాకింకా బాగా జ్ఞాపకం. నేను ఆసక్తిగా పరిశీలించాను ఆయన్ని- కామ్రేడ్ పి.ఎస్. ఎవరినుండన్నా ఏదన్నా కొత్తగా తెలుసుకోవాలన్నా, సరికొత్త విషయాలు నేర్చుకోవాలన్నా వాళ్ళతో చాలా సమయం గడిపేవారు. చెన్నయ్‌కు కామ్రేడ్ పి.ఎస్. వచ్చినప్పుడు అనేకసార్లు పార్టీనుండి బయటికి వెళ్ళిపోయిన కామ్రేడ్ సి. సుబ్రమణియమ్‌ను కలవడానికి వెళ్ళినప్పుడు నేను పి.ఎస్.కు తోడుగా వెళ్ళాను. వాళ్ళు ఏం

మాట్లాడుకునేవారో నాకు తెలియదు. ఎందుకంటే నేను వాళ్ళతో ఎన్నడూ కూర్చోలేదు. కాని ఒక్క విషయం మాత్రం నేను అర్థం చేసుకున్నాను. వయసు మీద పడ్డ కామ్రేడ్స్ పట్ల కామ్రేడ్ పి.ఎస్. ప్రత్యేకమైన ఆపేక్ష కనబరిచేవారు. వాళ్ళపట్ల చూపించే గౌరవం నిజంగా ఎన్నదగినది. పి.ఎస్.తో కలిసి నేను కొన్నిసార్లు నెల్లూరులో ఉన్న పీపుల్స్ పాలీ క్లీనిక్‌కు వెళ్ళాను. రమణారెడ్డి, శేషారెడ్డి తదితరులను కలవడానికి వెళ్ళేవాడు ఆయన. కామ్రేడ్ పి.ఎస్. సోదరుల గురించి నాకు అంతగా తెలీదు. శేషారెడ్డిగారిని నేను కలవలేదు కూడా. అయితే ఆయన కుటుంబ సభ్యులను - వారిలోనూ చాలామంది డాక్టర్లే - కలిసాను. కామ్రేడ్ పి.ఎస్. అక్కడి డాక్టర్లను కలిసి వాళ్ళతో సమయం వెచ్చించేవారు.

ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అక్కడి డాక్టర్ల కృషిని కొనియాడుతూ ప్రజావైద్య రంగంలో వారు మరింత ఉత్సాహంతో పనిచెయ్యడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించేవారు. అక్కడి డాక్టర్ల వృత్తి నైపుణ్యాన్నీ, సామర్థ్యాలనూ ఎంతో విలువైనవిగా భావించేవారు ఆయన. పేదసాదలకోసం అంత పెద్ద ఆసుపత్రిని నిర్వహించడం, వైద్యం అందించడం - నాకు తెలిసీ ఇంకెక్కడా అందుబాటులో లేదు. ఆ సంస్థను ఇంత గొప్పగా తీర్చిదిద్దడం ఎంతో కష్టభూయిష్టమైనది. అయినా ఆ పని నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఈ కృషిలో కామ్రేడ్ పి.ఎస్. పాత్రనూ మరువలేం.

ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన ఇంకో అంశం ఏమిటంటే-ఎమర్జెన్సీ కాలంలో కామ్రేడ్ పి.ఎస్. యు.జి. (అజ్ఞాతవాసం)లో ఉండగా కలిసి ఆయన సూచనల మేరకు పనులు తలకెత్తుకునేవాడిని. ఆ పనులూ, ఆ వివరాల గురించి అప్రస్తుతంగానీ- ఆ కాలంలో నేను క్రమశిక్షణ, సమయపాలన, చేసిన ప్రతి పైసా ఖర్చుకూ లెక్క రాయడంలో కామ్రేడ్ పి.ఎస్. ఖచ్చితత్వం స్వయానా చూశాను. ఈ లక్షణాలు ఎంతో అసాధారణమైనవి. ఆదర్శనీయమైనవి. యు.జి.లో ఉండగా ఏమాత్రం ఏమరపాటు చూయించేవారు కాదాయన. తెలంగాణా సాయుధ పోరాటకాలం నాటికన్నా ప్రమాదకరమైన పరిస్థితి ఉండింది ఎమర్జెన్సీ కాలంలో. తెలంగాణా సాయుధ పోరాటకాలంలోనే ఇంతకన్నా స్వేచ్ఛగా పనులు చక్కబెట్టారు. కామ్రేడ్ పి.ఎస్. 'తెలంగాణా సాయుధ పోరాటం-అనుభవాలు' పుస్తకం 1972 డిసెంబర్‌లో ముద్రించారు. నేను కూడా

మీడియా, సంస్కృతి-ప్రజలు

ఎంతో ఆసక్తితో, అనురక్తితో ఆ పనిలో ఆయన వెంట పడేవాడిని. ఈ పుస్తకాన్ని సంక్షిప్తం చేసి 'సోషల్ సైంటిస్ట్' పత్రికలో సీరియల్‌గా వెయ్యాలని అనుకున్న మీదట ఆ పుస్తకం 'ఆత్మను' పట్టిచ్చేలా సంక్షిప్తీకరణ చేసే పని నా మీద పెట్టారు. అది నాకు ఓ అసాధారణమైన సవాల్. అనుకున్నట్లే ఆ గ్రంథాన్ని మూడు భాగాలుగా నాకు బాగా గుర్తుండి సోషల్ సైంటిస్ట్ 1973 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ సంచికలలో ప్రచురించారు. నేను సంక్షిప్తం చేసిన చిత్తుప్రతిని ఆమూలాగ్రం ఎంత నిశితంగా పరిశీలిచారంటే, అప్పజెప్పిన పనికి ఇతరులమీద నమ్మకం ఉంచుతూనే తాను ఏవి ముఖ్యమైన అంశాలని భావించాలో వాటిని పునఃప్రతిష్ఠించడం ద్వారా గొప్ప సంపాదక కౌశలాన్ని (ఎడిటోరియల్ స్కిల్) ప్రదర్శించారు. నా వరకు ఇదొక గొప్ప జ్ఞాపకం. 'తెలంగాణా సాయుధ పోరాటం-అనుభవాలు' సమగ్ర గ్రంథం, సంక్షిప్త పుస్తకం రెండూ ఉన్నాయి. అన్ని పేజీల పుస్తకం చదవలేం అనుకునేవాళ్ళం, సంక్షిప్త పుస్తకం చదివినా తెలంగాణా సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు ఉద్యమ అనుభవాలు, నిజాం పాలనను కూలదోసిన తరువాత మారిన పరిస్థితులు-ఈ రెండు కాలాల్లోని ప్రతి దశలోని ఏ కీలక సమయాన్నీ వదలని విధంగా శ్రద్ధ తీసుకున్నారు కామ్రేడ్ పి.ఎస్. భారత విప్లవోద్యమం నేర్వాల్సిన గుణపాఠాలకు ఇది పెద్దబాలశిక్ష వంటిది.

ఇక సుందరయ్య శతజయంతి సందర్భంగా నేను ప్రసంగించాల్సిన అంశానికి వస్తాను. భాష, సంస్కృతుల విషయానికి వచ్చేసరికి భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకోసం కామ్రేడ్ పి.ఎస్. ఎంత గొప్పగా పోరాడారో, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోరుతూ ఆయన రాసిన పుస్తకం ఎంతటి మార్గదర్శకం అయ్యిందో మీకు తెలియంది కాదు. కామ్రేడ్ పి.ఎస్. చెబుతుంటే రాసుకుని దాన్ని పుస్తకరూపంలోకి తీసుకువచ్చిన వారూ, డిక్టేషన్ తీసుకున్న జర్నలిస్టూ ఆత్మీయ సత్కారం పొందటానికి ఈ సభలోనే ఉన్నారు. కామ్రేడ్ పి.ఎస్. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' పుస్తకం తీసుకురావడంతో దానికి అనుగుణంగా కామ్రేడ్ ఇ.ఎం.ఎస్. 'ఐక్య కేరళ' అన్న పుస్తకం తెచ్చారు. అలాగే మహారాష్ట్రలో కూడా భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం ఉద్యమం మొదలయ్యింది. అయితే పి.ఎస్. భాష పేరిట ఛాందసవాదాన్ని ఎన్నడూ అంగీకరించలేదు. అనుమతించలేదు. తన మాతృభాష అయిన తెలుగును ప్రేమించేవాడు. మెజార్టీ, మైనార్టీ అన్న తేడా లేకుండా అన్ని భారతీయ భాషలూ సమానమైనవని భావించాడు. పి.ఎస్.తో పాత జ్ఞాపకాలు కలబోసుకోవడానికి వి.కె. రామచంద్రన్‌తో మాట్లాడుతూ ఉండగా తెలుగుభాష ఔన్నత్యాన్ని, సొబగుని ధ్వనించేలా 'మా తెలుగు భారతీయ భాషల్లో ఇటాలియన్ భాషలాంటిదని' చెప్పేవారని గుర్తు చేసుకున్నాం. అయితే చెప్పుకోవడంలో ఎలాంటి ఛాందసవాదం ఉండేది కాదు. భాషమీద ఇవాళ నేనొక వ్యాసం చూశాను... సర్లేండి ఇప్పటికది అప్రస్తుతం... వదిలేద్దాం.. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెబుతూనే పరభాషలను సమాదరించడం పి.ఎస్.లోని విశిష్టత. భాష ఒక జాతి సంస్కృతిగా భావించేవారాయన. బహుశా సుందరయ్యలో ఉన్న విశిష్టతలన్నీ ఇవాళ నేను చెయ్యబోయే స్మారకోపన్యాసంతో ఏదో ఒక మేరకు సామీప్యత ఉన్నవే.

ఇక నేరుగా నా ప్రసంగంలోకి వస్తాను. మీడియా గురించి, ప్రత్యేకించి గ్లోబల్ డిజిటల్ శకంలో ఉన్న మనం మాట్లాడుకోవడానికి ముందు నేనో విషయం చెప్పాలి. ఇవాళ ఉదయమే భారతదేశంలో 'ఫ్రీ సాఫ్ట్‌వేర్' ఉద్యమానికి సంబంధించిన కొందరు మిత్రులు నన్ను కలిసినప్పుడు ఇవాళ పి.ఎస్. బతికిఉంటే ఏం చేసేవారు అని తర్కించుకున్నాం. తప్పనిసరిగా పి.ఎస్. దాన్ని ఆహ్వానించేవారు అనుకున్నాం.

ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఉద్యమానికి ఆద్యుడు రిచర్డ్ స్టాల్‌మన్ ప్రతిష్ఠాత్మకమైన మస్సాచ్యూట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)లో తన కొలువును వొదిలిపెట్టి 1983-85 మధ్య కాలంలో (పైసలు పెట్టి) కొనుక్కోవాల్సిన అవసరం లేని (కంప్యూటర్) ఆపరేటింగ్ సిస్టమ్ ప్రోగ్రాం రాయడానికి సిద్ధపడ్డాడు. కంప్యూటర్ రంగంలో వచ్చిన భారీ మార్పుల నేపథ్యంలో సరిగ్గా ఆ కాలంలోనే (1983-85) రిచర్డ్ స్టాల్‌మన్ ఈ ఆలోచన చెయ్యడం-తద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చాలని నిర్ణయించుకోవడం తనని ఎంతగానో ప్రభావిత చేసిందని ఆ మిత్రుడు చెప్పుకొచ్చాడు. అందుకే పి.ఎస్. ఈ ఉద్యమాన్ని ఆహ్వానించేవారని నేను చెప్పాను. మీడియా మాధ్యమం ఏదైనా సరే ప్రజల ప్రయోజనాలకోసం నిలబడడం, ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రజలకు మేలు చెయ్యడం... అవీ కామ్రేడ్ పి.ఎస్. కోరుకునేది.

ఇవాళా మీడియా అనేది మన సంస్కృతికన్నా మిన్నగా తయారయ్యింది కాబట్టి అది కష్టజీవుల ప్రయోజనాలకోసం ఎలా పాటుపడగలదో నేను వివరిస్తాను. అభివృద్ధి చెందిన దేశాల్లో నేడు 'న్యూస్ మీడియా' సంక్షోభంలో ఉంది. అమెరికా, ఐరోపా దేశాల్లో జర్నలిజం పతనమైపోతూ ఉందనీ, అడుగుజారిపోతూ ఉందనీ, కాస్త అతి చేసి చెబుతూ ఉన్నారు. ఆయా దేశాల్లో జరిగిన అనేక సదస్సులకు నేను హాజరయ్యాను. ముఖ్యంగా ఆంగ్లం మాట్లాడే దేశాల్లో 'ఈ పరిశ్రమ భవిష్యత్తు తనకి తానుగా, ఏకాకిగా సంభాళించుకోలేదనే' బలమైన అభిప్రాయం ఉంది. కాస్త అటూ ఇటుగా, ఇంకాస్త అతిశయోక్తులతో దాదాపు అంతటా ఈ

మీడియా, సంస్కృతి-ప్రజలు

అభిప్రాయం తలెత్తుతూ ఉంది. ప్రపంచ ద్రవ్య పెట్టుబడి సంక్షోభం, 2008-09లో నెలకొన్న ఆర్థికమాంద్యం మూలంగా అనేక సంస్థలు గింగరాలు తిరిగిపోయాయి. వాణిజ్య ప్రకటనల ఆదాయం పడిపోయింది. వార్తాపత్రికల ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఇది దెబ్బతినే సరికి అనేక బడా పత్రికలు దివాళా తీసే పరిస్థితికి నెట్టబడ్డాయి. అప్పటిదాకా ఈ పత్రికలకు బలంగా నిలిచిన వాణిజ్య ప్రకటనల ఆదాయమే వాటి బలహీనతగా మారింది. ఆఖరికి న్యూయార్క్ టైమ్స్ పత్రిక కూడా దివాళా ఎత్తిపోకుండా ఉండడానికి మెక్సికన్ బిలియనీర్ కార్లోస్ స్లిమ్ నుండి 25 కోట్ల డాలర్లు అత్యవసరంగా అప్పు తెచ్చుకుంది. ఇంత భారీ మొత్తం పత్రిక విస్తరణకు గాక రోజువారీగా నడిచే దానికి తెచ్చుకోవడాన్ని బట్టి పరిస్థితి తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు. అయితే పరిస్థితి ఇప్పుడు కాస్త మెరుగుపడింది. కానీ సంక్షోభం యథాతథంగా ఉంది. ఇది మరింత తీవ్రం కూడా కానుంది.

ప్రపంచ వార్తాపత్రికల, ముద్రాపకుల సమాఖ్య (లాన్-ఇఫ్రా) సదస్సు ఈ మధ్యనే వియన్నాలో జరిగింది. ఆ సదస్సుకు నేనూ వెళ్ళాను. సమాఖ్య ప్రధాన కార్యనిర్వాహక అధికారి (సి.ఇ.ఓ.) సదస్సునుద్దేశించి ప్రసంగిస్తూ ఆశ్చర్యం గొలిపే మాట ఒకటి చెప్పాడు. అదీ వార్తాపత్రికల సర్క్యులేషన్ గురించి. పశ్చిమదేశాల్లో వార్తాపత్రికల సర్కులేషన్ పడిపోతుంటే తూర్పు దేశాల్లో పెరుగుతూ ఉందట. అంటే వార్తాపత్రికా ప్రపంచంలో కూడా రెండు ప్రపంచాలు ఉన్నాయి. ఒకటి అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లు, రెండు అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్లు. ఈ రెండో ప్రపంచ మార్కెట్‌లో ఇంకా విస్తరణకు అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా చైనా, భారత్, దక్షిణాఫ్రికా, లాటిన్ అమెరికా, తూర్పు ఆసియా దేశాల్లో ఈ అవకాశాలు ఉన్నాయి. అంటే ప్రస్తుతానికి ప్రపంచ వార్తా పత్రికల మార్కెట్‌లో ఇవే ప్రధాన ఆకర్షణ. అయితే తూర్పు ఆసియా, ఆసియా, దక్షిణాఫ్రికా దేశాలు కొన్నింటిలో ఈ మార్కెట్ గరిష్టస్థాయికి చేరువలో ఉంది. మరికొన్ని దేశాల్లో మీడియా పరిశ్రమ పెరుగుదలకు అవకాశాలు ఉన్నాయి. అయితే అక్కడ వృత్తిపరమైన సామర్థ్యాలు ఒక స్థాయిలో నిలిచిపోతాయి. రాజకీయ పోరాటాలు, సామాజిక, రాజకీయ పోరాటాలు పెరిగే క్రమంలో మీడియా పెరిగేందుకు గల అవకాశాలూ పెరుగుతాయి. ఉదాహరణకు దక్షిణాఫ్రికాను చూడవచ్చు. అయితే భారతదేశంలో ఈ రెండు ధోరణులూ ప్రబలంగానే ఉన్నాయి. కొన్నిచోట్ల విస్తరణ స్తంభించిపోతే మరికొన్నిచోట్ల విస్తారమైన అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి తెలుగులో ఈ అవకాశాలు చాలా వేగంగా అందివచ్చాయి.

ప్రముఖ రచయిత, రాజకీయ శాస్త్రవేత్త అయిన రాబిన్ జెఫ్రీ ఈ పెరుగుదల గురించి చాలానే వివరంగా రాసాడు. ఇరవై ఏళ్ళక్రితమే ఈ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు కూడా ఒక జట్టుగా జట్టుకు ఒక పేపరు కొనుక్కొని చదివే అలవాటు ఉంది. సమాజంలో అట్టడుగు స్థాయి ప్రజానీకం వరకూ పత్రిక చేరేది. స్థానిక ఎడిషన్‌లు కూడా ప్రారంభించడంతో దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యంత అగ్రగామి రాష్ట్రంగా, రాష్ట్రంలో మూలమూలలకూ దినపత్రిక చేరుతున్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ మారింది. ఇతరత్రా కారణాలకు తోడు ఆయా స్థలకాలాల్లోని రాజకీయ పరిణామాలు కూడా మీడియా విస్తరణకు దోహదం చేసింది. రాజకీయ ఉద్వేగాలు మెండుగా ఉన్నప్పుడు, మంచో చెడో ప్రజలను ఏకం చేసే సందర్భాల్లోనూ, విడదీసే సందర్భాల్లోనూ పత్రిక సర్క్యులేషన్ పెరగడం మీరు గమనించవచ్చు. కేరళ రాష్ట్రంలో చూస్తే అక్కడ వామపక్ష ప్రభావం పెరిగే క్రమంలో అలాంటి పెరుగుదల చోటు చేసుకుంది. అదొక గొప్ప విజయవంతమైన అనుభవం. ఇకపోతే హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పెరుగుదల, దురదృష్టవశాత్తూ రామజన్మభూమి సమస్య కాలంలో మనకు కనిపిస్తుంది. రామజన్మ భూమి ఉద్యమంలో మీడియా కూడా ఒక భాగం అనుకోండీ. కాబట్టి మీడియా పెరుగుదలకు ఉన్న నేపథ్యాల పట్ల మనం కడు జాగరూకతతో ఉండాలి. మంచికీ, చెడుకీ మీడియా దోహదం చేస్తుంది. అయితే రాజకీయ భావోద్వేగాలకు అనుగుణంగా వార్తాపత్రికల సర్క్యులేషన్, పఠనీయత పెరగడం అనేది ఒక అనివార్య పరిణామం. టీవీలకు సంబంధించి కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. భారతదేశ పరిశోధక అధ్యయనాలు ఈ విషయాన్నే ధృవపరుస్తున్నాయి.

ఈ రాష్ట్రంలో ప్రజాశక్తికి అద్భుతమైన విజయగాథ ఉంది. మాకు ఇదంతా చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. హిందూవంటి పెద్ద పత్రికల్లో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయో అధ్యయనం చెయ్యడానికి కామ్రేడ్స్ వచ్చేవారు. వారినుండి ప్రజాశక్తికి సంబంధించి కొంత సమాచారం తెలుసుకుని, పత్రిక ఎదుర్కొంటున్న సమస్యలమీద చర్చించుకునేవాళ్ళం. ఇంత సుదీర్ఘకాలం పాటు ఆ పత్రిక నడపడం ఒక ఎత్తయితే... దాని సామర్థ్యం ఇంకొక ఎత్తు అనిపించింది నాకు. బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో బలమైన కమ్యూనిస్టు ఉద్యమం ఉండి, అంతే బలమైన ప్రజా ఉద్యమాలు, కార్మికోద్యమాలకు నెలవయిన ఆ రాష్ట్రాల్లో పార్టీ పత్రికలు ఇక్కడ ప్రజాశక్తి సమీకరించిన స్థాయిలో అడ్వర్‌టైజ్‌మెంట్‌ల ఆదాయం సాధించలేకపోవడం నాకైతే అనూహ్యంగా, ఆశ్చర్యంగా అనిపిస్తుంది. అందుకు ప్రజాశక్తిని అభినందించలేకుండా ఉండలేకపోతున్నా. త్వరలోనే టీవీ ఛానల్ కూడా తెస్తారని ఆశిస్తున్నా... లక్షా అరవైవేల మందినుండి, అందులోనూ వ్యవసాయ కూలీలు సహా వివిధ తరగతుల జనాభానుండి టీవీ ఛానల్‌కు పెట్టుబడి సమీకరించడం - ఎంత మొత్తం అని నేను చెప్పడం భావ్యం కాదేమోగానీ- పదుల కోట్ల రూపాయల్లో సమీకరించడం అచ్చమైన విజయంగా భావిస్తున్నాను. మా తమిళనాడులో ఇలా చెయ్యడం మహా మహా కష్టం. ఖాయంగానే చెబుతున్నాను. చాలా రిస్కుతో కూడిన విషయం ఇది. బృహత్తరమైన ఆలోచన చెయ్యడం, ప్రణాళికాబద్ధంగా కృషి చెయ్యడం-ఇదీ రానున్న కాలంలో మీ కర్తవ్యం. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే మీడియాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కామ్రేడ్ పి.ఎస్. దార్శనికతను సాకారం చెయ్యవచ్చు.

మీడియాలో ఇందుకు భిన్నమైన ధోరణులూ బలంగా పనిచేస్తున్నాయి. ఆ ధోరణులనూ, పెరుగుదలనూ అతిగా అంచనా వెయ్యొద్దు. దీన్నే ఏమంటామంటే 'డిజిటల్ పారడాక్స్'. విశ్వసనీయత, పోలిక... టీవీ మాధ్యమంలో ఈ రెండూ కీలక విషయాలు. ఆలిండియా రేడియో వింటారు జనాలు. అయితే అందులో ఏది నమ్మదగ్గ వార్త, ఏది ప్రభుత్వ ప్రచార కండూతి అనేది వారు ఎరుగుదురు. ఏది విశ్వసనీయమైనది, ఏది సమాచార సంపద్వంతమైనది అనేవి ప్రజలు సరిగానే అంచనా వేస్తారు. కాబట్టి మీడియాకు విశ్వసనీయ సమాచారం అనేది 'ముడి వస్తువు' కావాలి. నిశిత పరిశీలన, వ్యతిరేక ప్రభావాల పరిశోధనా... ఈ రెండు సాధనాలతో 'ముడి సరుకు'ను పుటం పెట్టాలి. ఇది చాలా చాలా కీలకమైన ప్రక్రియ. విశ్వసనీయ సమాచారాన్ని సమాజానికి చేరువు చెయ్యడానికి దోహదం చేసే ప్రక్రియ ఇది. దానికి మీరు ఏ పేరన్నా పెట్టుకోండి. జరగాల్సింది అది. విశ్లేషణ. ఒక్కోసారి సమాజానికి చెడు చేసే సమాచారం అయి ఉంటుంది. దాన్ని తగురీతిలో ఎదుర్కోవాలి. ఈ సమాజంలో, ఈ వ్యవస్థలో చాలా చెడులు ఉన్నాయి. వాటికి వ్యతిరేకంగా నిలబడాలి. మీడియాకు అభ్యుదయ కాముక, పురోగామి దృక్పథం ఉండాలి. అది అలాంటి క్రియాశీల పాత్ర పోషించగలిగితేనే గౌరవప్రదమైన ప్రజానుకూల విధి విధానాలు (పాలసీలు) తీసుకురావడం సాధ్యపడుతుంది. ఆహార భద్రత, ఆకలి, మౌలిక సౌకర్యాల కొరత-ఇవన్నీ ప్రజా సమస్యలు. మీడియా ప్రజలకు హక్కులు సాధించే సాధనంగా పనిచెయ్యాలి. ఈ దిశగా లోతుగా, బృహత్తరంగా కృషి జరగాలి.

వార్తాపత్రికలు, టీవీలు ఈ



మీడియా, సంస్కృతి-ప్రజలు

అంశాలను ఎంత విస్తృతంగా, లోతుగా తీసుకువెళతాయో వీటితో పాటుగా అత్యాచారాలు తదితర సామాజిక అణిచివేత సమస్యలను కూడా వెలుగులోకి తేవాలి స్వాతంత్రోద్యమ కాలంలో అటు స్వాతంత్ర్య పోరాటంతో పాటు సామాజిక రుగ్మతల మీద కూడా ఉద్యమాలు నడిచాయి. ఈమధ్యకాలంలో పాలగుమ్మి సాయినాథ్ అటువంటి కృషి చేశారు. రైతుల ఆత్మహత్యలు, పల్లెల్లో తాండవిస్తున్న కరువు గురించి లోకానికి చాటి చెప్పాలని బయల్దేరినప్పుడు ఎంతో మంది యువకులు ఆ పనిలో సాయంగా నిలబడ్డారు. అన్నింటి కన్నా ఆంధ్రప్రదేశ్‌లో మంచి కృషి జరిగిందని సాయినాథ్ నాతో స్వయంగా చెప్పారు. రాష్ట్రస్థాయిలోనూ, క్షేత్రస్థాయిలోనూ అతనికి లభించిన సహకారం అంతా ఇంతాకాదు. కొత్త తరహా జర్నలిజానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ కార్మిక సంఘాలనూ, ఇతర వార్తాపత్రికలలో పని చేస్తున్న చిన్నా, పెద్దా విలేకరులనూ ఎందరినో భాగస్వామ్యం చేసుకుని రైతుల బలవన్మరణాలు, గ్రామీణ దారిద్ర్యం, వ్యవసాయం దెబ్బతినిపోవడం వంటి కీలకమైన అంశాలపై సాధికారిక కథనాలూ, వ్యాసాలూ ప్రచురించారు. ప్రజా సమస్యలపై పని చెయ్యడానికి ఇదో కొత్త పద్ధతి. దురదృష్టం ఏమిటంటే భారతదేశంలో ప్రజా సమస్యల మీద ఇలాంటి కృషి ఆశాజనకంగా జరగడంలేదు.

ఇక టీవీలు చేపట్టే మూడో పని - ఇది చాలా భారీ కార్యక్రమం. పొద్దుపుచ్చడం, వినోదం పేరిట నానారకాల చెత్త ప్రసారం చెయ్యడం, ఫక్తు పలాయనవాద, వెకిలి ట్రాక్‌షోలు, స్కాండళ్ళు, సెలబ్రిటీ ఆరాధనలు, ఇతరుల వ్యక్తిగత విషయాలలోకి తలదూర్చడాలు (వయోరిజం) భూతాల కథలు, ప్రేతాత్మల వ్యవహారాలు, క్రైం స్టోరీలు ఒకటేమిటి పనికి మాలిన ప్రసారాలు ఎన్నో వస్తున్నాయి. పైపెచ్చు చానెళ్ళు విడివిడిగా ఈ కార్యక్రమాలు నడుపుతాయి. ఎంతో విలువైన సమయాన్ని వృధా చేస్తాయి. అందుకే నేను 'పొద్దుపుచ్చడం' అనే మాట వాడాను. దీనికన్నా జీవితంలో చిన్న చిన్న ఆనందాలను ప్రతిబింబించేవిగా హాబీలు, వినోదం, హాస్యం, వ్యంగ్యం (సెటైర్) వగైరాలతో చక్కని కార్యక్రమాలు అందించడం ద్వారా ప్రేక్షక జనరంజకంగా మన (10 టివి) ఛానెల్‌ను తీర్చిదిద్దవచ్చు. బలమైన రాజకీయ విషయం మన దగ్గర ఉంది. అది ఉండనీయండి లేక పోనీయండి ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ నడపడం నిజంగా పెద్ద సవాలు కానుంది. అదే న్యూస్ ఛానెల్ విషయానికివస్తే ఈ బాదరబందీ ఉండదు. విషయం సూటిగా ఉంటుంది. సుత్తి కొట్టకుండా మాట్లాడితే సరిపోతుంది. కాని ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ విషయం సవాలుగా తీసుకుని పని చెయ్యాలి. మన ప్రెస్ కౌన్సిల్ ఛైర్మన్ జస్టిస్ మార్కండేయ కట్జూ క్రికెట్ అంటే ఇచ్చగించడు. క్రికెట్ గురించి మొదటిపేజీలో వెయ్యడం ఏమిటీ అనడుగుతారు. నేను ఆయనతో ఏకీభవించలేను. మీడియా అనేది జనానికి వినోదం కూడా పంచాలి. అయితే 90 శాతం ప్రసారాలు వినోదానికి కేటాయించి కేవలం 10 శాతమే సామాజిక - ఆర్థిక విషయాలకు కేటాయించే పరిస్థితుల్లో మాత్రం మీడియా ప్రాధాన్యతలు గాలికి ఎగిరిపోయినట్లుగానే భావించాలి. అలాంటి సందర్భంలో మాత్రం మన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కట్జు లేవనెత్తిన అభ్యంతరం నూటికి నూరుపాళ్ళు సమంజసమైనదే అని నేను సమర్థిస్తాను. క్రికెట్‌తో సహా వివిధ క్రీడలకు 10-12 శాతం సమయం కేటాయించవచ్చు అనుకుంటున్నాను. ఇవన్నీ తగిన నిష్పత్తుల్లో రూపొందించుకోవాలి.

నేను ఇంతకు ముందే మీడియా నిర్వహించాల్సిన రెండు కీలక కర్తవ్యాలను గురించి చెప్పాను. విశ్వసనీయ సమాచారం అందిపుచ్చుకోవడం, సునిశితమైన, విశ్లేషణాత్మకమైన, పరిశోధనాత్మక తీరుతో ఆ సమాచారాన్ని ప్రజానీకానికి అందించడం. అలానే మీడియా నిర్వహించాల్సిన మరో కర్తవ్యం - మూడో కర్తవ్యం ప్రజలకు తగిన వినోదం అందించడం. మీడియా అనేది ప్రజలను చైతన్యపరిచే సాధనం. పత్రికలు, టీవి, రేడియో, డిజిటల్ మీడియా - ఇవి ప్రజలకు విజ్ఞానం అందించడంలో మిగిలిన వాటికన్నా భిన్నమైన పాత్ర పోషిస్తాయి. రాజకీయాలు, ప్రజా సంబంధ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవస్థ, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, కళలు, సంగీతం, ఆటలు... వీటన్నింటినీ ప్రభావితం చేస్తాయి. అయితే కొన్ని దేశాల్లో ఈ సామర్థ్యాన్ని ఇంకా పూర్తిగా వినియోగించుకోలేదు. ఆ పాత్ర పోషించడానికి సిద్ధం కావాలి.

అలాగే మీడియా అనేక సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలన్నీ, జీవితంలోని సకల పార్శ్వాల్నీ విశ్లేషించగల, విభేదించగల, విమర్శించగల, వ్యాఖ్యానించగల సాధనం కూడా. అమెరికన్ నాటక రచయిత ఆర్థర్ మిల్లర్ ఒక ఇంటర్వ్యూలో ఏం చెప్పాడంటే - ఒక మంచి వార్తాపత్రిక ఉందంటే అది ఒక జాతి తనతో తాను సంభాషించుకోవటం లాంటిది, ఆదర్శాన్ని పెంపొందించుకోవడం లాంటది అన్నారు. కాబట్టి టీవీ ఛానెల్ అనేది ప్రజలను చైతన్య పరిచేందుకు కీలకమైన అంశాల నుండి సాదాసీదా విషయం వరకూ అన్నింటినీ విశ్లేషించి, విభేదించి, విమర్శించి, వ్యాఖ్యానించగలగాలి.

మీడియా నిర్వహించగల మరో ముఖ్యపాత్ర ఏమిటంటే - అజెండా రూపొందించగలగడం. అజెండా పెట్టడానికి, రూపొందించడానికి తేడా ఉంది. అజెండా పెట్టడం అనేది అనైతికం. అజెండా రూపొందించడం అనేది ఒక ప్రజాస్వామిక ప్రక్రియ పురోగామి ప్రజానుకూల అజెండా రూపొందించగలగడానికే. నేను ఓటు వేస్తాను. అజెండాను రూపొందించడం చైతన్య పూర్వకంగా చెయ్యాల్సిన కృషి. ఈ కృషి జరిగితే అద్భుత ఫలితాలు వస్తాయి. వార్తాపత్రికల ద్వారా మనం అన్నీ నియంత్రించడం సాధ్యంకాదు. మీడియా ద్వారా అనేక అంశాలు గోచరిస్తాయి. విశాల దృక్పథంతో పని చేస్తే ప్రజానుకూల ప్రజాతంత్ర, అభ్యుదయ అజెండాను నిర్మించడం సాధ్యపడుతుంది. దానికి మనం అనేక ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఒకటి రెండు మాత్రం మీ దృష్టికి తెస్తాను. జూలియన్ అసాంజే ముందు ఫీఠాన నిలబడి వికీలీక్స్‌ను విడుదల చేశాడు. ఇప్పటి దాకా గుట్టుగా, అతి రహస్యంగా దాచిపెట్టిన అనేక విషయాలు బట్టబయలు చేశాడు. ప్రపంచలోని అతిశక్తివంతమైన దేశం(అమెరికా), దాని రాయబార వ్యవహారాలను 'ఎంబసీ కేబుల్స్' (రాయబార కార్యాలయాల సమాచారం) ద్వారా బయట పెట్టాడు. ఇవి చాలా ప్రభావం చూపాయి. అతి రహస్యాలను బట్టబయలు చేస్తే ఈ బృహత్తర కార్యక్రమంలో 'హిందూ' ఆంగ్ల దినపత్రిక భాగస్వామిగా నిలబడింది.

నేను అసాంజేను వ్యక్తిగతంగా చాలాసార్లు కలిశాను. ప్రస్తుతం లండన్‌లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో ఆశ్రయం పొందిన అసాంజేను ఈ మధ్యనే అదేచోట కలిసానుగూడా. వికీలీక్స్ విశిష్టత ఏమిటంటే ఇందులో వ్యాపారలావాదేవీలు లేవు. వికీలిక్స్ బహిర్గతం కాకుండా చూడడానికి సర్వవిధాలా ప్రయత్నించారు. అయినా 'వికిలీక్స్'ను సొమ్ము చేసుకోవాలని అసాంజే ప్రయత్నించలేదు. 'కిరాయి జర్నలిజం' (పెయిడ్ జర్నలిజం) నడుస్తున్న కాలంలో వికీలీక్స్ నిజంగానే అద్భుతంకదా. వికిలీక్స్ వెలువరించడానికి అయిన 'ఖర్చులు' కూడా రాబట్టుకోవాలని చూడలేదు. స్వచ్ఛంద విరాళాల ద్వారా ఈ కృషిని కొనసాగించేందుకు ప్రయత్నించారు. వికిలీక్స్ వెలువరించిన సమాచారం చూస్తుంటే ప్రపంచం చాలా మారిపోతోందని అర్థం అవుతుంది.

వికిలీక్స్ కొత్త ఒరవడిని సృష్టించింది. వికిలీక్స్ అనేక వార్తాపత్రికలను భాగస్వాములు చేసుకోవటం ద్వారా 'అజెండా నిర్మాణం' అంటే ఏమిటో ప్రాక్టికల్‌గా చూయించింది. 'పాకిస్థాన్ కేబుల్స్'ను ఆ దేశంలోని 'డాన్' వార్తాపత్రిక వెలువరించింది. అలాగే మనదేశంలో 'హిందూ' దినపత్రికకతోపాటు యన్.డి.టి.వి. కూడా ఆ బాధ్యత తీసుకుంది. వికిలీక్స్ జోలికి పోకుండా 'అజెండా నిర్మించడంలో' ప్రపంచ వ్యాప్తంగా అనేక పత్రికలు స్వచ్ఛందంగా, తమదైన క్రమశిక్షణతో భాగస్వాములు అయ్యాయి.

'అజెండా నిర్మాణం' ద్వారా మీడియా ఎప్పుడూ సానుకూల పాత్రనే పోషిస్తుందనే బలమైన అభిప్రాయం కల్పించడానికి నేను సిద్ధంగా లేను. అలా ఆశించడం బావుకతే. 'అజెండా నిర్మాణంలో' మీడియా పోషించే ప్రతికూల పాత్ర గురించి 'అంగీకారోత్పత్తి' (మాన్యుఫ్యాక్చరింగ్ కన్సెంట్) అనే పుస్తకంలో నోమ్ చోమ్‌స్కీ వివరంగా తెలియజేసాడు. అమెరికా ఇందులో ఆరితేరింది. జనాభిప్రాయాన్ని (పాలక ప్రయోజనాలకు అనుకూలంగా) మలచడానికి సమాచారాన్ని తొక్కిపట్టడం, కావలసిన రీతిలో మలిచి జనంలోకి వదలడం..అనుకున్న లక్ష్యం నెరవేరాక తీరిగ్గా అసలు విషయాన్ని దాటవెయ్యడం - ఇదంతా ఒక వ్యూహంగా నడుపుతుంది. మన పత్రికలు కూడా ఇందులో ఏం తీసిపోలేదు. ముఖ్యంగా హిందీ పత్రికలు. 1990 అక్టోబరు - నవంబరు నెలల మధ్యకాలంలో 'కరసేవ' ఉదంతం విషయంలో హిందీ పత్రికలు ఇలాంటి ప్రతికూలపాత్ర పోషించాయి. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నియమించిన ఒక కమిషన్ తన అధ్యయనంలో దిగ్భ్రాంతి గొలిపే విషయాలను వెల్లడించింది. 1991లో ఆ నివేదిక వెలువడింది చూడండి. హిందీ పత్రికలు ఆ కాలంలో స్వయానా కరసేవకులుగా మారాయి. అయితే దానిద్వారా పత్రికలు సర్క్యులేషన్, ఛానెళ్ళు వీక్షకులను పెంచుకోగలిగాయి అది వేరే విషయం. బాబ్రీమసీదు కూల్చివేత ఒక అనాగరిక చర్య. అటువంటి ఆటవిక కార్యక్రమంలో మీడియా తనవంతు పాత్ర పోషించింది.

ఇక రెండో ఉదాహరణ 2002-2003 మధ్యకాలంలో గుజరాత్‌లో జరగిన దారుణ మానవ మారణహోమం సందర్భంగా మీడియా వ్యవహరించిన తీరు. ప్రభుత్వ ప్రాయోజిత దారుణ మారణకాండను సభ్యసమాజంలో ఎండగట్టడంలో ఆంగ్ల పత్రికలు, టీవీలూ సముచిత పాత్ర పోషించేయి. కానీ గుజరాత్‌లో హిందీ పత్రికలు మాత్రం దిగజారుడు పాత్ర పోషించాయి. ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా వెలువరించిన ఒక అధ్యయన నివేదికలో ఆ వివరాలన్నీ బహిర్గతం అయ్యాయి. ఇప్పటికీ ఈ పెడ ధోరణులు

మీడియా, సంస్కృతి-ప్రజలు

కొనసాగుతున్నాయి. ప్రధాన స్రవంతి పత్రిక, ప్రసార మాధ్యమాలు మతోన్మాద విషయంలో కన్నా ఎక్కువగా నయా-ఉదారవాద విధానాల విషయంలో అలాంటి పాత్ర పోషిస్తున్నాయి. నయా-ఉదారవాద విధానలమీద విమర్శలనూ, అభ్యంతరాలనూ, వాటి ప్రతికూల ఫలితాలనూ తక్కువ చేసిచూపడం, ఆ విధానాలను అదేపనిగా కీర్తించడం, వాటి ప్రతికూల సామాజిక, ఆర్థిక పర్యవసానాలను తొక్కిపట్టడం, ప్రత్యేకించి 'పేదలగొంతుకకు స్థానం కల్పించకపోవడం'... ఈ విషయాల్లో ఒక రకంగా అప్రకటిత సెన్సార్‌షిప్‌ను పాటిస్తున్నాయి. ప్రతిపక్షాల విమర్శలను రాజకీయ కారణాలతో తెలిగ్గా తీసుకున్నా గణతికెక్కిన ఆర్థికవేత్తలు ప్రభాత్ పట్నాయక్, జయంతిఘోష్, అమర్త్యసేన్ వంటివారి విమర్శలనూ, అభ్యంతరాలనూ, ప్రత్యామ్నాయ సూచనలనూ పూర్వపక్షం చేస్తున్నాయి. ఇదంతా 'అంగీకారోత్పత్తి' (మాన్యుఫ్యాక్చరింగ్ కన్సెంట్)లో భాగమే. రానురానూ మీడియా కూడా వర్గ దృక్పథంతో పనిచేస్తుందనేకదా ఇదంతా చెబుతోంది!. ఇప్పుడు మీడియాకు 'ఒక స్థాయి కొనుగోలు శక్తి' లేని జనాభా ఎందుకూ కొరగాని వాళ్లయిపోయారు. నా మిత్రుడు సచిన్ కుమార్ ఈ అంశం మీద చక్కటి విశ్లేషణాత్మక పత్రం ఒకటి వెలువరించాడు. చూడండి.

ఇక కిరాయి వార్త (పెయిడ్ న్యూస్) విషయానికి వచ్చేసరికి - ఇందులో ఎవరిపాత్ర ఏమిటో పెద్దగా వివరించనక్కరలేదు. మొత్తంగా అవినీతి వ్యవహారం ఇది. ఫలానా రాజకీయ పార్టీదగ్గరకో, రాజకీయ నాయకుడి దగ్గరకో వెళ్ళడం, ఇదిగో మీరు మాకు ఇంత ఇస్తే మీ గురించిన వార్తలు వస్తాయి లేకుంటే లేదు అని మాట్లాడుకోవడం ఒక పద్ధతి. లేదా మా గురంచి ఆకర్షణీయంగా వార్తల రూపంలో ప్రచారం చేయడానికి ఇంత ఖర్చు అవుతుంది అని బేరం కుదుర్చుకోవడం రెండో పద్ధతి. ఎందుకంటే జనాలు ప్రకటనల రూపంలో వచ్చిన విషయాలకన్నా వార్తల రూపంలో వచ్చిన విషయాలనే ఎక్కువగా నమ్ముతారు.

ఈ మధ్య జరిగిన ఎన్నికలలో ఈ 'కిరాయి వార్తలు' ఎంతటి క్రియాశీల పాత్ర పోషించాయో వేరుగా చెప్పనక్కరలేదు. ఎక్కడో బ్రిటన్‌లో 'ఫోన్ హ్యాకింగ్' విషయమై ఏం జరిగిందో కథనాలు వస్తాయి. కానీ మన దగ్గర టేపుల విషయంలో మాత్రం సందేహాస్పదమౌనం పాటిస్తాం. ఒకటేమిటి, ఇవాళ మన మీడియారంగంలోకి సకల అవలక్షణాలూ వచ్చేసాయి. అవినీతి, లంచగొండితనం ఒక భాగమైతే, వార్తలను తిమ్మిని బమ్మిని చెయ్యడం, వాణిజ్య ప్రకటన కర్తలకు సలామ్‌లు కొట్టడం, ప్రైవేటు ఒప్పందాల ద్వారా చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారాలలో పత్రికలు షేర్లు సంపాదించుకోవడం, ఆయా కంపెనీలకు వ్యతిరేకంగా వార్తలు వస్తే తొక్కిపెట్టటం... ఈ అవలక్షణాలన్నీ సవివరంగా మీకు పుస్తకాలు, డాక్యుమెంట్ల రూపంలో దొరుకుతాయి. కాబట్టి ఆ విషయాల్లోకినే లోతుగా వెళ్ళడంలేదు.

ఇప్పటికే నేను సుదీర్ఘంగా ప్రసంగించినట్లున్నాను. ఇంకెవరూ మాట్లాడేది లేదు అన్నారు కాబట్టి చాలా సమయం తీసేసుకున్నాననుకుంటా. త్వరగా ముగిస్తాను. దానికి ముందు ఇంకో ముఖ్యమైన అంశం గురించి - వాక్స్వాతంత్ర్యం గురించి- చెప్పుకోవాలి. మన రాజ్యాంగంలోని 191 (ఎ) అదేశిక సూత్రం ప్రకారం వాక్స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు. బ్రిటిష్ పరిపాలనలో కొనసాగిన తీవ్రమైన అణచివేతల నేపథ్యంలో మన స్వాతంత్రోద్యమ కాలంలో ఈ హక్కుకు తావుండేది కాదు. స్వాతంత్ర్యానంతరం మనం సాధించుకున్న హక్కు ఇది. కాని - సుప్రీంకోర్టు న్యాయ భాష్యంలో దీన్ని ఆర్టికల్ 19తో చదవాలి అన్నది. పత్రికా స్వాతంత్ర్యం అనేది 191ఎ అధికరణంలో ఉన్న వాక్స్వాతంత్ర్య, వ్యక్తీకణ హక్కుగా, అలాగే 191జి అధికణం కింద ఏ వ్యక్తికైనా తనకు నచ్చిన వృత్తినీ, ఉద్యోగాన్నీ, వ్యాపారాన్నీ, వాణిజ్యాన్నీ చేసుకునే హక్కుగా పేర్కొంది. అయితే ఇందులో వాక్స్వాతంత్ర్యమే ప్రధాన ధాతువు. కానీ దురదృష్టవశాత్తు అధికరణం 19.2 ప్రకారం నానా రకాల మినహాయింపులు చేర్చి ప్రాథమిక హక్కుగా ఉన్న వాక్స్వాతంత్ర్యంమీద దాడి చేసినట్లయింది. ప్రస్తుతానికి చట్టాలు, క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌లలో ఈ భాష్యాలే చలామణిలో ఉన్నాయి. ప్రభుత్వం, రాజకీయవత్తేలూ ఈ లొసుగులను ఉపయోగించుకుని ఎంపిక చేసిన వాళ్ళలను వేధింపులకు గురిచేస్తున్నారు. కేసు కడితే చివరికి ఏంకాదు, కానీ ఆ విచారణకాలం ఉంది చూసారు. అదే పెద్ద శిక్ష. అలాంటిదే మరో వేధింపుల సాధనం - కోర్టుదిక్కారం.

నిర్దిష్టత లేని సభాహక్కుల ఉల్లంఘన, రాజద్రోహనేరం, భారతీయ శిక్షాస్మృతి సెక్షను 124'ఎ', రాజ్య అణచివేత ఇవి ఎలాను ఉండనే ఉన్నాయి. భారతీయ శిక్ష్మాస్మృతిలోని క్లిష్టమైన నేరారోపణ సంవిధానాలు, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం, ఇవన్నీ ఇంటర్నెట్ వినియోగదారుల మీద అభియోగాలు మోపడానికి వాడుకుంటున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000 ను 2008లో సవరించి మరింత కరకుగా తయారుచేశారు. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. జవాబుదారీతనం ఉండాలి. చట్టాలను గౌరవించాలి. వీటికి నేను కాదనను. కానీ ఈ చట్టాలు, వాటి వినియోగం అందుకు ఉద్దేశించినవికావు. పై పెచ్చు రాజ్యాంగానికి గానీ చట్టాలకు గానీ చేస్తున్న మార్పులు చేర్పులు సమాజ పురోగమనానికి అనుగుణంగా పురోగామితత్వంతో ఉన్నవికావు. మరింత తిరోగామి ధోరణులతో ముందుకొస్తున్నాయి. చట్టాలు, పోలీస్ స్టేషన్‌లు, కోర్టులు బాలాదూరే అన్నట్లు ఇవాళ రౌడీ మూకలు వీధుల్లో రాజ్యమేలుతున్నాయి. అదేమని ప్రశ్నిస్తే మా 'సెంటిమెంట్ గాయపడేలా చేశారు, దెబ్బతీశారు అనే సాకుతో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి ఈ మూకలు. ముఖ్యంగా మతాన్ని అడ్డం పెట్టుకుని అరాచకం సాగిస్తున్నాయి. బహుళ వైవిధ్యభరితమైన ఈ దేశంలో ఎవరైనా, ఎప్పుడైనా ఎక్కడైనా ఈ లాజిక్కును అడ్డం పెట్టుకుని చెలరేగిపోవచ్చు. ఒక యం.యఫ్ హుస్సేన్‌ను వెంటబడి వేధించి ఈ దేశం నుండి తరిమేయ్యవచ్చు. సల్మాన్ రష్దీ పుస్తకాలను నిషేదించేలా చెయ్యచ్చు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అయిన వాక్స్వాతంత్ర్యంకన్నా ఈ 'సెంటిమెంట్' దెబ్బతినడం అనేది బలమైన హక్కు అయి కూర్చుంది. బలప్రయోగానికి సాధనంగా మారింది.

బాల్‌థాకరే మరణానంతరం 'ఫేస్‌బుక్'లో పెట్టిన వ్యాఖ్యల ఆధారంగా ఇద్దరు యువతులను అరెస్టు చెయ్యడం మనం చూసాం. బాల్‌థాకరే ఏ విలువలకు నిలబడ్డాడో అందరికీ తెలుసు. వాటిని ప్రశ్నించడం 'శాంతి భద్రతలకు విఘాతం' కలిగించడం అట. అదీ శివసైనికులు ఆ యువతుల మీద దాఖలు చేసిన 'కంప్లెయింట్'. దాన్ని పుచ్చుకుని మహారాష్ట్ర పోలీసులు కేసు కట్టేసి ఆడ పిల్లలు ఇద్దరినీ అరెస్టు చేశారు. అయితే కోర్టు ఈ చర్యను తప్పుపట్టి సదరు అరెస్టుకు పూనుకున్న పోలీసుల మీద చర్య తీసుకోమని ఆదేశించింది. వారు సస్పెండ్ అయ్యారు. సస్పెండ్ అయిన పోలీసులకు మద్దతుగా శివసైనికులు నిరసనర్యాలీ తీసారు. ఇదీ ఇప్పటి పరిస్థితి. సున్నితమైన అంశాలమీద వాస్తవాలయినా కూడా చరిత్రకారులు నిజాలు రాయకూడదు. చిత్రకారులు బొమ్మలు గీయకూడదు. రచయితలు ఒళ్ళుదగ్గర పెట్టుకుని రాసుకోవాలి. ఇవన్నీ చెమటలు పట్టించే విషయాలే. నేనేం అతిగా చెప్పడంలేదు.

అయినప్పటికీ నిరసన గళం వినిపించడానికి ఇంకా అవకాశాలు మిగిలే ఉన్నాయి. వాటిని మనం బలంగా ఉపయోగించుకోవాలి. వాక్స్వాతంత్ర్యం ప్రమాదంలో పడిందా అంటే అవునని గట్టిగా చెప్పలేం. కాని పైన నేను ఉదహరించిన సంఘటనలను బట్టి వాక్స్వాతంత్ర్యం ప్రమాదాల పాలవుతోంది. ఒత్తిడికి గురవుతోంది. అయినా సమస్యను మనం అధిగమించాలి. వేరేదారిలేదు. బ్రిటన్‌లో మీడియా స్వేచ్ఛ ఎక్కువ. అలాంటిది ఇవాళ మీడియా మీద ఆంక్షలు విధిస్తున్నారు. ఎందుకంటే చట్టాలను తుంగలో తొక్కి జర్నలిజం పేరిట అనైతిక పద్ధతులకు పూనుకోవడం సిగ్గుచేటయిన విషయంగా భావిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా స్వీయ ప్రయోజనాల కోసం ఫోన్ టాపింగ్‌తో చేటు చేసుకోవడంతో చివరికి బహిరంగ విచారణ ద్వారా జనాభిప్రాయాల్ని సేకరించి స్వీయ నియంత్రణతో పాటు చట్ట పరిధిలో స్వతంత్ర నియంత్రణ సంస్థ ఉండాలని నిర్ణయించారు. అయితే బ్రిటిష్ పార్లమెంట్ ఇంకా ఈ బిల్లు ఆమోదించాల్సిఉంది. అయితే మీడియా పని తీరు మీద ఒక స్వతంత్ర సంస్థ పర్యవేక్షణ కొనసాగాలనే డిమాండుకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దుతు వచ్చింది. లేబర్ పార్టీ నాయకుడు ఎడ్ మిలిబాండ్ పార్లమెంట్‌లో ఒక బిల్లు పెట్టారు. ఇది ఆమోదం పొందనీ, పొందకపోనీ - లేక వేరే రూపంలో ఇంకో బిల్లు రానీ- ఒక విషయం మాత్రం స్పష్టం, అదేమంటే మీడియా అనేది దానికదే ఒక మొగలాయి చక్రవర్తి కాదు, దానికదే ఒక చట్టమూ కాదు. వాక్స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలి. జవాబుదారీ తనమూ ఉండాలి. రాను రానూ మీడియా చాలా శక్తివంతంగా మారుతోంది అనుకుంటే సమస్యలు సృష్టించే సత్తాగల దిశగా తయారయింది. కాబట్టి దీనికి అడ్డూ, అదుపూ ఉండాలని ప్రజలు కోరుకునే పరిస్థితి వచ్చేసింది బ్రిటన్‌లో.

ఇక్కడ మనం కూడా ఆ దరిదాపుల్లోకి వచ్చేసాం. ప్రెస్ కౌన్సిల్ ఛైర్మన్ గారు మీడియా నియంత్రణ మీద చాలా ప్రతిపాదనలే పెట్టారు. లైసెన్సు రద్దుచేసే అధికారాలు ఉండాలని చాలానే చెప్పారు. మీడియా కౌన్సిల్‌కు ఆ అధికారాలు ఉండాలని అంటున్నారు. వీటిని మనం అంగీకరించలేం కానీ మీడియా కొన్ని కనీస ప్రమాణాలకు లోబడి పని చెయ్యాలనేది నిస్సందేహంగా సరైనదే. అలాగే బయటి వ్యక్తుల స్వతంత్ర పర్యవేక్షణ ఉండాలంటున్నారు. ఎవరా బయట వ్యక్తులు? వారు రాజకీయ నాయకులు, సర్కారీ నామిలేగదా కానీ ఈ రోజుల్లో వాళ్ళనెలా నమ్మేదీ అని జనమే అంటున్నారు.

కాబట్టి చివరిగా నే చెప్పేది ఏమిటంటే న్యూస్ మీడియా కొన్ని నైతిక సాంస్కృతిక ప్రమాణాలకు లోబడి పని చెయ్యాలి. జర్నలిజంలో వృత్తినైపుణ్యం (ప్రొఫెషనలిజం)పెరగాలి. దేశంలోని యదార్థ పరిస్థితులను వదిలేసి గాల్లో చేసే విన్యాసాల జోలికి పోకూడదు. ఈ దేశంలో దుర్భర దారిద్ర్యం ఉంది. అనేక రకాల సామాజిక పీడనలు కొనసాగుతున్నాయి. మూడింట రెండొంతుల జనాభా రోజుకు 2 డాలర్ల కన్నా తక్కువ ఆదాయంతో జీవితం గడపాల్సి వస్తుంది. ఈ వాస్తవాలను పరిష్కారాలను ప్రత్యామ్నాయాలను జనాల దగ్గరకు తీసుకువెళ్ళే జర్నలిజం కావాలి. పలాయన జర్నలిజాన్ని ప్రజలు ఏనాటికైనా తిరస్కరిస్తారు.

నిర్మాణాత్మక జర్నలిజాన్ని ప్రజలు ఆదరిస్తారు. ఆ విశ్వాసంతోనే 10టివిని ప్రజలు ఆదరిస్తారనినే ఆశిస్తున్నా. ప్రజాశక్తి ఈ దిశగా మంచి ఆదరణ చూరగొంటుందని ఆకాంక్షిస్తున్నా. ప్రధాన ప్రచార మాధ్యమం కొట్లాది మంది సగటు భారతీయుల గుండె చప్పుడును వినిపించాలి. ప్రజాశక్తి, 10టివిలను ఆ దిశగా తీర్చిదిద్దడమే కామ్రేడ్ సుందరయ్యకు మనం ఇచ్చే గొప్ప నివాళిగా నేను భావిస్తున్నాను.. శెలవు.

పాత మిషన్‌తో మొదలై 33 ఏళ్ల ప్రస్థానం



- తెలకపల్లి రవి
సంపాదకులు, ప్రజాశక్తి

1980 సంవత్సరం చివరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలల పాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతున్నది. మరోవైపున పత్రికల విస్తరణ వూపందుకుంది.

అలాంటి తరుణంలోనే సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్ర ప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అంతకాలంగా బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది.

ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు- దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావుగారు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలైనాయి.

నిజానికి ప్రజాశక్తికి అరవై ఏళ్లకు పైగా చరిత్ర వుంది. నలభయ్యవ దశకంలోనే అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనానికి పట్టం కట్టింది. అది సహించలేని వాళ్లు పెద్దబాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్ అంటూ అక్కసు వెలిబుచ్చేవాళ్లు. చదువురాని వాళ్లను కూడా చైతన్య పరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్లపాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు మాత్రమే కంపోజింగు, ప్రెస్ వున్నాయి. ఇప్పుడు చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలైనాయి. సుందరయ్యగారు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావుగారు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహం కలిగించింది. నాయకుల ద్వారా దాతలు సహాయసహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్యగారు కమ్యూనిస్టులు పత్రికలను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో వూహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపర్‌గా గాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది.అంటే కేవలం పార్టీకి సంబంధించిన వార్తలు మాత్రమే కాక అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది.ఇదో కొత్త వరవడి.అయితే దాన్ని సంపూర్ణం గావించటానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమైన కొద్ది రోజులలోనే కారల్ మార్క్స్ శత వర్ధంతి ఉత్సవాలు వచ్చాయి. ఆపైన సిపిఎం జాతీయ మహాసభలు విజయ వాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా వుందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం, నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికలలో కొత్త పోకడలు వూపందుకుంటున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్తధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. అలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకులలో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను కూడా అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్‌నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగం తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతనభవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావుగారు నవరంగ్ టాకీస్ పక్కనున్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1. ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్యగారి జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావుగారు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటిరణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతోపాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో ఆనందించారు.అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలైనాయి. మిగిలినవారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికల వారు కూడా దాన్ని హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా వుంటుందనే భావం బలపడింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్యభాగస్వామి అయింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమయ్యే రోజునే ప్రత్యేక సంచికను విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటినుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావుగారు ప్రతిరోజూ అదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికి తోడు కదం తొక్కించే శీర్షికలు. నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలు బొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెలరోజులు ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్య మాభిమానుల ఆదర ణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్య మంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటి కన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి ముందే విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. వివిధ ప్రాంతాలలో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజి కూడా మెరుగైంది. ఆ రోజులలో సత్తెనపల్లి సమీపంలోని కోళ్లూరు దగ్గర ఒక పెద్ద పడవ ప్రమాదం జరిగిన వార్తను ప్రజాశక్తి ఒక్కటే ఇవ్వడం పత్రికారంగంలో సంచలనమైంది.

ప్రత్యేకతలు- ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలైనాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫోటో హిందూ తర్వాత అత్యుత్తమంగా వున్నట్టు ప్రశంసించారు.

ఇవన్నీ వున్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరా పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్టయిజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా వున్న తరుణంలో వున్న పేజీలను తగ్గించడం! పత్రికలో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్రంగా ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు, ఆ పైన ఎనిమిది పేజీలకు పెరిగింది.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యానూ ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. వున్నంతలో అదనపు ఆకర్షణలను, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషమైన కృషి చేసింది.రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకులలో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకత్వం దానికి పెద్ద పెట్టుబడికాగా ఉత్సాహం అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంలా పనిచేశారు. అప్పటికే రంగంలో వున్న పత్రికలతో దీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో వున్న తెలుగు దేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్, నినాదాల వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 19న సుందరయ్య గారు కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ప్రజాశక్తి ఎప్పుడూ వాణిగా పనిచేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్య అనంతరం అల్లర్లు తీవ్రమైన ఉద్రిక్తతకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. హత్య జరిగిన స్థలం, రెండు మృతదేహాలూ ప్రక్కనే వున్న ఉద్రిక్త పరిస్థితిలో, కర్ఫ్యూ అమలులో వుండగా ప్రజాశక్తి సిబ్బంది సాహసంతో, అంకితభావంతో నిరాఘాటంగా విధి నిర్వహణ గావించారు. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహసంపాదకుడుగా వున్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకు కీలకపత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకుడు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్‌లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలో తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్టయిజ్‌మెంట్లు ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

మరోమలుపు

1990 ప్రజాశక్తి చరిత్రలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం, మరొకటి రంగురంగుల ప్రత్యేకసంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యంగానే అయినా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమశ్రేయోభిలాషి కొండయ్య గారు అందుకు దోహదపడ్డారు. 1990 మే19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లేఔట్ పేస్టింగ్ చేసేవి. కాని ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం ప్రారంభించడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలు అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

1991లో దశమవార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులు చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్నమాట అని చమత్కరించారు. సుందరయ్యగారు రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి కూడా తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్టు అనిపించిందని రామ్ కరతాళ ధ్వనుల మధ్య అన్నారు. పదవ వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమవార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగానూ, పత్రికాపరంగానూ కొత్త దశకు సూచన. తర్వాత కాలంలో పత్రిక అభివృద్ధివేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబరీ మసీదు విధ్వంసం వంటి సందర్భాలలో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలామంది భయపడ్డారు. కాని అధునాతన సాంకేతికసదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమై జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిదిపేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్టణంలో మూడోఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాదుకు మారింది.

కొత్తపుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరగడమేకాక మరింత జనరంజకంగా మారింది. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా వున్న లోగోతో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20 వార్షికోత్సవ తరుణంలో ఇంటర్‌నెట్ ఎడిషన్ కూడా ప్రారంభమైంది. 2002లో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేగాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్‌సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్‌లు కూడా మొదలైనాయి. సిబ్బంది పెరిగింది. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. ఎప్పటికప్పుడు పత్రిక అభిమానులు శ్రేయోభిలాషులు, ఉద్యమ బాధ్యులు ప్రత్యేక కాంపైన్లతో దాన్ని మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తూనే వున్నారు. ఉన్న పరిమితులను నేరుగా చెబుతూనే నైపుణ్యం సామర్థ్యం పెంచుకోవడానికి సదా కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తున్నది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతున్నది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతున్నది.

అందరికీ కంప్యూటర్ విద్యే లక్ష్యం

విసా(విఐఎస్ఎ) కంప్యూటర్స్ 15వ వార్షికోత్సవం సందర్భంగా డైరెక్టర్ వి.అంకమ్మరావు పాఠకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచికతో ఆయన పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే.. అందరికీ కంప్యూటర్ విద్యనందించడమే ధ్యేయంగా మా సంస్థను 1997లో ప్రారంభించాం. అప్పటి నుంచి ఇప్పటివరకు వేలమంది విద్యార్థులు మా వద్ద శిక్షణ పొందారు. ఎందరో విద్యార్థులు కంప్యూటర్ విద్య ఆధారంగా ఉపాధి అవకాశాలు అందుకున్నారు.

లేటెస్ట్ టెక్నాలజీ, సరికొత్త కోర్సులను గుంటూరు విద్యార్థులకు అందించడంలో ఎప్పుడూ ముందే ఉన్నాం. ఎంబెడెడ్ సిస్టమ్స్, శాప్(ఎస్ఎపి), శాస్(ఎస్ఎఎస్), టెస్టింగ్ టూల్స్, డేటా వేర్ హౌసింగ్, ఎథికల్ హ్యాకింగ్‌లతోపాటు గ్రాఫిక్ రిలేటెడ్ కోర్సులు, విజువల్ ఎఫెక్ట్స్(విఎఫ్ఎక్స్), 3డి యానిమేషన్ లాంటి ఎన్నో అడ్వాన్స్డ్ కోర్సులను గుంటూరుకు పరిచయం చేశాం. అడ్వాన్స్డ్ కోర్సుల కోసం హైదరాబాద్ వరకు వెళ్లనవసరం లేకుండా గుంటూరులోనే అన్నికోర్సులకు శిక్షణ ఏర్పాట్లు చేశాం. లోయర్, మిడిల్‌క్లాస్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అతితక్కువ ఫీజులకే



నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందిస్తున్నాం. ట్రెండ్‌కు అనుగుణంగా మా సంస్థను మేం మెరుగుపర్చుకుంటూ.. సరికొత్త శిక్షనా పద్ధతులు ప్రవేశపెట్టాం. నివసించే లేదా పనిచేసే ప్రదేశం నుంచే శిక్షణ పొందేలా ఆన్‌లైన్ కంప్యూటర్ ట్రైనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. మా కార్పొరేట్ ట్రైనింగ్ విధానం ద్వారా ఎన్నో కార్యాలయాలు, పారిశ్రామిక సంస్థలకు సంబంధించిన ఉద్యోగులు శిక్షణ పొందారు. ఎన్నో కళాశాలల్లో క్యాంపస్ ట్రైనింగ్ విధానం ద్వారా ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు గైడెన్స్ ఇచ్చాం. పాఠశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ ప్లస్ ఎంటర్‌టైన్‌మెంట్ రెండూ ఉండేలా డ్రీమ్స్ అనే కోర్సును రూపొందించాం. ఇంటర్ విద్యార్థులకు ప్రోగ్రామింగ్ (సి, సిప్లస్‌ప్లస్) మరియు యానిమేషన్ కోర్సులతో వారి అవసరాలకు అనుగుణంగా మార్పుచేసి శిక్షణ ఇస్తున్నాం.

ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కల్పించే డిటిపి, వెబ్ డిజైనింగ్, ఆఫీస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ ఎకౌంట్స్ లాంటి కోర్సులకు అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నాం. కంప్యూటర్ రిపేరింగ్ (హార్డ్‌వేర్) మరియు నెట్‌వర్కింగ్‌లలో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశాం. 15 అంతకన్నా ఎక్కువమంది విద్యార్థులు ఉంటే మీ ఇల్లు లేక ఆపార్ట్‌మెంట్ లేక గ్రామంలోనే మా ఫ్యాకల్టీ వచ్చి ట్రైనింగ్ ఇస్తారు. ఇవన్నీ చేస్తున్నామంటే మా ఆకాంక్ష ఒక్కటే అదే అందరికీ కంప్యూటర్ విద్య.

వి.అంకమ్మరావు ఎం.సి.ఎ
డైరెక్టర్, విసా కంప్యూటర్స్,
గుంటూరు.

రక్తమార్పిడి - విండోపీరియడ్



నేడు బాగా అభివృద్ధి చెందిన వైద్యశాస్త్రం, శస్త్రచికిత్సలతో రక్తమార్పిడి(బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్) అవసరం బాగా పెరిగిపోయింది. ప్రతి చిన్న శస్త్రచికిత్స విషయంలోనూ వైద్యులు 'రక్తం చూసుకోకుండా.. ముందుకు వెళ్లడం లేదు. రోగి బంధువులకు ముందుగానే, రోగికి ఆపరేషన్ అవసరమైతే... రక్తం అవసరమవుతుంది. ముందు రక్తం చేసుకోండని చెప్పేయడం, వైద్యవృత్తిలో అతి సాధారణమైపోయింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. నిజానికి ఆ రోగికి శస్త్రచికిత్స సమయంలో 99% రక్తమార్పిడి అవసరం వచ్చే అవకాశం లేకపోయినా, మనమెందుకు రిస్క్ తీసుకోవాలి? రక్తమార్పిడి అవసరం వచ్చే అవకాశం లేకపోయినా మనమెందుకు రిస్క్ తీసుకోవాలి? రక్తమార్పిడి అవసరానికి ఒక శాతం స్కోప్ ఉంది కదా! దురదృష్టవశాత్తు రోగి విషయంలో ఏమైనా జరిగితే... అసలు రక్తం చూసుకోకుండా ఆపరేషన్ ఎలా మొదలుపెట్టారు? అని నిలదీస్తే.. అప్పుడు రక్తం చూసుకోమన్న మాటలు రక్షిస్తాయి. అంతా బాగా జరిగితే తిప్పలు, అప్పుడు రోగి సంబంధీకులు.. అప్పుడు దాకా చేసిన సేవలు మర్చిపోతారు. మధ్యలో ఎవరెవరో ఎంటర్‌అవుతారు. ఏమిటేమిటో మాట్లాడతారు. అంతా గందరగోళం సృష్టిస్తారు. వినియోగదారుల ఫోరంలో కేసు వేస్తామంటారు? కారణాలు ఏవైనా రక్తమార్పిడి మాత్రం తప్పనిసరి అవుతోంది అన్నది వాస్తవం. శస్త్రచికిత్సలో రక్తస్రావం చాలా తక్కువగా ఉండి... రక్తం అవసరం లేక.. రక్తం ఎక్కించడం ఎందుకులే అని వైద్యులు ఎక్కించండి! బలం అన్నా వస్తుందనే వారు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రక్తమార్పిడి వ్యాధులు వస్తాయేమోననే వైద్యుల నైతిక బాధ. ఎక్కించకుంటే రోగి బంధువుల బాధ. రెండో బాధవల్ల పెద్దగా నష్టం లేకపోవచ్చు. కానీ రక్తం ఎక్కించిన వారికి ఆ రక్తం తర్వాత జీవస్మరణ సమస్య కాకూడదు. హెచ్ఐవి, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి లాంటి ప్రాణాంతక వ్యాధులు ఎందరి జీవితాలకో నరకప్రాయం చేస్తున్నాయి. సిఫిలిస్, మలేరియా, టైఫాయిడ్ లాంటి రక్తమార్పిడిల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రాణాంతకమైనవి కావు. సోకాయని గుర్తించితే చికిత్స పొందితే పూర్తిగా నయమవుతాయి. రక్తమార్పిడి చూసే సమయానికి వ్యాధులున్నాయని గుర్తిస్తే.. ఆ రక్తాన్ని ఎక్కించకుండా నిలిపివేయవచ్చును. అయితే ప్రాణాంతక వ్యాధుల విషయంలోనే అసలు సమస్య మొదలవుతుంది. హెచ్ఐవి, హెపటైటిస్-బి, హెపటై టిస్-సి లాంటి ప్రాణాంతక వ్యాధులకు కారమవుతున్న వైరస్‌లను, శరీరంలో అందుబాటులో లేవు. ఆ వైరస్‌లు శరీరంలో ప్రవేశించాక, 2-3 వారాలలోగాని వాటి ఉనికిని గుర్తించలేము. అప్పుడే ఇలాంటి సమస్యలకు ఆస్కారం ఏర్పడుతోంది. శరీరంలో వైరస్ ప్రవేశించిన దగ్గర నుంచి.. పరీక్షల ద్వారా శరీరంలో ఆ వైరస్‌ల ఉనికిని గుర్తించడానికి మధ్య కొంత కాలవ్యవధి ఉంటుంది. ఈ వ్యవధి ఆయా వైరస్‌లను బట్టి రెండు నుంచి నాలుగు వారాల వరకూ ఉంటుంది. ఈ కాలవ్యవధిలోనే వైద్యశాస్త్ర పరిభాషలో 'విండోపీరియడ్' అంటారు. ఈ పీరియడ్‌లో రక్తంలో ఏ వైరస్ ఉన్నా గుర్తించలేము. రక్తంలో వైరస్‌లు ఉన్నా పైన పేర్కొన్న ప్రాణాంతక వ్యాధుల పరీక్షలు నెగెటివ్ వస్తాయి. అంటే మనం చేసే పరీక్షలకు ఆధారమైన యాంటిబాడీలు శరీరంలో ఇంకా రూపొందలేదన్నమాట. అవి రూపొందితే కాని మనం చేసే పరీక్షలలో పాజిటివ్ ఫలితాలు రావు. పాలీమెరేజ్ ఛాయిస్ రియాక్షన్ (పిసిఆర్) లాంటి అత్యాధునిక, సున్నితమైన పరీక్షలు కూడా తొలి దశలో నెగెటివ్ ఫలితాలను ఇస్తాయని వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ శాస్త్రం స్పష్టం చేస్తోంది. కనీసం రెండు వారాల తర్వాతే పిసిఆర్ ఖచ్చితమైన ఫలితాలను ఇస్తుందని మాలిక్యులార్ డయాగ్నొస్టిక్ నిపుణులు చెబుతున్నారు. అయినా పిసిఆర్ పరీక్ష చేసి... అప్పటికప్పుడు రక్తం ఎక్కించడం సాధ్యమయ్యే పనికాదు కూడా. కనుక గుడ్డిలో మెల్లగా సాధారణ స్క్రీనింగ్ పరీక్షలనే ఆశ్రయించక తప్పడంలేదు. ఫలితంగా రక్తదాతలలో నిద్రాణంగా ఉన్న ప్రాణాంతక వ్యాధులు తర్వాత రక్త స్వీకర్తలలో విజృభింస్తున్నాయి. ప్రాణాంతకమవుతున్నాయి. ఇలా వ్యాప్తి చెందుతున్న వ్యాధులకు సంబంధించిన సరైన గణాంక వివరాలు ఏమిలేవు గాని వ్యాప్తి చెందుతున్న విషయంలో మాత్రం ఎంత మాత్రం సందేహం అక్కరలేదు. అందుకు కోర్టులలో నష్టపరిహారం కోసం పడుతున్న కేసులే నిదర్శనం. ఇటీవల వీటి సంఖ్య బాగా పెరిగిపోయింది. రక్తమార్పిడిలు పెరగడంవల్లనే వ్యాధులు వ్యాప్తి పెరిగిపోతోందని స్పష్టమవుతోంది. దీన్ని బట్టి మనకు వ్యాప్తివేగం అర్థమవుతోంది.

స్వీకరిస్తోన్న రక్తానికి అన్ని పరీక్షలు చేయించేశాం. ఇది పూర్తిగా సురక్షితమైనది అనుకుంటే పొరపాటే అవుతుంది. కనుక ఈ పరిస్థితుల్లో సాధ్యమైనంత వరకూ రక్తమార్పిడి అవసరాన్ని తగ్గించుకోవడం అన్ని విధాల శ్రేయస్కరం. అంతకు మించిన మంచి మరో ముందు జాగ్రత్త ఏముంటుంది? రక్తమార్పిడి అత్యంత తప్పనిసరి అయితే తప్పదు. రిస్క్ కూడా తీసుకోక తప్పదు. ప్రస్తుతం ఈ సమస్యకు ఇంతకు మించి పరిష్కారం లేదు. ఇదే విండోపీరియడ్ ప్రత్యేకత! తస్మాత జాగ్రత్త!

డాక్టర్ టి.సేవకుమార్, ఎంబిబిఎస్
ఎస్‌హెచ్‌ఓ గ్రూప్‌ఆఫ్ సర్వీసెస్, ఫౌండర్, ఛైర్మన్

మ్యాగ్నజీల్‌తో సిఎలో నూతన ఒరవడి



రేపాల రవికుమార్, డైరెక్టర్, మ్యాగ్నజీల్

దశాబ్దానికి పైగా దేశ విదేశాల్లో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా కార్పొరేట్ సంస్థల్లో గడించిన అపార అనుభవంతో గుంటూరు బ్రాడీపేట 3/1లో సిఎ/ఐసిడబ్ల్యుఎ శిక్షణ సంస్థ 'మ్యాగ్నజీల్'ను స్థాపించినట్లు సిఎ **రేపాల రవికుమార్** తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచికతో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఛార్టర్డ్ అకౌంటెంట్ల కొంత ఎంతో ఉందని, అనేక కార్పొరేట్ సంస్థలకు, ఇండస్ట్రీస్‌కు ఇతర సంస్థలకు వృత్తిపరమైన సిఎ నిపుణులు అవసరం ఉందని రవికుమార్ అన్నారు. తాము సముపార్జించిన అనుభవాన్ని జోడించి శాస్త్రీయ పద్ధతిలో సిఎ/ఐసిడబ్ల్యుఎ శిక్షణ పొందే విద్యార్థులను తయారుచేయడమే లక్ష్యంగా 'మ్యాగ్నజీల్'ను స్థాపించామన్నారు. స్వతహాగా తమ తాత రేపాల లక్ష్మీనారాయణ సేల్స్‌ట్యాక్ అడిటరని, తమ తండ్రి రేపాల మంగేశ్వరరావు ఛార్టర్డ్ అకౌంటెంట్ కావడంవల్ల తనకు ఎంతో జ్ఞాన సముపార్జనకు తోడ్పడిందని అన్నారు. సిఎగా ఆరుదేశాల్లో ఉత్తమ సేవలందించి కార్పొరేట్ రంగంలో పేరుప్రఖ్యాతలు గడించి, ఆధిక అదాయాన్ని కూడా త్యజించి ఈ సంస్థలను స్థాపించామని చెప్పారు. కార్పొరేట్ ఎక్స్‌పీరియన్స్ నుంచి ఎడ్యుకేషన్‌కు అని సరికొత్త నినాదంతో సిఎ యాస్పిరెంట్‌కు మరియు భావితరాలకు అద్భుతమైన విద్యను అందించడానికి పరిపూర్ణ సిఎలుగా మార్చడానికి 'మ్యాగ్నజీల్' ఆవిర్భంచిందని అన్నారు. ప్రపంచశ్రేణి కంపెనీల్లో అకౌంట్స్, ఫైనాన్స్, కాస్టింగ్, టాక్సేషన్, సిస్టమ్స్‌అండ్ ప్రాజీజర్స్ డిపార్ట్‌మెంట్‌లలో వివిధ అనుభవం గడించారని చెప్పారు.

మ్యాగ్నజీల్ సిఎ కాలేజ్ విజయాలు

స్థాపించిన అతితక్కువ సమయంలోనే ఆంధ్రప్రదేశ్ మొత్తం గర్వించదగ్గ విద్యాసంస్థగా ఆవిర్భవించిన కామర్స్ విద్యాసంస్థ 'మ్యాగ్నజీల్'

నవంబర్2012లో ప్రారంభించిన 'మ్యాగ్నజీల్'లో కేవలం ఐదుగురు విద్యార్థులతో మొదలైన పయనం నేడు 400కు పైగా విద్యార్థులకు దశ, దిశ నిర్దేశించగల స్థాయికి చేరగలగటం సిఎ విద్యారంగంలో ఒక మంచి పరిణామం

జూన్2013న జరిగిన సిఎ, సిపిటి పరీక్షలో 'మ్యాగ్నజీల్' మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతతో విజయ శంఖారావం మొగించారు.

రాబోయేకాలంలో కాబోయే ఛార్టెడ్ ఎకౌటెంట్‌లను తీర్చిదిద్దడానికి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, మంచి కోచింగ్ విధానం ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్‌తో తయారుచేయబడిన సొంత మెటీరియల్ మరియు మంచి హాస్టల్ వసతిలో భావితరానికి ఒకసువర్ణ అవకాశంగా భావించవచ్చు.




ప్రజల పత్రిక ప్రజాశక్తి

గోగినేని నాగేశ్వరరావు, ఛైర్మన్ అమరేశ్వర హౌసింగ్స్



గోగినేని నాగేశ్వరరావు

నిరంతరం ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న పత్రిక ప్రజాశక్తి అని అమరేశ్వర హౌసింగ్స్ ఛైర్మన్ జి నాగేశ్వరరావు అన్నారు. ప్రజాశక్తి 33వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నేడు అనేక పత్రికలు వ్యాపార దృక్పథంతో పని చేస్తున్నాయని, దీనికి భిన్నంగా ప్రజాశక్తి ప్రజల వైపు నికరంగా నిలబడిందని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల, కార్మికుల సమస్యలను వెలుగులోకి తేవడంలో ప్రజాశక్తి కృషి అమోఘమని తెలిపారు. భవిష్యత్‌లో ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందేలా సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు.



'ప్రజాశక్తి' అభివృద్ధి దృశ్యమాలిక



విజయవాడలోని ప్రజాశక్తి పూర్వ కార్యాలయం



విశాఖ ఎడిషన్ ప్రారంభోత్సవ సభ


ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు



హైదరాబాద్ అశోక్‌నగర్ కార్యాలయం



రాజమండ్రి ఎడిషన్‌ను ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న దాసరి నారాయణరావు


ఖమ్మం ఎడిషన్ ప్రారంభోత్సవం చేస్తున్న కొరటాల, రేణుకా చౌదరి


తిరుపతి ఎడిషన్‌ను ప్రారంభిస్తున్న సీతారాం ఏచూరి







పద్మశ్రీలో పెట్టుబడి..ఖచ్చితమైన రాబడికి రహదారి..!

రియల్ ఎస్టేట్ రంగంలో పద్మశ్రీది ప్రత్యేకమైన స్థానమని సంస్థ గుంటూరు బ్రాంచి మేనేజర్ జి సురేష్‌బాబు అన్నారు. జులై 1, 2005లో స్థాపించిన పద్మశ్రీ టౌన్‌షిప్స్ అనతికాలంలోనే 22 వెంచర్లు పూర్తి చేసుకుని 23,24 వెంచర్లు విజయవంతంగా వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో పద్మశ్రీ టవర్స్(అపార్ట్‌మెంట్స్) ప్రారంభించి శీఘ్రంగా ముగించడం సంస్థకు గర్వకారణమన్నారు. వినియోగదారుల ఆదరాభిమానాలు, మార్కెటింగ్ శాఖ వారి తోడ్పాటుతో తమ సంస్థ పురోగమిస్తుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ పియస్‌రావ్ (ఎక్స్-ఐఎఎఫ్, ఎంఎ, ఎంబిఎ, పిజిడిబిఎం, ఎల్ఎల్‌బి) మార్గదర్శకత్వం తమ సంస్థకే గర్వకారణమని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో 17 సంవత్సరాల అనుభవం ఉండి నిబద్ధతతో, నిజాయితీతో, నిర్దిష్టమైన మార్గనిర్దేశకాలను సఫలీకృతం చేయడం ఎం.డి రావ్‌గారి అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు.

పద్మశ్రీ వెంచర్స్ ప్రత్యేకతలు

చట్టబద్ధమైన రాష్ట్ర ప్రభుత్వ విజిటిఎం ఉడా అప్రూవల్‌తో, సంపూర్ణంగా అభివృద్ధి చేయబడుతున్న వెంచర్లు, నూరు శాతం క్లియర్ టైటిల్, నిరంతరం రవాణా సౌకర్యం, తక్షణ గృహ నిర్మాణానికి అనువైన వెంచర్లు, వాటర్ ట్యాంకు, ప్రతి ప్లాట్‌కి కుళాయి సౌకర్యం కలవని అన్నారు. లే-అవుట్ మొత్తం విద్యుత్ లైన్ల ఏర్పాటు, స్ట్రీట్ లైటింగ్ సౌకర్యం, ప్రశాంత వాతావరణంలో వాస్తుకు అనుగుణంగా రూపొందించబడిన వెంచర్లు, లేఅవుట్ చుట్టూ ఫెన్సింగ్ మరియు మెయిన్ గేట్, రోడ్లకిరువైపులా చక్కని ఎవెన్యూ ప్లాంటేషన్, ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పార్కుకి తగిన ఖాళీ స్థలం, ఆటస్థలం, కమ్యూనిటీ హాల్ సౌకర్యాలకు తగిన కేటాయింపులు ఉందని చెప్పారు. వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందిస్తూ పద్మశ్రీ టౌన్‌షిప్స్ నిత్యనూతనంగా పురోగమిస్తుందని పద్మశ్రీలో పెట్టుబడి ఖచ్చితమైన రాబడికి రహదారి అని ఆయన అన్నారు.

సొంత ఇంటి కలను నిజం చేసే శ్రీ శుభోదయ ఎస్టేట్స్



సొంత ఇంటి కలలను నిజం చేసేందుకు శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వినియోగదారుల ఆదరాభిమానాలతో రియల్ ఎస్టేట్స్ రంగంలో అనేక మైలు రాళ్లు దాటి వినియోగదార్ల నమ్మకాన్ని నిలబెట్టిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ పార్టనర్ పేరం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజాశక్తి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందుబాటులో భాగంగా శ్రీ శుభోదయ ఎస్టేట్స్ 'మణికంఠ గార్డెన్స్', 'శుభోదయ రెసిడెన్సీ'లను అభివృద్ధి పరిచిందన్నారు

మణికంఠ గార్డెన్స్.

ప్రఖ్యాత వివిఐటి ఇంజనీరింగ్ కాలేజి పక్కన, నంబూరు గ్రామ పరిధిలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో వంద ఎకరాలలో రెసిడెన్షియల్‌గా అభివృద్ధిపరుస్తున్న అంతర్జాతీయ సంస్థ ఐజెఎం నిర్మిస్తున్న ద్వారకా కృష్ణ రెయిన్ ట్రీ పార్క్‌కు సమీపంగా మణికంఠ గార్డెన్స్ ఉందన్నారు.

ప్రత్యేకతలు

40 అడుగుల విశాలమైన తారురోడ్లు, రోడ్లుకిరువైపులా నీడనిచ్చే చక్కని ప్లాంటేషన్, వెంచర్ చుట్టూ రక్షణ వలయం, ఓపెన్ డ్రెయినేజీలు, ప్రకాశవంతమైన వీధిదీపాలు, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఆహ్లాదకరమైన చిల్డ్రన్స్ పార్కులు, మోడల్‌హౌస్ నిర్మాణం, అందరికీ అందుబాటు ధరలలో, నెలసరి వాయిదా పద్ధతిలో ప్లాట్ల అమ్మకం.

శుభోదయ గార్డెన్స్ (ఇండిపెండెంట్ హౌస్)

అందరికీ అందుబాటు ధరలలో సొంత ఇంటి నిర్మాణం అందించాలని లక్ష్యంతో శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వారు శుభోదయ గార్డెన్స్‌లో ఇండిపెంటెండ్ హౌస్‌లు నిర్మించి అందిస్తున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి చంద్రమౌళీశ్వరరావు అన్నారు.

చక్కని ప్లాస్టరింగ్‌తో, పటిష్టమైన నెల్లూరు ఇటుకతో నిర్మించని రోడ్డులతో ఇంటిని నిర్మించామన్నారు. సిరామిక్స్ టైల్స్‌తో ఫ్లోరింగ్, బ్లాక్ స్టోన్‌తో బయటి ప్రాంతం పరిచామన్నారు. మెయిన్ ద్వారం టేకుతో ఏర్పరిచామని, కిటికీలు, గ్రిల్స్ నాణ్యమైన అద్దాలు, ఇనుప చువ్వలు వినియోగించామన్నారు. ప్రతి ప్లాట్‌కు మూడు అడుగుల వెడల్పు, నాలుగు అడుగుల ఎత్తుతో ట్యాంకు ఏర్పరిచామన్నారు.

పల్నాట ఇంటి స్థలం..! జె.ఎల్.డి.ఎం.తో సాకారం



పల్నాటి ప్రజలకు అందుబాటులో ఇంటి స్థలం అందించాలనే లక్ష్యంతో 'పల్నాడు టౌన్‌షిప్'ను అభివృద్ధి పరిచామని జె.ఎల్.డి.ఎం గార్డెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.కృష్ణబాబు అన్నారు. ప్రజాశక్తి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఎన్.హెచ్-5 గుంటూరు దగ్గరలో ఉడా అప్రూవల్ వెంచర్‌ను దిగ్విజయంగా ముగించుకుని, సగర్వంగా పల్నాడు ప్రజలకు చేరువగా పల్నాడు టౌన్‌షిప్‌ను ప్రారంభించా మన్నారు. ముంబాయి మోడల్‌గా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న పిడుగురాళ్ల మున్సి పాలిటీలో డిటిసిపి అప్రూవల్‌తో కూడిన ప్లాట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ వెంచర్ గుంటూరు-హైదరాబాద్ రహదారికి అతి చేరువలో, పులిచింతల నిర్వాసితులకు ప్రభుత్వం అభివృద్ధి చేసిన గృహప్రవేశాలకు అనుకూలంగా ఉన్న మెగాటౌన్‌షిప్ పక్కన పల్నాడు టౌన్‌షిప్ ఉందన్నారు.

పల్నాడు టౌన్‌షిప్ ప్రత్యేకతలు

40 అడుగుల విశాలమైన తారు రోడ్లు, రోడ్లుకిరువైపులా ప్లాంటేషన్, ట్రీగార్డ్స్ ఉన్నాయని, వెంచర్‌చుట్టూ పటిష్టమైన రక్షణ వలయం, ప్రకాశవంతమైన వీధిదీపాలు, డిటిసిపి నిబంధనలకు లోబడి ప్లాట్లు విభజన జరిపా మన్నారు. స్పాట్ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, తమ ప్లాట్లకు క్లియర్ టైటిల్ ఇస్తున్నామన్నారు. వెంచర్‌లో అతి తక్కువ లోతులోనే తియ్యటి భూ గర్భ జలాలు వస్తాయని, కూతవేటు దూ రంలో కృష్ణానది ప్రవహిస్తోందని అన్నారు. ప్రముఖ విద్యాసంస్థలు, ఆసపత్రులు, రవాణా సౌక ర్యాలకు అతి చేరువగా ఉందన్నారు. 'ధన బలం కన్నా స్థలబలం మిన్న' అని అన్నట్లు అన్ని వర్గాల ప్రజలకు నివాస స్థలం అందిచడమే లక్ష్యంగా జె.ఎల్.డి.ఎం. కృషి చేస్తుందని ఆయన అన్నారు.







నేటి పత్రికలు ఎవరి పుత్రికలు?



- ఎస్. వెంకట్రావు
అసిస్టెంట్ ఎడిటర్, ప్రజాశక్తి.

ప్రపంచంలో ప్రతిదీ మారుతుంది. మార్పుకు ఏదీ అతీతం కాదు. పత్రికా రంగం కూడా అంతే. భారతీయ పత్రికారంగాన్ని అందులో భాగంగా తెలుగు పత్రికా రంగ చరిత్రను పరిశీలిస్తే మూడు స్పష్టమైన దశలు కనిపిస్తాయి. మొదటిది స్వాతంత్ర్య పూర్వదశ. రెండోది స్వాతంత్ర్యానంతర అభివృద్ధి దశ, మూడోది నేటి ఆధునికదశ. మూడు దశల మధ్య స్పష్టమైన కాల విభజన రేఖలు లేకపోయినప్పటికీ ఈ మూడు దశల్లోనూ స్పష్టయయిన మూడు ధోరణులు మాత్రం కనిపిస్తాయి.

భారత దేశంలో పత్రికా రంగం స్వాతంత్ర్యోద్యమం ఉధృతంగా సాగుతున్న కాలంలో ప్రారంభమైంది. అందువల్లనే ఈ రంగానికి భారత దేశ స్వాతంత్ర్యం తక్షణ లక్ష్యంగా మారింది. ఆ స్వాతంత్ర్యపోరాటం నిర్దేశించిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక లక్ష్యాలే మన పత్రికలకు కూడా లక్ష్యాలుగా మారాయి. ఇంతో మాటలో చెప్పాలంటే ఉధృతంగా సాగుతున్న స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలను పరిపూర్తి చేసేందుకే నాడు పత్రికలు ఉద్దేశ్యపూర్వకంగా ప్రారంభించబడ్డాయి. ప్రతి రాజకీయపార్టీ, ప్రతిఉద్యమం, ప్రతినాయకుడు పత్రికలతో పెనవేసుకుని స్వాతంత్రోద్యమాన్ని నడిపాడు.

మన రాష్ట్రంలో కూడా పత్రికలు జాతీయ లక్ష్యాలతో పెనవేసుకుని ప్రారంభించబడ్డాయి. తొలి తెలుగు పత్రిక ఏది, ఎప్పుడు ప్రారంభమయింది అన్న విషయంలో అనేక అభిప్రాయాలున్నా మన పత్రికా రంగానికి 150 ఏళ్ల పైగా చరిత్ర ఉందని మాత్రం అందరూ అంగీకరిస్తారు. దేశంలోని ఇతర భాషా పత్రికల మాదిరిగానే తెలుగులో కూడా పత్రికలు తొలుత మత ప్రచారం కోసం, బ్రిటిష్ ప్రభుత్వ డిక్రీలు, జివోల ప్రచారం కోసం ప్రారంభమై తదుపరి జాతీయ స్వాతంత్ర్యాని లక్ష్యంగా నిర్ధేశించుకున్నాయి జాతీయోద్యమంలో భాగంగానే తెలుగు ప్రజల అభ్యున్నతి, పురోగమనం, సాంస్కృతిక వికాసం, సంఘు సంస్కరణ - తదుపరి కాలంలో - ముక్కలుగా విడిపోయి ఉన్న తెలుగు ప్రజల ఐక్యత అనేవి మన పత్రికల లక్ష్యాలుగా మారాయి. తొలినాటి పత్రికల పేర్లే ఈ విషయాన్ని మనకు తెలుపుతాయి. గాడిచెర్ల హరిసర్వోత్తమారావు నిర్వహించిన 'స్వరాజ్య', మద్దూరి అన్నపూర్ణయ్య, క్రొవ్విడి లింగరాజు నిర్వహించిన 'కాంగ్రెస్', ముట్నూరి కృష్ణారావుగారి 'కృష్ణా పత్రిక', భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 'జన్మభూమి'- ఈ పత్రికలన్నీ వ్యాపారం కోసమో, లాభాలకోసమో కాకుండా రాజకీయోద్యమ లక్ష్యాలతో ప్రారంభమైనవే. వీటిని నడిపిన వారంతా స్వాతంత్ర్య పోరాట యోధులు. తరువాత వచ్చిన 'ఆంధ్ర పత్రిక', 'ఆంధ్ర ప్రభ', 'విశాలాంధ్ర' వంటి పత్రికలన్నీ దేశభక్తిని, తెలుగు జాతీయాభిమానాన్ని పెంపొందించేందుకు కృషి చేశాయి. నాటి తెలంగాణాలో తెలుగు భాషా వికాసం కోసం 'నీలగిరి', 'తెలుగు పత్రిక', సురవరం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నడిచిన 'గోల్కొండ పత్రిక' ఎనలేని కృషి చేశాయి. ఈ పత్రికలన్నీ దేశభక్తిని ప్రబోదించడమే కాకుండా తెలుగు భాషా వికాసాన్ని, సంఘసంస్కరణలను కాంక్షించి పనిచేశాయి. కందుకూరు వీరేశలింగం వంటి వారు పత్రికలను సంఘ సంస్కరణ కోసం చేసే యుద్ధంలో ఆయుధాలుగా ఉపయోగించుకోగా, గురజాడ, గిడుగు తదితరులు సంఘసంస్కరణతో బాటు వ్యవహారిక భాషా ఉద్యమాన్ని బలపరచడానికి పత్రికలను, ముఖ్యంగా నాడు అనేక ప్రాంతాలనుండి వెలువడిన సాహిత్య పత్రికలను ఉపయోగించుకున్నారు.

విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న కమ్యూనిస్టుల నినాదానికి ప్రతిరూపంగా నాటి కమ్యూనిస్టు పార్టీ 'విశాలాంధ్ర' పత్రికను స్థాపించింది. అంతకు ముందు 1937 లో మద్దూరు అన్నపూర్ణయ్య సంపాదకుడుగా 'నవశక్తి' ఆంధ్ర దేశంలో మార్క్సిస్టు భావాలను ప్రచారం చేసేది. అధికారికంగా అది కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ పత్రికే అయినా దాన్ని నడిపింది మాత్రం పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణ వంటి కమ్యూనిస్టులే. రెండవ ప్రపంచ యుద్ధంలో కమ్యూనిస్టులపై నిర్బంధం సందర్భంగా దాన్ని మూసేశారు. తరువాత సుందరయ్య తదితరులు 'స్వతంత్ర భారతి' పత్రికను రహస్యంగా నడిపారు. ఈ పత్రిక అమ్మడం నాడు కమ్యూనిస్టుల ప్రధానమైన పనిగా ఉండేది. సుందరయ్య సైకిల్‌పై అనేక కిలోమీటర్లు తిరిగి పత్రికను రహస్యంగా పాఠకులకు చేరవేసేవారు. పత్రిక ముద్రణలో పాల్గొన్న జోగారావు, కొండేపూడిలను బందరులో పోలీసులు పట్టుకుని చిత్రహింసలు పెట్టారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా ప్రజాశక్తి స్థాపించబడింది. విజయవాడ మొగల్రాజపురంలోని ప్రజాశక్తి నగర్‌లో నెలకొల్పబడిన పత్రిక కార్యాలయం వీరతెంగాణా విముక్తి పోరాట యోధులకు రక్షణ కేంద్రంగా పనిచేసింది. మళ్లీ ప్రజాశక్తిపైన కూడా ప్రభుత్వ నిర్బందం కొనసాగింది. 1948లో ప్రభుత్వం దాడి చేసి ప్రెస్‌ను ధ్వంసం చేసింది. దాంతో పార్టీ ప్రచారావసరాలకోసం 'జనతా' అనే మాసపత్రికను నడపాల్సి వచ్చింది. తాపీ ధర్మారావు గారు నడిపిన 'జనవాణి' పత్రికను కూడా కమ్యూనిస్టులు తమ ప్రచారానికి ఉపయోగించుకున్నారు. 1951లో తిరిగి 'ప్రజాశక్తి' వారపత్రికగా ప్రారంభమైంది. అయితే అనతి కాలంలోనే పార్టీ దిన పత్రికను పెద్దఎత్తున ప్రారంభించింది. విశాంధ్రలో ప్రజారాజ్య స్థాపన లక్ష్యంగా దీనికి 'విశాలాంధ్ర' అని పేరుపెట్టారు. కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చిన అనంతరం విశాలాంధ్ర సిపిఐ అధికార పత్రికగా మారి నేటికీ కొనసాగుతోంది. సిపిఐ(ఎం) అధికార పత్రికగా 1966లో ప్రారంభమైన 'జనశక్తి' నక్సలైట్ల చేతిలోకి వెళ్లగా తిరిగి 1968లో ప్రజాశక్తిని వారపత్రికగా పునఃప్రారంభించారు. 1981 ఆగస్టు 1నుండి అది తిరిగి దినపత్రికగా వస్తోంది.

స్వాతంత్ర్య పూర్వం బూర్జువా పత్రికలు, కార్మిక వర్గ పత్రికలు అన్నీ ఉద్యమ లక్ష్యంతోనే నడిచేవి. స్వాతంత్ర్యోద్యమానికి, సంఘు సంస్కరణలకు వ్యతిరేకంగా పనిచేసే అభివృద్ధినిరోధక పత్రికలు ఆనాడు లేవని కాదు. కాని నాడు విదేశీపాలన నుండి మాతృదేశాన్ని విముక్తి చేయడమే ప్రధానంగా పత్రికలన్నిటి లక్ష్యంగా ఉండేది. అందుకే మార్గాలు వేరైనా లక్ష్యం ఒకటిగానే నడిచాయి. ఈ క్రమంలో పత్రికలు అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నాయి. పత్రికాధిపతులు జైలు శిక్షలు, అజ్ఞాత వాసాలు చేశారు. కమ్యూనిస్టుపత్రికలనైతే ప్రాణాలనే పణంగా పెట్టి నడపాల్సి వచ్చింది. ఆ పత్రికల లక్ష్యం లాభాపేక్షకానే కాదు. అందుకే నాడు పక్కా బూర్జువా దిన పత్రిక అయిన 'ఆంధ్ర పత్రిక'తో సహా ప్రధాన పత్రికలు నష్టాలతోనే నడిచేవి. ఇతర వ్యాపారాలు చేసే దేశీయ పెట్టుబడి దారులు చేతి చమురు వదిలించుకుని మరీ పత్రికలు నడిపేవారు. అయితే స్వాతంత్ర్యానంతరం పత్రికా రంగంలోని ఈ ఆరోగ్యకర వాతావరణం మారిపోయింది. దేశం స్వాతంత్ర్యం పొందాక దాదాపు అన్ని పత్రికలు దేశీయ పెట్టుబడిదారుల చేతుల్లోకి పోయాయి. బూర్జువా వర్గం అధికారంలోకి వచ్చాక బూర్జువా పత్రికల లక్ష్యం విముక్తివైపునుండి 'దేశాభివృద్ధి'వైపు మళ్లింది. దాదాపు అన్ని పత్రికలు దేశాభివృద్ధిగురించి, కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలగురించి వాటి మంచిచెడుల గురించి చర్చ ప్రారంభించాయి. అయితే అభివృద్ధి ఎవరికి అనే విషయంలో మాత్రం ఈ పత్రికలన్నీ పెట్టుబడి దారుల కొమ్ముకాసేవి. అవిధంగా ఈ పత్రికలు ప్రజల మనోభావాలను అవాంఛనీయ రీతిలో ప్రభావితం చేస్తున్నాయన్న విషయాన్ని తొలిరోజుల్లోనే గుర్తించారు. 1952లో జస్టిస్ రాజాధ్యక్ష నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రస్ కమిషన్ ఈ విషయాన్ని పేర్కొంది. రెండేళ్ల తరువాత ఎం. చలపతిరావు, గోయెల్‌ల నాయకత్వాన ఏర్పడిన రెండవ ప్రెస్ కమిషన్ దేశంలోని పత్రికా రంగం పెట్టుబడిదారుల చేతుల్లోకి పోయిందని వెల్లడించింది. గుత్త సంస్థల అధ్యయనానికి ఏర్పాటైన మహల్నోబిస్ కమిటీ 1962లో ప్రధానమంత్రికి సమర్పించిన నివేదికలో ఇలా హెచ్చరించింది. "మాస్ మీడియాపై నియంత్రణ ద్వారాకూడా ఆర్థిక అధికారం చెలాయించబడుతున్నది. ఇందులో దేశ పత్రికలు చాలా కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నాయి. అవి శక్తివంతమైనవి. పారిశ్రామిక గ్రూపులకు అనుబంధంగా పనిచేస్తున్నాయి. పత్రికల ప్రత్యక్ష యాజమాన్యం, భాగస్వామ్యం, అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారా అవి తమ అదుపులో ఉంచుకొంటున్నాయి. మరే ప్రజాస్వామ్య దేశంలో కన్నా మన దేశంలో ఇది ఎక్కువగా ఉంది." 1964లో ఇదే అధ్యయనానికై నియమించబడిన జస్టిస్ కెసి దాస్‌గుప్త కమిటీ ఇలా వ్యాఖ్యానించింది." పత్రికలపై గుత్తసంస్థల అదుపాజ్ఞలు కొనసాగుతున్నాయి. ఇవి ప్రజాభిప్రాయం స్వేచ్ఛగా ప్రసంరించకుండా ప్రతిబంధకమవుతున్నాయి. వ్యాపార వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజల మనసులను మలచడానికి ప్రయత్నిస్తున్నాయి."

స్వాతంత్ర్యానంతరం దేశంలోని ప్రధాన పత్రికలన్నీ గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లడమే కాదు, పత్రికలకూ ఇతర వ్యాపార రంగాలకూ మధ్య బ్రహ్మముడి పడింది. జూట్, సిమెంట్, పంచదార, స్టాక్ ఎక్స్చేంజ్‌లతో సంబంధం గల రామ్‌నాథ్ గోయెంకా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. స్టేట్స్‌మన్ పత్రిక టాటాలది. హిందూస్థాన్ టైమ్స్ బిర్లాలది. టైమ్స్ ఆఫ్ ఇండియా జైన్స్ చేతుల్లోకి వెళ్లింది. ఎంఆర్ఎఫ్ కంపెనీ మళయాళ మనోరమ, ది వీక్ మ్యాగజైన్ నడుపుతున్నాయి. దేశంలోని బడా పెట్టుబడిదారులంతా ఏదో ఒక రూపంలో పత్రికల్లో పెట్టుబడులు పెట్టి వాటిని శాసిస్తూనే ఉన్నారు. అలాగే మన రాష్ట్రంలోగాని, ఇతర రాష్ట్రాల్లోని భాషా పత్రికలు నడుపుతున్నది స్థానిక పెట్టుబడి దారులేనన్నది మనకందరికీ తెలిసిన విషయమే. మన రాష్ట్రంలో ఈనాడు, వార్త తదితర ప్రధాన పత్రికలన్నీ పెట్టుబడిదారులే నడుపుతున్నారు. ఇక్కడితో అయిపోలేదు. ఈ పెట్టుబడి దారులకు మళ్లీ వివిధ వ్యాపారాలతోనూ, స్టాక్ మార్కెట్‌లో వివిధ రకాల స్టాక్‌లతోనూ సంబంధాలుంటాయి కనుక ఈ పత్రికలు కేవలం వార్తలివ్వడానికే కాకుండా ఆయా వ్యాపార ప్రయోజనాలకనుగుణంగా ప్రజల అభిప్రాయాలను మలచడానికి ప్రయత్నిస్తాయి. ఉదాహరణకు, ఈనాడు పత్రికాధిపతి అయిన రామోజీరావుకు ప్రియాఫుడ్స్, డాల్ఫిన్ హోటల్స్, మార్గదర్శి, ఈ టీవీ, రామోజీ ఫిలిమ్ సిటీ, ఉషాకిరణ్ మూవీస్, కళాంజలి వస్త్రవ్యాపారాలతో సంబంధాలున్నాయి. వార్త యజమాని సంఘికూడా పెద్ద పారిశ్రామిక సామ్రాజ్యాధిపతి. తమ వ్యాపార ప్రయోజనాలకోసం ఈ పత్రికాధిపతులు రాజకీయపార్టీలను ఉపయోగించుకోవడం ఈ క్రమంలో తమ పత్రికలను ఏదో

ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మార్చడం చూస్తూనే ఉన్నాం. జాతీయ స్థాయిలోనూ మన రాష్ట్రంలో కూడా ఈ క్రమం ఎన్నటికన్నా ఎక్కువగా ఇప్పుడు మనకు కనిపిస్తుంది. నిన్నటివరకు రాష్ట్రంలోనే తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ వచ్చిన రామోజీరావు ఒక ప్రాంతీయ పార్టీకి మద్దతుగా తన పత్రికను నిలిపారు. ఇప్పుడు ఆయన వ్యాపారాలు దేశ వ్యాపితం అవుతుండడంతో దేశ రాజకీయాల్లో ఒక పక్షం - బిజెపి పక్షం వహించడం ఆరంభించారు.

స్వాతంత్ర్యానంతరం మన పత్రికలు గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లడంతోనే పత్రికా రంగంలో పెను మార్పులు వచ్చాయి. వాటిలో మొదటిది సాంకేతిక పరమైన మార్పులు, రెండవది పత్రికా నిర్వహణలో వచ్చిన మార్పులు. సాంకేతికాభివృద్ధి పత్రిక స్వరూప స్వభావాలనే మార్చివేసింది. ఒకప్పుడు పోతపోసిన, మార్చడానికి అనువుగాని అక్షరాల స్థానంలో ఇప్పుడు కంప్యూటర్లలో ఏ డిజైన్లనైనా క్షణాల్లో తయారుచేయగల అక్షరాలు వచ్చాయి. వార్తలను, ఫోటోలను క్షణాల్లో ఎంతదూరానికైనా పంపగల సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందింది. కంప్యూటర్లు, ఆఫ్‌సెట్ యంత్రాలు ముద్రణా నాణ్యతను వేలరెట్లు పెంచింది. బ్లాక్ అండ్ వైట్ స్థానంలో కలర్ పేజీలు వచ్చాయి. ఎనిమిది, పన్నెండు పేజీల పత్రికలు కాస్తా ఇప్పుడు డజన్లకొద్ది మైన్ పేజీలు, అనుబంధనంగా టాబ్లాయిడ్‌లతో అలరిస్తున్నాయి. పత్రికల్లో సాంకేతిక విలువలతోబాటే ప్రింటింగ్ కేంద్రాలు, విలేకరుల సంఖ్య, సర్క్యులేషన్ కూడా విపరీతంగా పెరిగింది. ఎలక్ట్రానిక్ మీడియా విస్తరణ వల్ల పత్రికలు దెబ్బతింటాయన్నది కేవలం భ్రమ మాత్రమేనని తేల్చి వేస్తూ పత్రికా రంగం నేడు మరింత విస్తరించింది. అయితే ఎలక్ట్రానిక్ మీడియా పోటీని తట్టుకునేందుకు పత్రికల రూపురేఖలో అనేక మార్పులు వచ్చాయి. కేవలం వార్తలు ప్రచురించే స్థానంలో వార్తా కథనాల సంఖ్య పెరిగింది. వార్తపత్రికలన్నీ సగం వార్తాపత్రికలు, సగం మ్యాగజైన్లుగా మారుతున్నాయి. సరికొత్తగా రంగ ప్రవేశం చేసిన ఇంటర్నెట్ కూడా పత్రికారంగాన్ని దెబ్బతీయకపోగా వాటికి సహాయకారిగా మారింది. తెలుగులోనూ, ఇతర భాషల్లోనూ దాదాపు అన్ని పత్రికలూ తమకు అనుబంధంగా వెబ్ ఎడిషన్లు నడపుతున్నాయి.

పత్రికల్లో వచ్చిన ఈ సాంకేతిక మార్పులతోబాటు పత్రికా నిర్వహణలో కూడా ఈ కాలంలో పెనుమార్పులు వచ్చాయి. ఒకప్పుడు పత్రికను స్థాపించే వ్యక్తి దాన్ని తన రాజకీయ భావాల ప్రచారానికి, ఉద్యమవిస్తరణ లక్ష్యం కోసం అంకితభావంతో నడిపేవాడు. పత్రికాధిపతి, సంపాదకులు అందరి లక్ష్యం ఒకటిగా ఉండేది. కాని తరువాతి కాలంలో పత్రికలు వ్యాపార సాధనాలుగా మారిన తరువాత సంపాదకుని పాత్ర, అతని అభిప్రాయాలకు విలువ తగ్గుతూ వచ్చాయి. వ్యాపార ప్రకటనలకు ప్రాధాన్యత పెరిగింది. అడ్వర్టయిజ్‌మెంట్లకు ప్రాధాన్యత పెరగడమే కాదు చివరికి అడ్వర్టయిజ్ మెంట్లకోసమే పత్రికలు నడిపే స్థితి వచ్చింది. 1980వ దశకం రెండవ అర్థభాగంనుండి ముఖ్యంగా మన దేశ పాలక వర్గాలు నూతన ఆర్థిక విధానాలను నెత్తికెత్తుకున్నాక పత్రికల ధోరణిలో కూడా స్పష్టమైన మార్పు వచ్చింది. పాలకులు సామ్రాజ్యవాదానికి దాసోహమంటుంటేనో, లేక సరళీకరణ పేరుతో ప్రభుత్వాలు సామాజిక బాధ్యతలనుండి తప్పుకుంటుంటేనో, లేక ప్రజల్లో ప్రభుత్వ విధానాలపై చెలరేగిన వ్యతిరేకతను పాలకవర్గాలు మతోన్మాదంవైపు మళ్లిస్తేనో పత్రికలు విమర్శనారహితంగా వాటికి మద్దతివ్వడం ఈకాలంలో పెరిగింది. గతంలోకూడా పత్రికలు తమ వర్గప్రయోజనాల రీత్యా పాలక వర్గానికి కొమ్ముకాసేవి. కాని అదేసమయంలో అవి సామాజికన్యాయం, లౌకికతత్వం, అవినీతి వంటి విషయాల్లో ప్రతిపక్ష పాత్రపోషిస్తూ ప్రభుత్వాన్ని నిలదీసేవి. కాని నూతన ఆర్థిక విధానాలు ప్రవేశించాక పత్రికల్లో ఈ ధోరణి అడుగంటుతోంది. మతోన్మాదాన్ని, మతతత్వ శక్తులను బాహాటంగా అంటకాగడం, కార్మికవర్గంపైనా, వారిహక్కులపైనా పాలకులుచేసే దాడులకు పూర్తిగా మద్దతుతెలపడం, ప్రభుత్వ నిరంకుశత్వానికి వంతపాడడడం, ప్రజాందోళనలు, సమ్మెలు వంటి వాటిని బహిరంగంగానే వ్యతిరేకిస్తూ క్యాంపెయిన్లు నిర్వహించడం- ఇవన్నీకూడా మన పత్రికల తిరోగమన ధోరణిలో పడిన వైనాన్ని తెలుపుతున్నాయి.

అయితే విస్తరించిన పత్రికారంగం నిర్వహిస్తున్న సానుకూల పాత్ర అసలు లేదనికాదు. నేడుకూడా పత్రికలు సమాజంలో అనేక విషయాల్లో వాచ్‌డాగ్ పాత్రను పోషిస్తూనే ఉన్నాయి. కరువుకాటకాల్లో ప్రజలు పడేబాధలు వెలికితీసి ప్రపంచానికి చాటడంలోగాని, అవినీతి, అక్రమాలు వెలికి తీయడంలోగాని, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించే సమయాల్లో ప్రజల అవస్థలవైపు ప్రభుత్వాల దృష్టిని



నిరంతర స్ఫూర్తిప్రదాత ఎంహెచ్

- వి.కృష్ణయ్య
ప్రజాశక్తి సాహితీ సంస్థ చైర్మన్

అసాధారణ రాజకీయ సంపాదకుడు, ఉద్యమకారుడు మోటూరు హనుమంతరావు పదవ వర్ధంతి నేడు. వ్యాపార ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా, తమ భావాలే ప్రజల భావాలుగా చెలామణి గావించేందుకు పాలకవర్గాలు సదా ప్రయత్నిస్తుంటాయి. వారి తరపున కార్పొరేట్ మీడియా నేడు ఈ పనిని ఎంతో నైపుణ్యంతో చేస్తున్నది. ఏది నిజమో ఏది అబద్ధమో తేల్చుకోలేనంతగా ప్రజలను గందరగోళ పరుస్తోంది. ఇలాంటి సమయంలో ఈ ముప్పేట దాడి నుంచి కాపాడగల సంకల్పం ప్రత్యామ్నాయ మీడియాకు మాత్రమే వుంటుంది. ప్రజానుకూల మీడియా శక్తి, విస్తృతి పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. గొంతులేని వర్గాల వాణి వినిపిస్తూ సామాజిక దృక్పథం, వృత్తి నైపుణ్యం, ఆధునికతలను కలబోసుకుంటూ తెలుగులో ప్రధాన ప్రత్యామ్నాయ మీడియాగా నేడు ప్రజాశక్తి ఎదుగుతున్నదంటే అది సుందరయ్య, ఎంహెచ్ లాంటి ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే. ఆ మహనీయుల స్ఫూర్తి, ప్రజల సహకారంతో ప్రజాశక్తి వార పత్రిక స్థాయి నుంచి ఒక సమగ్ర వార్తాపత్రికగా, అభ్యుదయ, ప్రజా ఉద్యమాలకు వేదికగా, ప్రత్యామ్నాయ భావాలకు ప్రతీకగా నిలిచేందుకు నిరంతరం పాటుపడుతున్నది. కార్పొరేట్ మీడియా ప్రజాతంత్ర స్ఫూర్తిని దెబ్బతీస్తున్న తరుణంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నికరంగా నిలబడుతున్నది ప్రజాశక్తి. ప్రపంచీకరణ యుగంలో సామ్రాజ్యవాదం సరికొత్త రూపాల్లో జరుపుతున్న దాడులను పసిగట్టి దాని వెనకనున్న గుట్టును రట్టు చేసే పని కార్పొరేట్ మీడియా చేయదు. ఎందుకంటే అందులో దానికీ ప్రయోజనాలున్నాయి. కాబట్టి ఈ పని ప్రజాశక్తి లాంటి పత్రికలే చేస్తాయి. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో చోటుచేసుకునే పరిణామాలను వర్గ దృక్పథంతో విశ్లేషించడంలో ప్రజాశక్తికి ఒక ప్రత్యేకత వుంది. కార్మికుల సమ్మె హక్కును కాలరాస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు దానికి వ్యతిరేకంగా సంపాదకీయాలు, వ్యాసాలు రాయడమే గాక ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది ప్రజాశక్తి. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు సమ్మెకు దిగినప్పుడు వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా వ్యాసాలు, వార్తా కథనాలు అందించింది. సాహిత్యం, విద్య, వాణిజ్య రంగాల్లో వస్తున్న ధోరణులను విశ్లేషిస్తూ ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుంచేందుకు ప్రయత్నించింది. సామ్రాజ్యవాదుల దుర్మార్గాలను, దళితులు, మైనార్టీలపై పెత్తందార్ల దౌర్జన్యాలను ఎంహెచ్ తన రచనల ద్వారా నిరంతరం చీల్చి చెండాడేవారు. నిజాయితీగా ప్రజల ప్రయోజనాల కోసం నిలిచి పోరాడే సిపిఎం అన్నా, వామపక్షాలన్నా పాలకవర్గాలకు ఎప్పుడూ కంటగింపే. ఏమాత్రం అవకాశం దొరికినా కార్పొరేట్ మీడియా అబద్ధాలకు, అవాకులు చెవాకులకు తలపడుతుంది. తాజాగా బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కార్పొరేట్ మీడియా సిపిఎంపై ఎలా విషం కక్కుతున్నదీ చూశాం. అంతకుముందు సింగూరు, నందిగ్రామ్, లాల్‌గఢ్‌లలో మావోయిస్టులు -తృణమూల్ కలిసి మార్క్సిస్టు పార్టీ శ్రేణులపై రాక్షసంగా దాడులు చేస్తే మావోయిస్టులను అసలైన విప్లవకారులుగాను, మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను అరాచకవాదులుగాను ఈ కార్పొరేట్ మీడియా ఎలా చిత్రించిందీ చూశాము. భూస్వాములకు, కార్పొరేట్ కంపెనీలకు ప్రతినిధి అయిన మమతా బెనర్జీని అసలుసిసలైన విప్లవకారిణిగా మీడియా చిత్రించడం చూస్తే ప్రమాదకరమైన ధోరణులతో వాస్తవాలను ఎంత వక్రీకరిస్తున్నారో అర్థమౌతుంది.



ఇటువంటి దుష్ప్రచారాలను ఆనాడు ఎం హెచ్ తన శక్తివంతమైన సంపాదకీయాలు, తీరు తెన్నులు, ఉలుకులు - పలుకులు, చెణుకులు వంటి శీర్షికల ద్వారా చీల్చి చెండాడారు. మార్కెట్ శక్తులు, విదేశీ సంస్థలు ఈనాడు ప్రత్యక్షంగా మీడియాలోకి ప్రవేశించి ప్రజాస్వామిక విలువలపైన, అభ్యుదయ భావాలపైన దాడి ముమ్మరం చేశాయి. దీనికి తగినట్లుగా ప్రత్యామ్నాయ మీడియా పదునుతేలాలి. అన్ని విధాలుగా ఆధునీకరణను అందుకోవాలి. ప్రజాశక్తి నేడు 9 ఎడిషన్లు, 500 కంప్యూటర్లు, 80 పిసి సెంటర్లు, దాదాపు 3 వేల మంది దాకా సబ్ ఎడిటర్లు, విలేకరులు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్, సర్క్యులేషన్, ప్రింటింగ్ ఉద్యోగులు, రిటైనర్లతో విస్తరించింది. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడు ప్రజాశక్తి అగ్రగామిగా వుంటుంది. ఇందుకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారు ఎంహెచ్.పత్రికా రంగంలోనే కాదు, రాజకీయ రంగంలోనూ ఎంహెచ్ కృషి అసామాన్యమైనది. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఆయన ఒక ప్రముఖ భూమిక పోషించారు. కమ్యూనిస్టు సిద్ధాంతానికి తప్పుడు అన్వయాన్ని ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేవారు కాదు. అతివాద, మితవాదాలపై ఎలాంటి వెరపు లేకుండా పోరాడారు. కమ్యూనిస్టు సైద్ధాంతిక స్వచ్ఛతకు ఆయన ఎప్పుడూ పెద్ద పీట వేశారు. పార్టీ నాయకుడిగానూ, పాత్రికేయుడిగానూ, పార్లమెంటేరియన్‌గానూ ఏకకాలంలో పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన సవ్యసాచి ఎంహెచ్. పత్రికకు ఎడిటర్‌గా వుంటూనే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా బహుముఖ బాధ్యతలను నిర్వహించారు. సాహిత్యోద్యమంలో పెడ ధోరణులను సకాలంలో గట్టిగా ఖండించి మార్గ నిర్దేశం చేశారు. ఎంత బాగా రాయగలరో అంత బాగా మాట్లాడగలరు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతుంటే సభికులు ఉత్తేజభరితులయ్యేవారు. పార్టీ కార్యకర్తలందరికీ ఆయనంటే ఎనలేని ప్రేమాభిమానాలుండేవి. చివరిదాకా నిలిచిన అవిశ్రాంత యోధుడు. ఆయన మనకు నిరంతర స్ఫూర్తి ప్రదాత.

నేటి పత్రికలు ఎవరి పుత్రికలు?

మరలించడంలోగాని పత్రికలు చాలా సానుకూల పాత్ర నిర్వహిస్తూన్నాయి. అలాగే దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కూడా పత్రికలు గతంలో మాదిరిగానే తమ పాత్రను సమర్థంగా నిర్వహిస్తున్నాయి.

అయితే వర్గప్రయోజనాల దగ్గరికి వచ్చేసరికి మాత్రం బూర్జువా పత్రికలన్నిటిదీ ఒకటే బాట. కార్మిక వర్గ వ్యతిరేక బాట. కొన్ని పత్రికలు బాహాటంగా కార్మికవర్గానికి వ్యతిరేకంగా వార్తలు వ్యాసాలు రాస్తే, మరికొన్ని పత్రికలు కార్మికపోరాటాలకు మద్దతిస్తున్నట్లు నటిస్తూనే వాటిని పక్కదోవపట్టించేందుకు ప్రయత్నిస్తాయి. కార్మికులు, ఉద్యోగుల హక్కులు పోరాటాల విషయంలో ఈనాడు ప్రతిక వైఖరి మొదటి ధోరణికి నిదర్శనం కాగా పోరాటాలకు మద్దతిస్తూనే వాటిని విచ్ఛిన్న వాదంవైపుకు, వేర్పాటువాదంవైపుకు మళ్లించే వార్త వంటి పత్రికల వైఖరి రెండో ధోరణికి నిదర్శనం. ఈ తరతమ బేధాలు ఎన్నిఉన్నా బూర్జువా పత్రికన్నీ నేడు పాటించే కొన్ని సాధారణ సూత్రాలు ఉన్నాయి. అవి: పాలకవర్గ విధానాలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తాళం వేయడం - కమ్యూనిస్టుల పట్ల, శ్రామిక వర్గ విధానాలపట్ల ప్రజల్లో గందరగోళం సృష్టించడం, వ్యతిరేకత పెంచడం (అవసరమైతే ఈ విషయంలో విపరీతమైన కట్టుకథలు వ్యాపింప జేయడానికి అవి వెనుకాడవు)- వ్యాపార విలువలను ప్రచారం చేయడం, లాభాల కోసం సంచలన ధోరణులకు, చవకబారు వార్తలకు శృతిమించి ప్రచారం ఇవ్వడం- వార్తలు, వ్యాఖ్యలను వ్యక్తిగత అంశాలతో ముంచెత్తి వ్యవస్థ మూల సూత్రాలను ప్రజలు గ్రహించకుండా చేయడం. అందుకే 'నేటి పత్రికలు పెట్టుబడికి కట్టుకథకు పుట్టిన విషపుత్రికలు' అని ఒక కవి వర్ణించాడు.

ప్రజాశక్తి వంటి పత్రికలు ఈ బూర్జువా వర్గ ధోరణులకు భిన్నంగా ప్రజా పక్షాన వార్తలు, వ్యాఖ్యలు ఇస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజం కోసం కృషిచేస్తున్నా వాటి కృషి సరిపోవడం లేదు. దీనికి ఇతర కారణాలు అనేకం ఉన్నా ఆర్థిక వనరుల రీత్యా అవి బూర్జువా వర్గంతో సరితూగలేకపోవడం ఒక ప్రధాన కారణం. అలా అని నేటి పరిస్థితుల్లో రంగాన్ని పూర్తిగా బూర్జువా పత్రికలకు విడిచి పెడితే వాటి ప్రయోజనాలకోసం అవి సామాన్యప్రజానీకంలోకి తిరోగమన ధోరణులను ఎక్కిస్తాయి. ఇది మన దేశానికి, సమాజానికి తీరని హాని చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే మన పత్రికారంగాన్ని ప్రత్యామ్నాయ మార్గానికి మరల్చాలంటే ప్రజా పక్షాన వార్తలను, విశ్లేషణలు ఇచ్చి ప్రజాందోళనలకు బాసటగా నిలిచే పత్రికలను అభివృద్ధిచేయాల్సిన అవసరం నేడెంతైనా ఉంది.

ప్రజాశక్తి కృషీవలుడు



అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పయ్యవ వసంతంలోకి త్వరలో అడుగిడుతున్నదంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణా జిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేసి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.


మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పయ్యవ వసంతంలోకి త్వరలో అడుగిడుతున్నదంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ■

కృష్ణాడెల్టా స్థిరీకరణకు 'పులిచింతల'



- వల్లభనేని సురేష్

రూ.1566 కోట్లతో నిర్మాణం



కృష్ణాడెల్టా స్థిరీకరణ కోసం చేపట్టిన పులిచింతల త్వరలోనే పూర్తికానుంది. ఇది పూర్తయి నీటిని నిల్వచేస్తే కృష్ణాడెల్టాకు సాగునీటి సమస్య చాలా వరకూ పరిష్కారమవుతుంది. ఈ ప్రాజెక్టు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైనా చాలా వరకూ పనులు పూర్తి చేసుకుంది. కొన్ని గేట్లనూ బిగించారు. ఇది పూర్తయితే పశ్చిమగోదావరి జిల్లాలో 58 వేల ఎకరాలు కృష్ణాలో 6.77 లక్షల ఎకరాలు, గుంటూరులో 4.99 లక్షల ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 72 వేల ఎకరాలు మొత్తం 13.08 లక్షల ఎకరాలు స్థిరీకరించబడుతుంది. రూ.681 కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతానికి రూ.1566 కోట్లకు చేరింది. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శంకుస్థాపన చేసినా 2004లో దాన్ని కాంగ్రెస్ నాయకులు కూల్చివేసి అదేస్థానంలో మరోసారి శంకుస్థాపన చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ తొమ్మిదో తేదీన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీనివాసా కనస్ట్రక్షన్‌కు అగ్రిమెంటు ఇచ్చారు. 17-11-2004న పులిచింతల నిర్మాణానికి పర్యావరణ అనుమతి లేదని రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. దీంతో 22-11-2004న ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపేశారు. విచారణ అనంతరం 2005 జూన్ తొమ్మిదోతేదీన పర్యావరణ అనుమతి వచ్చింది. 2005 జూన్ 12వ తేదీన పనులు మొదలుపెట్టారు. అప్పటి నుండి పనులు జరుగుతూనే ఉన్నాయి. ఒప్పందం ప్రకారం 2008 మే నాటికి పనులు పూర్తిచేసి ప్రాజెక్టులో నీరు నిల్వ చేయాలి. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సరైన సమయంలో పనులు చేయకపోవడం, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వంటి కారణాలతో నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. 2008 నుండి ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణ గడువును ఎనిమిదిసార్లు పొడిగించారు. గుత్తేదారు పనిచేయడం లేదని అధికారులు, బిల్లులు చెల్లించడం లేదని గుత్తేదార్లు ఇలా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. ఈ విమర్శలతోనే ప్రాజెక్టు నిర్మాణం 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2013 జూన్ నెలాఖరుకు గేట్లు బిగించి మూడు టిఎంసిల నీటిని నిల్వ చేస్తామని అధికారులు ప్రకటించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇప్పటి వరకూ ప్రాజెక్టుకు విద్యుత్ కనెక్షన్ లేదు. కొన్ని గేట్లు బిగించేందుకు సిద్ధం చేశారు. అయితే బిగించలేదు. వాటిని ఆపరేట్ చేసేందుకు విద్యుత్ అవసరం ఉంది. విద్యుత్ లేకపోవడం వల్ల తాము బిగించలేకపోతున్నామని గుత్తేదారు చెబుతున్నారు. తాత్కాలికంగా ఐదారుగేట్లు ప్రాజెక్టుకు పెట్టి వదిలేశారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకూ రూ.1281 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా రూ.1286.90 కోట్లు ఖర్చు చేశారు. మరో రూ.280.80 కోట్లు అవసరం ఉంది. ఇదే ప్రాజెక్టులో ఎపి జెన్‌కో ఆధ్వర్యాన 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్ర నిర్మాణమూ జరుగుతోంది.

ఆరుసార్లు పొడిగింపు - రూ.716 కోట్లు పెంపు

సుదీర్ఘకాలం పనుల పొడిగింపుతో అంచనాలు రెట్టింపయ్యాయి. కాలం పొడిగిస్తున్న కొద్దీ ప్రాజెక్టు విలువను పెంచడం, ధరలు పెరిగాయనే పేరుతో గుత్తేదారు డిఎబిని ఆశ్రయించడం వల్ల లాభపడ్డారు. పైగా గేట్ల సంఖ్యను 33 నుండి 24కు తగ్గించారు. ఈపిసి ప్రాజెక్టుల్లో నిబంధన 22(డి) ప్రకారం నిర్మాణ విషయాల్లోనూ, ప్రాజెక్టు ప్రణాళికలోనూ ఎటువంటి మార్పులూ చేయకూడదు. అయితే గుత్తేదారు ఒప్పందం చేసుకున్న సమయంలో ఉన్న ... **మిగతా 13లో**

నిబంధనలు, ప్రణాళికలను పూర్తిగా మార్చివేశారు. దీనికి ప్రభుత్వమూ సహకరించింది. తొలుత 57,700 క్యూమెక్స్(20.37 లక్షల క్యూసెక్కుల) నీటిని దిగువకు పంపించే విధంగా గేట్లకు రూపకల్పన చేసి అనంతరం తొమ్మిదిగేట్లను తగ్గించారు. అయినా అంతే మొత్తం నీటిని దిగువకు పంపే విధంగా ప్రణాళికలు వేశారు. ఇందులోనే అవినీతి పెద్దఎత్తున చోటు చేసుకుంది. తొలుత చేసుకున్న ఒప్పందానికి పూర్తి విరుద్ధంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. గుత్తేదారుకు ఎలా ఇష్టం అనుకుంటే అలాంటి మార్పులు చేశారు. అగ్రిమెంటునే మార్చేశారు. అగ్రిమెంటు క్లాజు 5.1లో రిజర్వాయరు పూర్తి నీటిమట్టం 52 మీటర్లుగా పేర్కొన్నారు. దాన్ని 46.24 మీటర్లకు తగ్గించారు. దీనిపై ప్రభుత్వం కేంద్ర జలసంఘానికి నివేదిక పంపగా దాన్ని 47.62 మీటర్లుగా నిర్ణయిస్తూ నివేదికిచ్చారు. దీన్ని పరిశీలించిన ఎక్స్‌పర్ట్ కమిటీ రిజర్వాయరు పూర్తి నీటిమట్టం 49.13 మీటర్లు ఉండేట్లుగా నిర్ణయించి 2.87 మీటర్ల ఎత్తును తగ్గించింది. పనులు తగ్గించినా అంచనాలు మాత్రం అలాగే ఉంచారు. ప్రాజెక్టు సివిల్ వర్కు(కాంక్రీటు పనులు)కు రూ.268.87 కోట్లకు ఒప్పందం చేసుకోగా దాన్ని రూ.370.81 కోట్లకు పెంచారు. అంటే సివిల్ వర్కులోనే రూ.102 కోట్లు పెరిగింది. దీనికితోడు డిస్ప్యూట్ అడ్జుడికేషన్ బోర్డు(డిఎబి) ద్వారా రూ.6 కోట్లు అదనంగా చెల్లించారు. వస్తువుల కొనుగోలు ఖర్చు పెరుగుదలకు మరో రూ.114 కోట్లు ఇలా అంతకంతకూ ఖర్చును పెంచుకుంటూ పోయారు. కాలాన్ని పొడిగించడం కూడా గుత్తేదారుకు కలిసొచ్చిన వరంగా మారింది. 2004లో పర్యావరణ అనుమతి తీసుకోకుండా పనులు మొదలుపెట్టడంతో హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. సంవత్సరకాలం పనులు నిలిచిపోయాయి. ఈ కాలానికి తాను

స్వాతంత్ర్య ఉద్యమం, తరువాత

ప్రజాశక్తి ఉజ్వల పాత్ర

- వి.ఆర్. బొమ్మారెడ్డి

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు- పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి. 1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది. 1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజ రాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు

కృష్ణాడెల్టా స్థిరీకరణకు 'పులిచింతల'

యంత్ర పరికరాలు ఏర్పాటు చేసినందుకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ గుత్తేదారు డిఎబిని ఆశ్రయించారు. దీనికి ప్రభుత్వం రూ.2 కోట్లు అదనంగా చెల్లించింది. అదే సమయంలో నిర్వాసి తులు కొద్దిమంది తన యంత్రాలు ధ్వంసం చేశారని పేర్కొంటూ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీనిపై ఎటువంటి విచారణా చేయకుండానే ప్రభుత్వం మరో కోటి రూపాయలు చెల్లించింది.

రూ.1566 కోట్లకు చేరిన వ్యయం

ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని 2004లో గుత్తేదారుకు అప్పటించిన సమయంలో ప్రాజెక్టుకు నిర్మాణానికి, ఆర్అండ్ఆర్(రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్)కు కలిపి సుమారు రూ.568 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఇందులో హెడ్‌వర్క్సుకు మాత్రం రూ.268 కోట్లు అవుతుందని అంచనాలు వేశారు. 2005లో పనులు మొదలుపెట్టారు. ఇప్పటి వరకూ ధరల పెరుగుదల, అదనపు పరికరాలు, డిస్ప్యూట్ అడ్జుడికేషన్ బోర్డు పెంపుదల మొత్తాన్ని రూ.390 కోట్లకు చేర్చారు. దీనిలో ఇప్పటి వరకూ రూ.443.78 కోట్లు ఖర్చయింది. మరో రూ.64.15 కోట్లు అవసరం ఉంటుంది. స్థల సేకరణ, ఆర్అండ్ ఆర్‌కు తొలుత 300 కోట్లు కేటాయించారు. 2009లో దీన్ని రూ.628 కోట్లకు పెంచారు. వీటిల్లో రూ.571 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.128.14 కోట్లు కావాల్సిఅవసరం ఉంది. మొత్తంగా చిన్నాచితక పనులన్నీ కలిపి రూ.1566 కోట్లకు ప్రాజెక్టు వ్యయం చేరింది.

ఇప్పటికి ఎనిమిదిసార్లు పొడిగింపు

ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకూ పూర్తిచేయాల్సిన గడువును ఎనిమిది సార్లు పొడిగించారు. 2004 అక్టోబర్లో పనులు మొదలు పట్టగా 2008 మే నాటికి పనులు పూర్తి చేయాలి. అప్పటికి పనులు పూర్తికాకపోవడంతో డిసెంబర్ వరకూ పొగించారు. వరదలవల్ల పనులు జరగడం లేదని, కాపర్‌డ్యాం కొట్టుకుపోయిందని, గడువును 2010 జూన్ వరకూ పొడిగించుకున్నారు. అప్పటికీ పనులు కాకపోవడంతో 2011 జూన్‌కు, మరలా 2012 మార్చి వరకూ పొడిగించారు. అక్కడ నుండి 2012 డిసెంబర్‌కు మార్చారు. అది పూర్తికాక పోవడంతో 2013 జూన్ నాటికి పూర్తిచేస్తా మని చెప్పారు. ప్రస్తుతం మరోసారి గడువు పొడిగించారు.

36 మంది ఎస్ఇలు మారారు

ప్రాజెక్టు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకూ పులిచింతలకు 36 మంది ఎస్ఇలు మారారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టుకూ ఇంతమంది ఎస్ఇలు మారలేదు. వచ్చిన ఎస్ఇకి ప్రాజెక్టుపై అవగాహన లేకపోవడం, అవగాహన తెచ్చుకునే సమయానికి రిటైరవడమో, బదిలీ అవడమో జరడంతో మొత్తంగా ఎవరికీ పూర్తిస్థాయి అవగాహన లేదు. ప్రాజెక్టులో చేపడుతున్న హైడల్ ప్రాజెక్టు గురించి ప్రశ్నించగా ప్రస్తుత ఎస్ఇ సరైన వివరాలు ఇవ్వలేకపోయారు. అధికారులకు సరైన అవగాహన లేకపోడాన్ని గుత్తేదారు పూర్తిగా సద్వినియోగపరుచుకుని అనుకున్న విధంగా డిజైన్లు మార్పు చేయించుకుని లబ్ది పొందారు.

బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదు ర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపో జిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వ రరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. పత్రి కల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సా హపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు. 25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్ట్‌లు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే.. సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొదటిసారిగా ప్రచురిం పబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజ యవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొ న్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి తర్వాత విజయవాడ నుండి వెలువడింది. నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతోపాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలో అంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది. 1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22న ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివే యబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబ డ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాత వాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్యనాయకులంతా బహిరంగంగా రావటం తో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రా ష్ట్రాన్నే గాక విశాలాంధ్రనూ సాధించాలనే లక్ష్య ంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు. 1952జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక


జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి దినపత్రికగా నడుస్తున్నది. విజయవాడ నడిబొడ్డున గల తన విలువైన స్థలాన్ని కాట్రగడ్డ శ్రీనివాసరావుగారు తాను అమితంగా అభిమానించే సుందర య్యగారి జన్మదిన కానుకగా ప్రజాశక్తి కార్యాలయ భవన నిర్మాణానికి బహూకరించారు.

ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న దృష్ట్యా వివిధ ప్రాంతాలకు తాజా వార్తలతో సంచికను అందించేందుకు వీలుగా హైదరాబాద్ ఎడిషన్ 1994లోను, విశాఖపట్నం ఎడిషన్ 1997లోనూ, ఆ తర్వాత తిరుపతి ఎడిషన్2001 లోనూ, ఖమ్మం, కర్నూలు ఎడిషన్లను 2003లోను, గోదావరి ఎడిషన్ రాజమండ్రిలో 2005లో ప్రారంభమైంది. త్వరలోనే ఉత్తర తెలంగాణా ప్రాంతానికి కరీంనగర్‌లో ఎనిమిదవ ఎడిషన్ ప్రారంభం కానుంది. పత్రికల నిర్వహణకు ఆయన చేసిన అపారమైన కృషికి చిహ్నంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో నిర్మించతలపెట్టిన ప్రజాశక్తి భవనానికి ఆయన పేరుతో 2005 మార్చిలో శంకుస్థాపన జరిగింది.తొలి ప్రజాశక్తి దినపత్రిక అనంతరం తిరిగి దినపత్రికగా 1981 ఆగస్టులో పునఃప్రారంభించి పాతికేండ్లు గడిచిన సందర్భంగా పత్రిక రజతోత్సవాన్ని ఈ ఏడాది ఆగస్టునుండి ఏడాది పాటు జరుపుకుంటోంది. ■


కామ్రేడ్ లావు బాలగంగాధర్


కామ్రేడ్ కొరటాల సత్యన్నారాయణ


కామ్రేడ్ మాకినేని బసవపున్నయ్య


కామ్రేడ్ మోటూరు హనుమంతరావు


కామ్రేడ్ ఆమంచి నరసింహారావు


కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి


కామ్రేడ్ పరుచూరి నాగేశ్వరరావు

పోరాడే జెండాలో తారలు - ఉద్యమాల పోరాట వీరులు

భూమికోసం భుక్తి కోసం వెట్టినుండి విముక్తి కోసం సాగిన పోరాటమే చారిత్రాత్మక తెలంగాణా సాయుధ పోరాటం. లక్షలాది ఎకరాల భూమిని చరబట్టి, శ్రామికుల నెత్తురును తాగుతూ బ్రతుకుతున్న రక్తపింజరుల లాంటి దొరలపై బాంచన్‌లందరూ తెగబడి, తిరగబడి తరిమి, తరిమి కొట్టిన మహోత్తర సంఘటనే తెలంగాణా సాయుధ పోరాటం. కష్ట జీవుల పొలం పుట్రా, ఇళ్లూ వాకిలీ, మానం అభిమానం తమ జన్మ హక్కని తరాల తరబడి బరితెగించి దోచుకున్న మథాంధులు, కామాంధులు, బడుగులు ఎర్ర జండా పట్టి కర్రనెత్తి తరిమి కొడితే సందులు గొందులు పట్టి పారిపోయిన కమనీయ దృశ్యమాలిక తెలంగాణా సాయుధ పోరాటం. తెలంగాణాలో సాగిన విముక్తి పోరాటంలో భాగస్వాములు కావాలన్న తపనతో కోస్తా రాయలసీమలకు చెందిన వందలాది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను తృణప్రాయంగా ఉద్యమానికి వార పోశారు. డెన్‌లను నిర్వహించిన వారు కొందరు, దళాలకు ఆశ్రయమిచ్చి కాపాడిన వారు ఇంకొందరు, ఆయుధాలు చేపట్టి యుద్ధానికి ఉరికినవారు మరి కొందరు. ఒక్క మన జిల్లాలోనే వందలాది కమ్యూనిస్టులు సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగా పాల్గొన్నారు. అనేక మంది యోధులు ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అనేక మంది జైళ్ల పాలయ్యారు. లాఠీలకు వెరవలేదు. తూటాలకు బెదరలేదు. పోలీసులు తమను నెత్తురు ముద్దగా మార్చినా పెదవి విప్పలేదు. వందల మంది ఇళ్లు, వాకిళ్లు వదిలేసి రహస్య జీవితం గడిపారు. గుండెనెత్తురులు తర్పణ చేస్తూ తారతమ్యాలు లేని నవయుగం కోసం సాగిన ఈ ప్రస్థానంలో నేల కొరిగి, నింగికెగిసిన అరుణ తారల పరిచయ చిత్ర మాలిక మార్క్సిస్టు అభిమానుల కోసం.

కార్పొరేట్ కోరల్లో ప్రజారోగ్యం


డాక్టర్ ఎస్. సురేష్,
కన్వీనర్,
జన విజ్ఞాన వేదిక ఆరోగ్య విభాగం,
9392605395.

సోవియట్ రష్యా ఇతర తూర్పు యూరప్ దేశాలలో సోషలిస్ట్ పతాకం రెపరెపలాడుతున్న కాలమది... సోషలిస్ట్ ఉద్యమాల స్ఫూర్తితో ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమాలు ఎన్నో వలస దేశాలకు స్వేచ్ఛా వాయువులు ఊదిన కాలమది... భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజలు సోషలిస్ట్ ఉద్యమాల వైపు ఆకర్షితులు కాకుండా, పెట్టుబడిదారి విధానాన్ని ప్రతిఘటించకుండా ఉండేందుకు ఆయా దేశాల పాలకులు " సంక్షేమ రాజ్య " జపం చేస్తున్న కాలమది.... అటువంటి నేపథ్యంలో 1977వ సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ " అందరికీ ఆరోగ్యం " అనే సమున్నతమైన ఆశయాన్ని ప్రపంచ దేశాల ముందు ఉంచింది. ఆ ఆశయం ఆవిరి కాకుండా వాస్తవరూపం దాల్చడానికి కార్యాచరణను రూపొందించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ కలిసి 1978లో నిర్వహించిన ప్రపంచ దేశాల సమావేశానికి సహజంగానే సోవియట్ రష్యా ఆతిథ్యం అందించింది. " సంపూర్ణ ఆరోగ్యం ప్రపంచ అందరి హక్కు. 2000ల సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం సాధించటం ఆయా దేశ ప్రభుత్వాల భాధ్యత. ఈ లక్ష్యాన్ని సాధించడానికి అత్యుత్తమ సాధనం ప్రాథమిక ఆరోగ్య రక్షణ వ్యవస్థ " అని ఆ సమావేశం చేసిన తీర్మానం " ఆల్మా అటా డిక్లరేషన్ " పేరుతో ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. ఆల్మా అటా అనేది రష్యాలో ఈ సమావేశం జరిగిన పట్టణం పేరు.

భారతదేశంలో ప్రజారోగ్య ప్రస్థానం

స్వతంత్ర భారతం తన ఆరోగ్య ప్రస్థానాన్ని తీవ్రమైన గడ్డు పరిస్థితుల మధ్య ప్రారంభించింది. 1947 నాటికి సగటు భారతీయుని జీవన ప్రమాణం 47 సంవత్సరాలు. క్షయ, కుష్ఠు వంటి అంటువ్యాధులు పెద్ద ఎత్తున ప్రజల ప్రాణాలను హరించేవి. 1946లో భారత ఆరోగ్య వ్యవస్థపై అధ్యయనం చేసిన " భోర్ కమిటి " ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థపై కీలక సిఫార్సులు చేసింది. 1951 నుంచి 1956 మధ్య మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో క్షయ, కుష్ఠు వంటి అంటు వ్యాధులను అరికట్టడానికి మంచి కృషి జరిగింది. ఈ కృషి ప్రధానంగా ప్రభుత్వ రంగలోనే జరిగింది. వ్యాధి నివారణ కార్యక్రమాలు దేశం నలుమూలలా చేయడానికి లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించేవి, ఆ మేరకు అవి ప్రభుత్వ నిధులు పొందేవి. ఒకరిద్దరు వైద్యులతో నిర్వహింపబడే క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌ల రూపంలో పరిమిత సంఖ్యలో ప్రయివేటు ఆసుపత్రులుండేవి. 1983వ సంవత్సరంలో మన దేశంలో రూపొందించిన జాతీయ ఆరోగ్య విధానంలో ప్రాథమిక ఆరోగ్య రక్షణ వ్యవస్థకు ప్రాధాన్యత కల్పించబడింది.

ప్రభుత్వ ఆసుపత్రులకు నిధుల కొరత, ప్రయివేటు ఆసుపత్రులకు వరాల వరద

1991లో సోవియట్ యూనియన్ కూలిపోవడంతో పెట్టుబడిదారి దోపిడీకి సోషలిస్ట్ ప్రత్యామ్నాయం బలహీన పడింది. ప్రపంచంపై సామ్రాజ్యవాదం పట్టు బిగించింది. ఈ కాలంలోనే అప్పు కోసం మన దేశం ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంక్‌లు నిర్దేశించిన వ్యవస్థాగత సర్దుబాట్లకు అంగీకరించింది. ఈ షరతులకు లోబడి విద్య, వైద్యం, ప్రజా పంపిణీ, వ్యవసాయం తదితర రంగాలకు ప్రభుత్వం అందించే నిధులు గణనీయంగా తగ్గించివేయబడ్డాయి. 1984, 1993 సంవత్సరాలలో ప్రజారోగ్యం, వ్యాధినియంత్రణ కార్యక్రమాలపై రాష్ట్రాలు చేసిన ఖర్చులో కేంద్ర నిధుల వాటా ఎలాఉందో గ్రాఫ్-1లో చూడవచ్చు. కేంద్రం దారిలో మన రాష్ట్రం కూడా బడ్జెట్‌లో ఆరోగ్యానికి కేటాయించే నిధులను తగ్గిస్తూ వచ్చింది (గ్రాఫ్-2). మన దేశ స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి)లో ప్రజారోగ్యానికి ప్రభుత్వం చేసే ఖర్చు 1991లో 1.3 శాతం కాగా 2005 నాటికి అది 0.9 శాతానికి పడిపోయింది. 2005లో అధికారానికి వచ్చిన యు.పి.ఏ.-1 ఈ మొత్తానిన 2 శాతానికి పెంచుతామని వాగ్దానం చేసినా నేటికి అది 1.1 శాతం వద్దే ఉన్నది. ఆరోగ్యంపై జరిగే ఖర్చులో ప్రభుత్వ వాటా అతి తక్కువగా ఉన్న దేశాలలో మన దేశం 6వ స్థానంలో ఉండగా, ప్రయివేటు వాటా (అంటే ప్రజల తమ జేబులోంచి ఖర్చు పెట్టేది) అతి ఎక్కువగా ఉన్న 20 దేశాలలో మన దేశం ఒకటి. 2001లో ప్రపంచ బ్యాంకు ఒక

నివేదికలలో ఇలా పేర్కొంది. " భారతదేశంలో ప్రతి ఏటా 40 శాతం ప్రజలు ఆసుపత్రి ఖర్చుల కోసం అప్పులు చేయడమో, ఆస్తులు అమ్ముకోవడమో చేస్తున్నారు. ఆసుపత్రిలో చేరిన వారిలో 25 శాతం రైతులు పేదరిక రేఖకు దిగువకు నెట్టివేయబడ్డారు " నిధుల కొరతతో పాటుగా ప్రభుత్వం కుటుంబ నియంత్రణ, ఎయిడ్స్ నియంత్రణ వంటి కొన్ని కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించి సమగ్ర సేవలను నిర్లక్ష్యం చేసింది. వైద్యులను శాశ్వత ప్రాతిపదికన నియమించే పద్ధతికి బదులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో తాత్కాలిక నియమాకాలు చేపట్టింది. ప్రపంచ బ్యాంకు నిధులతో అట్టహాసంగా ఆసుపత్రి భవనాలు నిర్మించిన చోట కూడా పరికరాలు, మందులు సరఫరా, సిబ్బంది నియామకం నిర్లక్ష్యానికి గురైయ్యాయి. ఈ విధంగా నిధుల కొరత, అస్తవ్యవస్థ నిర్వహణతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగగ్రస్తమై ప్రజలకు దూరమయ్యాయి. ఇదే కాలంలో ప్రభుత్వం ప్రయివేటు ఆసుపత్రులకు ప్రత్యక్ష, పరోక్ష సహకారం పెద్దఎత్తున అందించసాగింది. 8వ పంచవర్ష ప్రణాళిక (1992–1997) పత్రంలో " ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవలలో ప్రయివేటు ఆసుపత్రులను ప్రోత్సహించాలి " అని విధాన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ భూములను కారు చౌకగా లీజుకు ఇవ్వడం, యంత్ర పరికరాల దిగుమతిపై ఉదారంగా రాయితీలివ్వడం వంటి ప్రత్యక్ష సహకారంతో పాటుగా రోగుల నుంచి వసూలు చేసే ఫీజులను నియంత్రించకపోవడం, పన్ను ఎగవేతలను పట్టించుకోకపోవడం వంటి పరోక్ష సహకారంతో ప్రయివేటు, కార్పోరేటు ఆసుపత్రులు పెద్దఎత్తున లాభపడ్డాయి. నిధుల కొరతతో నాసిరకం సేవలందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులలో చంద్రబాబు యూజర్ చార్జీలను ప్రవేశపెట్టడం ప్రజల ఆగ్రహాన్ని చవిచూసింది. ఇది చంద్రబాబు పైనే కాక ప్రభుత్వ ఆసుపత్రులపై కూడా ప్రజలలో వ్యతిరేకత కలుగజేసింది.

రాజీవ్ ఆరోగ్య శ్రీ - ప్రభుత్వ వైద్యానికి ఉరి

అరకొర సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రులలో చంద్రబాబు యూజర్ చార్జీలు వసూలు చేస్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సాఆర్ కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైనా వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడానికంటూ " రాజీవ్ ఆరోగ్య శ్రీ " పథకం ప్రారంభించారు. చూడడానికి వీరిద్దరు చేసింది పరస్పర విరుద్ధంగా అనిపించినా వాటి ఫలితం మాత్రం ఒక్కటే– ప్రభుత్వ ఆసుపత్రులు మరింతగా నిర్వీర్యమవడం, ప్రజలు వైద్యం కోసం ప్రయివేటు కార్పోరేటు ఆసుపత్రులను ఆశ్రయించడం. చంద్రబాబు యూజర్ వెనుక, వైఎస్సాఆర్ ఆరోగ్య శ్రీ పథకం వెనుక ఉంది ప్రపంచ బ్యాంకు నియమాలే అన్న సత్యం ఎంతో మందికి అర్థం కాలేదు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఎన్నో తీవ్రమైన జబ్బులకు ఖరీదైన వైద్యం ఉచితంగా లభించిందనేది కాదనలేని నిజం. ఐతే.... 2007లో ప్రారంభమైన తరువాత నేటి వరకు ఈ పథకం క్రింద వైద్యం పొందినవారు రాష్ట్ర జనాభాలో 3 శాతం కన్నా తక్కువే. కాగా రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్యానికి కేటాయించిన నిధులలో ఈ పథకం వాటా 20 శాతం రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఉస్మానియా, గాంధీ వంటి అత్యుత్తమ ఆసుపత్రుల వరకు నిధుల కొరతతో సతమతమౌతుంటే నిధులు కేటాయించి, వాటిని బలోపేతం చేయకుండా ప్రజాధనాన్ని కార్పోరేట్ ఆసుపత్రులకు తరలించడాన్ని ఎందరో నిపుణుల తప్పుపట్టారు. ఆరోగ్య శ్రీ నిధులు కొంత మేరకు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా పొందగలిగినా, అత్యధిక శాతం నిధులు కార్పోరేటు ఖాతాలోనే జమయ్యాయి.

ప్రసవ సంబంధ కారణాలతో ప్రతి లక్ష జననాలకు మన రాష్ట్రంలోనే ఏడాదికి 341 మంది మహిళలు మరణిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవనోచ సిబ్బంది లేరనో పురుడు పోయడానికి నిరాకరిస్తే అదే ఆసుపత్రి అరుగుల మీదో, గేటువద్దో బిడ్డకు జన్మనిచ్చిన తల్లులు గురించి మనం వార్తలు వింటుంటాం. ప్రభుత్వ ఆసుపత్రులు నిరాకరిస్తే ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్ళే దారిలో మరణిస్తున్న అభాగ్య మహిళల వార్తలు కూడా చూస్తుంటాం. అతి కొద్ది మందికి అరుదుగా వచ్చే వ్యాధులకు ఆరోగ్య శ్రీలో వైద్యం అందిస్తున్న ప్రభుత్వం మండల, తాలూకా కేంద్రాలలోని ప్రభుత్వ ఆసుపత్రులు పురుడు పోయడానికి కూడా పనికి రాకుండా పోతుంటే పట్టించుకోవడం లేదెందుకు? ఇటువంటివి గమనించినప్పుడు " ఆరోగ్య శ్రీ పేరుతో ఖర్చు చేస్తున్న వందల కోట్ల నిధులు నిజంగా ప్రజల ఆరోగ్యం కోసమా లేక కార్పోరేట్ ఆసుపత్రుల సౌభాగ్యం కోసమా? " అన్న సందేహం కలగక మానదు. ఆరోగ్య శ్రీ నిధుల కోసం ఎన్నో కార్పోరేట్ ఆసుపత్రులు అవసరం లేని ఆపరేషన్లు చేయడం, చేయని వైద్యానికి దొంగ రికార్డులను సృష్టించి నిధులు రాబట్టడం వంటి అవకతవకలకు పాల్పడ్డాయి. ఈ విషయంలో ఏమైనా సందేహాలుంటే ఆరోగ్య శ్రీలో సాధారణ కడుపు నోప్పి, తెల్లబట్ట వంటి చిన్న చిన్న జబ్బులకు కూడా గర్భసంచి తోలగించబడి అనారోగ్యం పాలైన వందలాది అభాగ్య మహిళలను అడగండి

ప్రజారోగ్యం పై కార్పోరేట్ శక్తుల ముప్పేటదాడి

కార్పోరేట్ కాసుల వేటలో ప్రజారోగ్యం పై దాడి చేస్తున్నది. ఒక ఆసుపత్రుల రంగంలోనే కాదు మరో రెండు రంగాలున్నాయి. అవి ప్రయివేటు మందుల పరిశ్రమ, క్లినికల్ ట్రయల్స్ పరిశ్రమలు.

ప్రపంచంలో ఆయుధ పరిశ్రమ తర్వాత అత్యధిక లాభాలను ఆర్జిస్తున్నది. మందుల పరిశ్రమేనంటే అతిశయోక్తికాదు. లాభాల వేటలో మందుల పరిశ్రమలు చేసే అక్రమాలకు అంతే లేదు. వాటిని మన దేశంలో అడుకొనే దిక్కేలేదు. మందుల తయారీ ధరకు, అమ్మకం ధరకూ పొంతన ఉండదు. నకిలీ మందులు దర్జాగా మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఎన్నో దేశాలలో నిషేధించబడిన మందులు మన డాక్టర్లు రాస్తుంటారు. మందుల కంపెనీల ప్రలోభానికి లోనై కొందరు వైద్యులు రోగులకు అవసరం లేని మందులను అంటగడుతున్నారనేది అందరికీ తెలిసిన రహస్యమే. క్లినికల్ ట్రయల్ పరిశ్రమ దేశంలో వేగంగా విస్తరిస్తుంది. ఇందులో అత్యధిక భాగం ప్రయివేటు కార్పోరేటు రంగంలోనే ఉన్నాయి. ఈ సంస్థలు దళారుల సహాయంతో అమాయకులైన పేద ప్రజలపై తమ ప్రయోగాలు చేస్తున్నాయి. తమ లాభాల కోసం నైతిక ప్రమాణాలను ఉల్లంఘిస్తూ రోగుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు మన రాష్ట్రంలోనే భద్రాచలం, పిడుగురాళ్ళ ప్రాంతాలలో మనం చూసాం. ప్రజా సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలకు దిగినా దోషులను శిక్షించడంలో బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది.

ప్రజాశక్తి అభివృద్ధికి జీవితాలు అంకితం

చాపరాల వెంకటేశ్వరరావు


రహస్య కాలంలో కమ్యూనిస్టు



పత్రికలలో పనిచేశారు. తన శక్తినంతటినీ వాటికి ధారపోశారు. 1939లో పార్టీ పత్రిక 'కమ్యూనిస్టు' వెలువరించేవారు. ఆ క్లిష్ట పరిస్థితులలో క్షయవ్యాధి సోకి మరణించారు.

డి.వి.సుబ్బారావు

ఆదర్శ కమ్యూనిస్టు. మంచి చదువరి.



తన యావచ్ఛక్తిని పార్టీపత్రికల అభివృద్ధికే అంకితం చేశారు. విశాలాంధ్ర ప్రెస్ మేనేజర్‌గా పనిచేసిన డివి సుబ్బారావు రివిజనిజంపై పోరాటానికి ప్రతీకగా నిలిచారు. సిపిఎం తొలి పత్రికగా జనశక్తి డిక్లరేషన్ తీసుకుని నాయకులంతా జైళ్లలో వున్నా మిత్రుల సహకారంతో దాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. ప్రభుత్వ నిర్బంధ కాండకు గురై, జైలులో కాన్సర్ పాలైనారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సరైన చికిత్స లేక చివరకు జైలు జీవితంలోనే 1966లో మరణించారు.

లంక జోగారావు

కమ్యూనిస్టు పత్రికల ముద్రణా బాధ్యతల నిర్వహణలో మేటి. తొలినాటి నవశక్తిలో పనిచేశారు. రహస్య పత్రిక స్వతంత్ర భారత్ పంపిణీ చేస్తూ పోలీసులు అరెస్టుచేయడంతో చిత్రహింసలపాలైనారు. తర్వాత ప్రజాశక్తి, విశాలాంధ్ర, జనశక్తి పునఃప్రారంభమైన ప్రజాశక్తి వారపత్రికలోనూ, దినపత్రికలోనూ ప్రెస్‌మేనేజర్‌గా మిషన్ బాధ్యుడుగా పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌ప్రెస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి. క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి సుందరయ్యగారికి అత్యంత సన్నిహితులైనారు. సుదీర్ఘ సేవల తర్వాత 90 వ దశకం చివరలో బాధ్యతలు విరమించి అనారోగ్యంతో 2003లో కన్నుమూశారు.

గొల్లరాధాకృష్ణ మూర్తి

సీనియర్ కమ్యూనిస్టు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. రహస్య జీవితంలో




అగ్రనాయకుల తోడుగా వున్నారు. జనత పత్రిక తీసుకురావడంలో భాగస్వామి. విశాలాంధ్ర జనరల్ మేనేజర్‌గా దాని అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1964లో సిపిఎంపై నిర్బంధం సందర్భంలో అరెస్టయ్యారు. తిరిగివచ్చాక సినిమా నిర్మాణంచేపట్టి ప్రముఖనటులతో పలు సినిమాలు తీశారు. 1982లో తిరిగి ప్రజాశక్తి దినపత్రిక జనరల్ మేనేజర్ బాధ్యతలు స్వీకరించి దాన్ని ఆధునీకరించే చర్యలకు దోహదపడ్డారు. అనారోగ్యంతో కన్నుమూశారు.

ఎకెఆర్‌బి కోటేశ్వరరావు

సీనియర్ కమ్యూనిస్టు, రైతు నాయకులు, జర్నలిస్టు ఉద్యమ నేత. నలభయ్యవ దశకంలో కమ్యూనిస్టు కార్యకర్తగా వుండి రహస్యకాలంలో మద్రాసు వెళ్లారు. పార్టీ ఆదేశం మేరకు అక్కడ అజ్ఞాత కార్యకలాపాలు నిర్వహించారు. నిషేధం ఎత్తివేశాక ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో విశాలాంధ్ర విలేకరిగా పనిచేశారు. తర్వాత రైతు ఉద్యమంలో పనిచేశారు. స్వగ్రామం ఉప్పులూరు సర్పంచిగా చేశారు. ఈనాడులో పనిచేస్తూ సమ్మెపోరాటంలో బయటకు వచ్చారు. ఆంధ్రజ్యోతిలో పనిచేస్తూ జర్నలిస్టుల సంఘంలో కీలకబాధ్యతలు నిర్వహించారు. ప్రజాశక్తి పునరుద్ధరణ అనంతరం దానిలో తిరిగి చేరి వివిధ బాధ్యతలు నిర్వహించారు. మంచి చదువరి. సహృదయుడు. 1996లో చనిపోయారు.

తుమ్మల వెంకటసుబ్బయ్య



రాష్ట్రంలోనే తొలుతగా సభ్యత్వం స్వీకరించిన కమ్యూనిస్టులలో ఒకరు. విద్యార్థి ఉద్యమంలోనూ,రైతు ఉద్యమంలోనూ ,పార్టీ కేంద్రంలోనూ పని చేశారు. ప్రముఖ రచయిత తుమ్మల వెంకట్రామయ్యతమ్ముడు. స్వగ్రామం కొల్లూరు సర్పంచిగా చేశారు. పార్టీ పిలుపుపై ప్రజాశక్తి వారపత్రిక మేనేజర్ బాధ్యతలు స్వీకరించి దినపత్రికలోనూ కొనసాగారు. ప్రారంభ దశలో దాని అభివృద్ధికి దోహదపడ్డారు. 1996లో బాధ్యతలు విరమించిన తుమ్మల 2003లో చనిపోయారు.

డి. ధైర్యానందం



ప్రజాశక్తి ఏర్పడిన తరువాత తొలితరం ప్రూఫ్ రీడర్‌గా పనిచేశారు. అనంతరం ప్రజాశక్తి ప్రింటింగ్ ప్రెస్ విభాగానికి మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన 2013 ఫిబ్రవరిలో అనారోగ్యంతో మృతిచెందారు.

ఎవి చౌదరి

రాష్ట్ర కార్యాలయంలో వుంటూ పత్రిక యంత్రాలు, భవనాల ఏర్పాటులో పాల్గొన్నారు. సీనియర్ కమ్యూనిస్టు. 1991లో చనిపోయారు.

ఆచారి


ప్రజాశక్తి వారపత్రికలోనూ, దినపత్రికలోనూ సుదీర్ఘ కాలం కంపోజింగు సెక్షన్ ఫోర్‌మ్యాన్‌గా పనిచేశారు.



ఎం.వెంకటేశ్వరరావు

రైతు సంఘం ఆఫీసు కార్యదర్శిగా వుంటూ కంప్యూటర్ నేర్చుకుని ప్రజాశక్తిలో చేరారు. కంప్యూటర్ సెక్షన్ ప్రారంభదశలో మంచిసేవ చేశాడు. రోడ్డుప్రమాదంలో చిన్నవయసులోనే దుర్మరణం చెందారు.

కె.నర్సయ్య



మంచి యువ కమ్యూనిస్టు. ప్రజాశక్తి దినపత్రిక ప్లేట్‌మేకింగ్ సెక్షన్‌లో పనిచేశారు. ఏజెంటుగా పత్రిక పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో చిన్నవయసులోనే మరణించారు.

నూశెట్టి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తిలో సీనియర్ ఉద్యోగి నూశెట్టి వెంకటేశ్వరరావు (54) ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్‌లో సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా



ఆయన పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు మురళి ప్రజాశక్తిలోనే యాడ్ డిజైనర్‌గా, రెండో కుమారుడు సురేష్ జిమ్నాస్టిక్స్ కోచ్‌గా పనిచేశారు. వెంకటేశ్వరరావు ప్రజాశక్తిలోకి రాకముందు దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య కన్నుమూసే వరకూ ఆయన వద్ద కారు డ్రైవర్‌గా పనిచేశారు. సుందరయ్యకు నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. 1986లో అప్పటి సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి అట్లూరు శ్రీమన్నారాయణ వద్ద, అనంతరం ప్రజాశక్తి సంపాదకులు మోటూరు హనుమంతరావు వద్ద కారు డ్రైవర్‌గా పనిచేశారు. పార్టీ, ప్రజాశక్తిలో ఏ బాధ్యతలు నిర్వర్తించినా ఆయన ఎంతో నిబద్ధతతో అగ్రపీఠిన నిలిచేవారు. మాజీ ప్రధాని రాజీవ్, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వి ఎం రంగా మృతి చెందిన సందర్భాల్లో జరిగిన అల్లర్ల నుండి ప్రజాశక్తి కార్యాలయాన్ని కాపాడుకోవడంలో ఆయన విశిష్ట సేవలందించారు. సిపిఎం శాఖ కార్యదర్శిగా గత రెండు దశాబ్దాలుగా బాధ్యతలు నిర్వర్తించారు. 2009, జనవరి 1న విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విధినిర్వహణలో భాగంగా విజయవాడ కృష్ణలంక వద్ద జాతీయ రహదారి పక్కన ఆయన నడిచి వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

తమ్మిన దిగంబరరావు



కమ్యూనిస్టు నేత, ఒకనాటి శాసనసభ్యుడు తమ్మిన పోతరాజుకు స్వయానా తమ్ముడు. ప్రజాశక్తిలో చాలాకాలంపాటు సర్క్యులేషన్ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. రిటైరయిన కొన్నాళ్ళకు చనిపోయారు. సిపిఎం వైపు నిలబడి సిద్ధాంతపరంగా పలు విషయాలపై చర్చించేవారు. ప్రజాశక్తి ఆఫీసులో అందరికన్నా ముందు వచ్చి, ఆఖరికి వెళ్ళేవారు. కుటుంబంలోనూ కమ్యూనిస్టు భావాలను పెంపొందించి వారిని సిపిఎం వైపుగా మలచడంలో ఆయన పాత్ర అమోఘం. ఆనాటి నాయకత్వానికి మంచి స్నేహితుడిగా మెలిగేవారు. అనేక విషయాల్లో వారికి చేదోడువాదోడుగా ఉండేవారు.

తమ్మిన బుచ్చియ్య

అంకితభావం తమ్మిన బుచ్చియ్య సొంతం. ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నుండి పత్రికా రంగానికి చెందిన అనేక బాధ్యతలు నిర్వహించడంలో బుచ్చియ్య అద్వితీయమైన పాత్ర నిర్వహించారు. విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తిలో అనేక సంవత్సరాలపాటు తన సేవలందించారు. పార్టీ కార్యకర్తగా కృషి చేయాల్సి వచ్చినా వెనుకాడేవారు కాదు. విజయవాడ నగరంలో మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర విద్యాలయం వుండేది. కాబట్టి ముఖ్యనాయకులంతా అక్కడే ఉండేవారు. వారికి ఎప్పుడు ఏ అవసరమొచ్చినా అందుబాటులో ఉంటూ తన సేవలందించేవారు. పాత తరానికి బుచ్చియ్య చిరపరిచితులు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, పిసి జోషి లాంటి అగ్రనాయకులకు కొరియర్‌గా, కార్యకర్తగా పనిచేశారు. పార్టీ చీలిన సందర్భంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుని నిలిచారు. పెద్దగా చదువుకోక పోయినా పార్టీ విషయాలను ఆకళింపు చేసుకునేవారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారు. 2005లో మృతిచెందారు.

ప్రజాశక్తికి శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి ఉద్యమాల రథసారథి
ప్రగతి చైతన్యవారధి
ప్రజాశక్తి దినపత్రిక మరింతగా
ఎదగాలని ఆశిస్తూ.... ఆకాంక్షిస్తూ....



మీ
శ్రేయోభిలాషి
రెంటచింతల.

ప్రజాశక్తికి 33వ వార్షికోత్సవ
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

విద్యుత్ సబ్ డివిజనల్ కార్యాలయం - మాచర్ల



పి. సురేంద్రనాయుడు డి.ఇ., మాచర్ల
జి. భాస్కరరావు ఎ.డి.ఇ., మాచర్ల

కె. సుదర్శన్ ఎ.ఇ. టౌన్
టి. గౌతమ్ ఎ.ఇ. రూరల్
ఎస్‌కె.మస్తాన్ ఎ.ఇ., వెల్దుర్తి
ఎం. బాబ్జీనాయక్ ఎ.ఇ., దుర్గి.

మరియు సిబ్బంది


స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 32వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..
పిడుగురాళ్ళ మున్సిపల్ కార్యాలయం
శుభాకాంక్షలు
టి. జయరాములు
కమిషనర్, పిడుగురాళ్ళ
ప్రజాశక్తి 33
1981-2013
వార్షికోత్సవం
❖ పన్నులు సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించండి
❖ ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టండి, పర్యావర్ణాన్ని సంరక్షించండి
❖ ఇంటిలోని చెత్తా చెదారం బయట వేయకుండా, మున్సిపల్ వాహనంలో వేయాలి.
❖ మంచి నీటిని వృధా చేయరాదు
❖ జనన మరణాలను సకాలంలో మున్సిపాలిటీలో
తప్పక నమోదు చేయించండి
❖ మున్సిపాలిటీ వారు అనుమతి పొందిన
❖ ప్లాన్ ప్రకారం కట్టడాలు నిర్మించండి
❖ చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి
No Plastic Bags


దర్శించండి
తరించండి
శ్రీ అమరేశ్వర స్వామివారి దేవస్థానము -అమరావతి
గుంటూరు జిల్లా. ఫోన్ : 08645 - 255241
పూజా పధకములు :
ఉచిత ప్రసాదము పంపిణీ తయారీకి 1 కేజీ పులిహోరకు - రూ. 75/- 1 కేజీ దద్దోజనమునకు - రూ. 80/- విరాళము ఇవ్వ మనవి
శాశ్వత అభిషేకమునకు రూ. 516/- చెల్లించినచో ప్రతి సంవత్సరము 1 రోజున గోత్ర నామములతో అభిషేకము జరిపించబడును.
ప్రతి ఆది, సోమవారము రోజు 1కి 30 మందికి అన్నదానము జరుపబడుచున్నది. రూ. 1,116/- లు మించి విరాళము ఎంత మొత్తమైన ఇవ్వమనవి
గదుల నిర్మాణము : ఒక్క గది నిర్మాణమునకు 1.5 లక్షలు విరాళము ఇవ్వమనవి
వివరాలకు కార్యాలయంలో సంప్రదించగలరు.
శ్రీరాజవాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్
ఫౌండర్- ఫ్యామిలి మెంబర్
ధర్మకర్తలు
శ్రీ మంగిశెట్టి శ్రీనివాసరావు
శ్రీ దోస బ్రహ్మారావు
శ్రీ దళవాయి ధనుంజయరావు
శ్రీ విన్నకోట గోపాలరావు
శ్రీగబ్బిట శివరామకృష్ణప్రసాద్
శ్రీ చిలుకూరి కోటేశ్వరరావు
శ్రీమతి కంచర్ల కళావతి
శ్రీ దయాల నరసయ్య
శ్రీ శంకరమంచి మధుసూధనరావు ఎక్స్అఫిషియో సభ్యులు
డి.వెంకటేశ్వర్లు
కార్యనిర్వహణాధికారి

విద్యాసుగంధాలు వెదజల్లుతున్న ఆచార్య నాగార్జున వర్శిటీ





దూరవిద్యా కేంద్రం

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఐదవ నంబరు జాతీయ రహదారి పక్కనే గుంటూరు-విజయవాడ మధ్య 293ఎకరాల్లో 1976లో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఏర్పాటయింది. బుద్ధుని ప్రవచనాలను నూతన దిశానిర్దేశంతో నాగార్జునుడి పేరుతో వర్శిటీని ఏర్పాటుచేశారు. ఈ వర్శిటీ గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విద్యాసుగంధాలను వెదజల్లుతోంది. 1976 సెప్టెంబర్ 11న అప్పటి రాష్ట్రపతి ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ చేతుల మీదుగా పునాదులు వేసుకున్న ఈ విశ్వవిద్యాలయం, అనతికాలంలోనే అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. 1967లో నల్లపాడులో ఆంధ్రాయూనివర్శిటీ పిజి సెంటర్‌గా అంకురార్పణ జరిగినా యూనివర్శిటీ అవసరాల దృష్ట్యా నాగార్జుననగర్‌లో 1976లో దీనిని ఏర్పాటుచేశారు. పది పిజి కోర్సులతో వర్శిటీ కళాశాల ప్రారంభమై ప్రస్తుతం 50కి పైగా కోర్సులతో, క్యాంపస్‌లో ఆరు కళాశాలలుగా అభివృద్ధి చెందింది. నాటి నుంచి నేటివరకూ 35 ఏళ్ల కాలంలో సైన్స్ కళాశాల, ఆర్ట్స్, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలలను క్యాంపస్‌లో ఏర్పాటుచేశారు. తొలుత నాగార్జున యూనివర్శిటీగా ఏర్పాటయిన దీనికి 2004లో ఆచార్య నాగార్జున యూనివర్శిటీగా పేరును మార్పుచేశారు. కాలానుగుణ మార్పులకనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు మెరుగైన సేవలందిస్తోంది. సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు మరిన్ని కోర్సులను అందుబాటులోకి తెచ్చారు. అనుబంధ కళాశాలల్లో జాబ్ ఓరియంటేషన్ కోర్సులను పెట్టాలని వర్శిటీ మొదటి నుంచి సూచిస్తూ వచ్చింది. పరిశోధన, బోధనను రెండు కళ్లుగా భావిస్తూ జ్ఞానసముపార్జనకు వివిధవిభాగాల్లో యూనివర్శిటీ మరిన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. సామాజిక, ఆర్థిక అంశాల్లోని సమస్యలకు పరిష్కార మార్గాలను అందించడంలో సోషల్ సైన్సెస్ విభాగాలు కృషచేస్తున్నాయి. పోటీ ప్రపంచంలో రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇముడ్చుకుని ముందుకు సాగుతోంది. వైస్‌ఛాన్సలర్‌గా వ్యవహరించిన 15మందిలో ఎవరికివారు విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమవంతు కృషిచేశారు. ప్రస్తుత వైస్‌ఛాన్సలర్ ఆచార్య వియన్నరావు వర్శిటీలో అనేకమార్పులు చేపట్టారు. పరీక్షలనిర్వహణ అనంతరం అతితక్కువ సమయంలో ఫలితాలు విడుదల చేయడంలో వైఎస్‌ఛాన్సలర్‌తోపాటు రిజిస్ట్రార్ కృషి ఎంతోఉంది. డైలీవేజ్ ఉద్యోగుల వేతనాలను, కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలను పెంచడంలో కీలకపాత్ర వహించారు. పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చేందుకు వైఎస్‌ఛాన్సలర్ కృషిచేశారు. వర్శిటీలో రోడ్ల నిర్మాణంతోపాటు ఫార్మసీ కళాశాలలో అత్యాధునిక ల్యాబ్, రీడింగ్‌రూమ్‌లను ఆచార్య వియన్నరావు హయాంల్లోనే ప్రారంభించారు. విద్యాసదస్సు, అకడమిక్ ఎగ్జిబిషన్లను నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఓడిల జారీకి ప్రత్యేక క్లియరెన్స్ వారోత్సవాలు చేపట్టినా ఆశించిన ఫలితాలురాలేదు. గ్రూప్స్‌లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతోపాటు స్టడీమెటీరియల్‌ను అందజేశారు. జెఆర్‌ఎఫ్‌వారికి ఫెలోషిప్‌ల మంజూరుకు కృషిచేశారు. వివాదాలకు కారణమైన, అక్రమాలకు పాల్పడివారిపై చర్యలు తీసుకున్నారు. పరిపాలనాసంబంధమైన వ్యవహారాలతోపాటు పరిశోధన, అకడమిక్‌ల పరంగా మరింత అభివృద్ధిని సాధించాల్సి ఉందని, వర్శిటీలో అవినీతిని రూపాలని పలువురు పేర్కొటున్నారు. యూనివర్శిటీలోని వివిధ కేంద్రాల్లో పరిశోధనలు కొనసాగుతున్నాయి. సుమారు లక్షన్నర పుస్తకాలతో వర్శిటీలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ విరాజిల్లుతోంది. 450 వరకూ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ అందుబాటులో ఉన్నాయి. యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతోపాటు మెటీరియల్‌ను కూడ అందిస్తున్నారు. వర్శిటీలో హెచ్‌ఆర్‌డి సెంటర్ కూడా అందుబాటులో ఉంది.

వర్శిటీకి వెన్నెముక దూర విద్యావిభాగం

దూరవిద్యావిభాగం ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి వెన్నెముకగా ఉంది. యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా వేణుగోపాలరెడ్డి(2003) ఉన్న కాలంలో దూరవిద్యా కేంద్రాన్ని ప్రారంభించారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 114 కోర్సులను అందుబాటులోకి తెచ్చింది. సుమారు రెండులక్షల మందికిపైగా విద్యార్థులు దూరవిద్యాకేంద్రందంద్వారా చదువుకుంటున్నారు. ఉద్యోగులు, గృహిణులు దూరవిద్యను సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 122 అధ్యయన కేంద్రాలను ఏర్పాటుచేశారు. విద్యార్థులకు నాణ్యమైన మెటీరియల్‌ను అందిస్తున్న దూరవిద్యాకేంద్రం అందరి మన్ననలు పొందుతోంది. నాగార్జున యూనివర్శిటీ క్రీడలకు కూడా ఎనలేని ప్రాధాన్యతను ఇస్తోంది. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాపోటీలను నిర్వహించిన ఘనత యూనివర్శిటీకి దక్కుతుంది. ప్రతిభకలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. దక్షిణభారతదేశంలోనే మొదటి సారిగా అత్యంత ఆధునికమైన కోట్లాది రూపాయలతో స్పోర్ట్స్ హాస్టల్‌ను నిర్మించారు. వర్శిటీ ఎంతో అభివృద్ధిచెందినా కొన్ని సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి.



నలుగురితో ప్రారంభమై వందలాది మంది కార్మికులకు ఉపాధి

ప్రపంచ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు కుమార్ పంప్స్ కృషి

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కుమార్‌పంపులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. వీరు ఉత్పత్తి చేస్తున్న పిస్టన్ పంపులు, మోనోబ్లాకులు, అగ్రికల్చర్ మోనోబ్లాకులు, జెట్‌పంపులు, సబ్‌మెర్సిబుల్ పంపులు, ఎలక్ట్రికల్ మోటార్లు (ఐఎస్ఐ) గురించి తెలియని వారు ఉండరు. తెనాలి కేంద్రంగా ఈ పరిశ్రమ పనిచేస్తోంది. కుమార్ పంప్స్, గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త సుబ్రహ్మణ్యం ఓ సాధారణ వ్యక్తి. సామాన్యుడైనా పట్టుదలుంటే విజయం సాధించవచ్చని నిరూపించారు. 1971లో తెనాలి పట్టణంలో ఒక సాధారణ ఇంజనీరింగ్ వర్కుషాపును ఆయన ప్రారంభించారు. కుమార్‌పంప్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నేడు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో విశాలమైన స్థలంలో మరో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రారంభించి ఉత్పత్తుల్లో ప్రత్యేకతను చాటుకుంటోంది. జాతీయ స్థాయిలో తెనాలికి ఈ కంపెనీ వల్ల ప్రత్యేక గుర్తింపు వచ్చింది. 1998-99లో ప్రభుత్వం నుంచి ఉత్తమ పారిశ్రామిక వేత్త అవార్డును సుబ్రహ్మణ్యం అందుకున్నారు. తెనాలి సమీపంలోని (నేడు చుండూరు మండలం పరిధిలోని) యడ్లపల్లి అనే గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కొత్త సుబ్రహ్మణ్యంకు చిన్న నాటినుంచి పంపుసెట్ల రంగంపై ఆసక్తి ఉంది. 1973లో తొలి పంపుసెట్టును తయారు చేసి కుమార్‌గా లోగోను అభివృద్ధి చేశారు. అనంతరం పిస్టన్ పంపును తొలిసారిగా మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. 1976 నుంచి పంపులను విరివిగా తయారు చేయడం ప్రారంభించారు. నెలకు నాలుగు పంపులను తయారు చేసే వారు. అప్పటికే మార్కెట్‌లో అనిల్ పంప్స్ అనే సంస్థ ఉంది. ఒక కార్మికుడు రూ.25వేల పెట్టుబడితో ప్రారంభించిన ఈ కుమార్ సంస్థ నేడు దేశంలోని వివిధ రాష్ట్రాల్లోకి తన ఉత్పత్తులను సరఫరా చేస్తోంది. అంతటితో ఆగకుండా విదేశీ మార్కెట్లో తన సత్తా చాటేందుకు కృషి చేస్తోంది. 1975లో జిల్లా కేంద్రమైన గుంటూరులో మొదటి నాణ్యతకే పెద్దపీఠ వేస్తుండటంతో రైతుల ఆదరణ పొందింది. 1980 నాటికి 20 - 25 పంపులకు తయారు చేసే స్థాయికి ఎదిగింది. నలుగురు కార్మికులతో ప్రారంభించిన కంపెనీ నేడు 250 మందికి ఉపాధి కల్పిస్తోంది. క్రమంగా కార్మికుల సంఖ్య పెరగడంతో వర్క్‌షాప్‌ను 1981లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి మార్చారు. అక్కడ ఒక యూనిట్‌గా అవిర్భవించి నేడు ఐదు యూనిట్లుగా విస్తరించింది. కుమార్ కంపెనీస్ అభివృద్ధికి ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండియన్ బ్యాంక్ వంటి సంస్థలు ఆర్థిక సాయాన్ని అందించాయి. 1983-85 మధ్యకాలంలో కాస్టింగ్ ఫౌండ్రీని ఏర్పాటు చేసి ఇనుమును పోతపోయటాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. 1989లో మోటారు సెక్షన్, జెట్‌పంప్స్, మోనోబ్లాక్స్, వంటి దాదాపు 100 రకాల పంప్స్ తయారీకి కుమార్ ఇండస్ట్రీ ఎదిగి, మూడు దశాబ్దాల్లో రూ.10 కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. నేడు పిస్టన్ పంపులు, మెనో బ్లాకులు, అగ్రికల్చర్ మోనోబ్లాకులు, జెట్ పంపులు, హ్యాండ్‌పంపులు, అయిల్ ఇంజన్ పంపులు, సబ్‌మెర్సిబుల్ పంపులు, ఎలక్ట్రికల్ మోటార్లను నాణ్యతకు పెద్దపీట వేస్తూ 0.5 హార్స్‌పవర్ నుంచి 100 హార్స్ పవర్ వరకు తయారుచేస్తున్నారు. ఒక అంగుళం నీటి ధార నుంచి 2, 3, 4, 5 అంగుళాలపై నీటి ధారను వెలువరించే సైజులను తయారు చేసి సరఫరా చేస్తున్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా చేతి పంపులు స్టెయిన్‌లెస్ స్టీల్ బోల్టులతో, స్టెయిన్‌లెస్ స్టీల్ ప్లంజర్ రాడ్లతో పంపులను తయారు చేసింది కుమార్ పంప్సే. సంస్థకు కావాల్సిన ముడిసరుకు ఢిల్లీ, ముంబై, కోయంబత్తూర్, బెంగుళూరు నగరాల నుంచి దిగుమతి చేసుకుంటారు. కుమార్‌పంప్స్‌కు దేశవ్యాప్తగా 125 మందికిపైగా డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. కోయంబత్తూర్ పంపులకు దీటుగా కుమార్‌పంపులు తయారవుతున్నాయి. రాష్ట్రంలో అనేక పరిశ్రమలు పుట్టుకొచ్చినా కుమార్‌పంప్స్ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటోంది. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంపుసెట్లపై అధ్యయనం చేసిన సుబ్రహ్మణ్యం సిఎన్‌సి అనే కంప్యూటరైజ్డ్ యంత్రాన్ని కోస్తాజిల్లాల్లో ప్రప్రథమంగా ఏర్పాటు చేశారు. దేశంలో ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిందని. పారిశ్రామికంగా ఎప్పుడైతే దేశం అభివృద్ధి చెందుతుందో అప్పుడు ఆ ప్రగతి మూలంగా ఉత్పత్తులు ప్రజలందరికీ అందుబాటులోకి రావటమే కాకుండా సమాజంలో నిరుద్యోగులకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.

జీఓల అమలుకు నోచని ఒప్పంద ఉద్యోగులు



-కె.భానుప్రసాద్,
ప్రధాన కార్యదర్శి,
ఆల్‌యూనివర్శిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్.


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అనే చెట్టు 37 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులను, పరిశోధకులను ఈ సమాజానికి అందించింది. ఈ చెట్టు నీడలోనే ఎంతోమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉన్నారు. వీరందరూ చేసిన కృషిఫలితమే ఈ విశ్వవిద్యాలయం ఇంతటి మహావృక్షంగా ఎదిగింది. అదేవిధంగా ఉద్యోగుల సమస్యలపై అనేకసమస్యలపై పోరాటాలకు నెలవైంది. వారందరికీ ఇవే మా మేడే శుభాకాంక్షలు. బటయ సమాజంలాగానే ఈ విశ్వవిద్యాలయంలో కూడా కొన్ని అసమాన పరిస్థితులున్నాయి. ఒకవైపు లక్షలరూపాయల ఉద్యోగం, మరోపక్క కనీసవేతనాలు కూడా అందని పరిస్థితి. పనిమాత్రం వారివారిస్థాయిలో అందరూ సమానంగా పనిచేస్తున్నారు.


విశ్వవిద్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కూడా కార్మికుల కిందకే వస్తారు. ఈ మేడే సందర్భంగా కొన్ని అసమాన పరిస్థితులను మీ ముందుకు తీసుకొచ్చే చిన్న ప్రయత్నం. విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు, శాశ్వత ఉద్యోగులు, ఎన్ఎంఆర్‌లు, దినసరి కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా దినసరి ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరు దాదాపు 400మందికిపైగా పనిచేస్తున్నారు. వీరిని వారి విద్యార్హతలను బట్టి మూడురకాలుగా విభజించారు. ఒక సంవత్సరం పూర్తయిన వారికి ఒక రేటు, రెండేళ్లు పూర్తయిన వారికి ఒకరేటు, మూడేళ్లు పూర్తయిన వారికి మరోరేటు చెల్లిస్తున్నారు. నాలుగోసంవత్సరం, ఆపై ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నా అదే వేతనంతో పనిచేయాల్సి ఉంటుంది. తగిన విద్యార్హతలున్నప్పటికీ పలానా కేటగిరి కింద ఉద్యోగంలో చేరారుకాబట్టి అదే కేటగిరి కింద వేతనం ఇస్తున్నారు. వీరికి కనీస సౌకర్యాలైన పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలులేవు. వైద్యసౌకర్యంలేదు. పనిప్రదేశాల్లో భద్రతాచర్యలు పాటించటంలేదు. ముఖ్యంగా హాస్టల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఉద్యోగులు నిత్యం ప్రమాదపుటంచున పనిచేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన అనంతరం స్పందిస్తే మాత్రం ఉపయోగం ఏమి ఉంటుంది. దీనికి గతకాలంలో చోటుచేసుకున్న ప్రమాదాలే తార్కాణం. ఇటీవల యూనియన్ చొరవతో అధికారుల నిర్ణయం ప్రకారం అమలుచేసిన ప్రమాద బీమా కొంత ఊరటనిస్తోంది. ఇక కాంట్రాక్టు ఉద్యోగుల విషయానికొస్తే జిఓలు ఉన్నా అమలుకు నోచుకోని పరిస్థితి. వీరికి కూడా పిఎఫ్ సౌకర్యం లేదు. అనేక డిగ్రీలు, పిజిలు చేతిలో ఉన్నా జీతాలు నామమాత్రంగా ఉన్నాయి. బిఎల్ఐసి, ఎంఎల్ ఐసి చేసి గ్రంథాలయంలో పనిచేస్తున్న వారిని టెక్నికల్ సిబ్బందిగా పరిగణించకపోవడం విచార కరం. ల్యాబ్ అసిస్టెంట్‌ల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇక కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేసే వారి సంగతైతే వేరేచెప్పాల్సిన అవసరంలేదు.

ఇక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల గురించి వస్తే వీరిలో ముఖ్యంగా వాచ్‌మెన్స్, స్వీపర్స్, కొన్ని విభాగాల్లో ఈ కేటగిరి కింద ఉన్నారు. వీరికి నిర్దేశించిన జిఓ నం.3ను కొందరికి అమలుచేస్తున్నారు. కొంతమందికి అమలుచేయడంలేదు. అసలే వీరికి ఇస్తున్న జీతాలు తక్కువ అయితే అందులో కాంట్రాక్టర్‌కు కొంతపోయి చాలా తక్కువ వేతనాలు అందుతుండటంతో జీవితాలను భారంగా కొనసాగిస్తున్నారు. ఇక ఎన్ఎంఆర్‌ల గురించి చెబితే కొంతమంది టైమ్‌స్కేల్ ఉద్యోగులు, మరికొందరు నాన్‌టైమ్‌స్కేల్‌గా ఉన్నారు. టైమ్‌స్కేల్ ఉద్యోగులకు ఇటీవలనే హెచ్ఆర్ఎ, సిసిఎ, పిఆర్‌సి అమలుచేస్తున్నారు. మిగిలిన ఎన్ఎంఆర్‌లు దినసరి వేతనాలపై పనిచేస్తున్నట్లే. వీరందరూ ఎన్నోఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ ఉద్యోగాలు రాని పరిస్థితి. దీనికి సంబంధించి కమిటీలను వేసినా ఆ కమిటీలు ఎటూతేల్చని పరిస్థితి నెలకొంది.


ఇక పర్మినెంట్ ఉద్యోగుల గురించి చెప్పాలంటే వీరికేం..పర్మినెంట్ ఉద్యోగులు. వీరికి సమస్యలా అని అనుకోవచ్చు. కానీ వీరికీ సమస్యలున్నాయి. ఈ ఉద్యోగుల సంఖ్య రానురాను తగ్గిపోయి విశ్రాంత ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. తద్వారా పనిభారం విపరీతంగా పెరిగింది. ఒక అంచనా ప్రకారం 2016నాటికి ఎక్కువ మొత్తంలో ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. కొత్తగా నియామకాలు చేపట్టడంలేదు. కావున ఉన్న ఉద్యోగులతో పనిచేయించుకోవాల్సి వస్తోంది. ఈ విధంగా ఉద్యోగులపై ఇప్పటికే పని ఒత్తిడి పెరిగింది. పై సమస్యలన్నింటికీ కారణం.. ప్రభుత్వ విధానాలే. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా తాత్కాలిక ఉద్యోగులను పెంచుతూ అరకొర సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగులపై ఒత్తిడి పెంచుతోంది. జిల్లాకొక విశ్వవిద్యాలయాన్ని తెరుస్తూ నిధులు మంజూరుచేయకుండా ఆయా విశ్వవిద్యాల యాల భవితవ్యాన్ని గాలికొదిలేస్తోంది. రాష్ట్రంలోని చాలా విశ్వవిద్యాలయాలకు పాలకమండళ్లు లేకుండా ఏళ్లు గడిచిపోతున్నాయి. అసమానతలు తొలగాలంటే విశ్వవిద్యాలయాల అధికారులు ఉద్యోగుల హక్కుల పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిఓలను అమలుచేసి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించాలి. వేసిన కమిటీలను పనిచేయించి ఉద్యోగులకు అమలుచేయాలి. ఏ హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులనైనా వారిని పనిచేయించటం ఎంతముఖ్యమో వారి హక్కులను అదే విధంగా కాపాడాలి. పై అసమానతలు తొలగాలంటే ఉద్యోగులు ఒకేతాటిపై నడిచి వారి మధ్య ఉనక్న అంతరాలను మరిచి ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు మేడే స్ఫూర్తితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మానవ నిర్మిత మహా'సాగర' దృశ్యమాలిక


శ్రమైక జీవన సౌందర్యానికి నిలువెత్తు నిదర్శనం



సాగర్ సందర్శనలో మోతీలాల్ నేప్రూ అభివాదం


ప్రాజెక్టు తొలి ఛీఫ్ ఇంజనీర్ విగ్రహం



సైలాన్ శంకుస్థాపన చిహ్నాలు


సాగర్ నిర్మాణాన్ని తిలకిస్తున్న నీలం సంజీవరెడ్డి


నిర్మాణ సయంలోని ఇంజనీరింగ్ సాంకేతిక బృందం


నిర్మాణంలో ఒక భాగం


నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేసిన నెహ్రూ, ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న దృశ్యం(ఫైల్)


జవహర్ కుడికాలువకు నీటి విడుదల దృశ్యం

సాగర్‌కు 46 ఏళ్లు


ప్రజాశక్తి - నరసరావుపేట

గుంటూరు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలంచేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాగార్జునసాగర్ కుడికాలువకు నీటిని విడుదలచేసి 46ఏళ్లు నిండాయి. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ 1967ఆగష్టు నాలుగోతేదీన నీటిని విడుదలచేసి జాతికి అంకితం చేశారు. ప్రాజెక్టును ఆధునిక దేవాలయంగా పేర్కొన్న మొదటి ప్రధాని జవహర్‌లాల్ పేరుతో దీనికి జవహర్ కాలువగా నామకరణం చేశారు. కుడికాలువ పొడవు 203 కి.మీ. ఈ కాలువ ద్వారా 21వేల క్యూసెక్కుల నీరు ప్రవహించి 11లక్షల74వేల ఎకరాలకు సాగునీరందుతోంది. కుడికాలువ కింద ఆయకట్టును రెండుజోన్లుగా విభజించి మిశ్రమ పంటలు పండిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కాల్వద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 11లక్షల 88వేల 260 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తున్నారు. 132 టిఎంసిల నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు మాత్రమే కృష్ణావాటర్ అథారిటీ అధికారమిచ్చింది. ఈకాల్వకింద ఉన్న ఆయకట్టు మొత్తాన్ని 22 బ్లాకులుగా విభజించారు. తొమ్మిది బ్రాంచ్ కెనాల్స్ ద్వారా 5342కి.మీ పొడవున నీటి పారుదల జరుగుతోంది. ఫీల్డు ఛానల్స్ ద్వారా 14,400 కి.మీ నీటి పారుదల జరిగి అన్నపూర్ణగా పేరును సార్థకత చేసుకుంది. ఆధునీకరణ పనులు సక్రమంగా నిర్వహించి కరకట్టలను పూర్తిచేస్తే వృధాగా పోయే నీటిని కూడా సాగుకు అందించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కాల్వద్వారా వ్యవసాయ అవసరాలతోపాటు విద్యుత్ ఉత్పత్తికూడా జరుగుతోంది. సాగర్ డ్యామ్‌వద్ద కుడికాలువపై నిర్మించిన విద్యుత్ ప్రాజెక్టు ద్వారా 90మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తున్నారు. దీనిపై 1983 ఫిబ్రవరి25న మొదటి, సెప్టెంబర్14న రెండవ, 1990 సెప్టెంబర్ 15న మూడవ టర్బయిన్‌లను ప్రారంభించారు. ఒకొక్కటికి 30.6 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తాయి. 2010-11లో 282.42మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించిన మినీ హైడల్ ప్లాంట్లద్వారా 40మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన జరుగుతోంది. నాగార్జున సాగర్ కుడికాల్వకు నీటి సరఫరా ఉన్న రోజుల్లో మాత్రమే మినీహైడల్‌ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పాదన సాధ్యం. ఈ ప్రాజెక్టుల ద్వారా తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తిచేసి రాష్ట్ర గ్రిడ్‌కు సరఫరా చేస్తున్నారు. దీనివల్ల రైతులు ప్రజలకు కొంతమేలు జరుగుతోంది. 2009 ఆగష్టు 26న, 2010 ఆగష్టు 14న , ఈ ఏడాది ఆగష్టు రెండో తేదీన కుడికాలువకు నీటిని విడుదల చేశారు. ఏదేమైనా ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి జలాశయాలు నిండుతుండటతో రైతుల్లో హర్షంవ్యక్తమవుతోంది. సాగుకు సిద్ధమవుతున్నారు.

భిన్న సంస్కృతుల సమాహారం హాయ్‌ల్యాండ్

మంగళగిరి రూరల్ : అగ్రిగోల్డ్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న హాయ్‌ల్యాండ్ భారతీయత సంస్కృతీసాంప్రదాయాలు, బుద్ధిజం శైలిలో నిర్మించినట్లు సంస్థ ఛైర్మన్ విఆర్ రావు అవ్వాస్ తెలిపారు. చినకాకాని హాయ్‌ల్యాండ్‌ను రూ.152కోట్లతో 42 ఎకరా ల్లో నిర్మించినట్లు చెప్పారు. తాము 1995 నుంచి పారిశ్రామిక రంగంలో నూతన, విప్లవాత్మక విధానాలతో ప్రవేశించామన్నారు. నిరుపయోగమైన భూము ల్లో వ్యవ సాయం, పవర్‌జనరేషన్, వినియోగ వస్తువుల తయారీ చేపట్టి ఇప్పటి వరకూ సేవలందించామన్నారు. ప్రస్తుతం ప్రజలకు మానసికోసం కలిగించేందుకు హాయ్ ల్యాండ్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అందుకోసం ఎపి టూరిజం, యూత్ అడ్వా న్స్ డిపార్ట్‌మెంట్లతో 2003లో అవగాహనా ఒప్పందం కుదుర్చుకొని రాష్ట్రంలో విశాఖపట్టణం సమీప యరవాడ, చినకాకానిలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

ఎన్నోవినోద సదుపాయాలు కలిగిన కేంద్రంగా హాయ్‌ల్యాండ్ రూపుదిద్దుకుందని వివరించారు. ఆగ్నేయ ఆసియాలోని వింతలు విశేషాలన్నింటిని ఇక్కడ పొందుపర్చామన్నారు. భారతీయ సంస్కృతీసాంప్రదాయాలను దృష్టిలోపెట్టుకొని ఇలాంటి వినోద కేంద్రాలకు రూపకల్పన చేసినట్లు చెప్పారు. మానసికోల్లాసంతోపాటు విజ్ఞానాన్ని కూడా అందించేందుకు వీలుగా హాయ్‌ల్యాండ్‌ను నిర్మించినట్లు చెప్పారు. బుద్ధిజం, సాంప్రదాయ శిల్పకళా వైభవం ప్రాతిపదికన ఏర్పాటయిన హాయ్‌ల్యాండ్ అంతర్జాతీయ సాంస్కృతిక, ఆరోగ్య వినోదకేంద్రమన్నారు. పురావస్తు శాస్త్రాల ప్రకారం మంగళగిరి పరిసర ప్రాంతాల్లో బుద్ధిజం ఫరిడవిల్లిందని శాస్త్రాల ద్వారా, చరిత్రకారుల అధ్యయనాల ద్వారా వెల్లడయిందని, ఈ నేపథ్యంలో బుద్ధిజం అంతర్జాతీయంగా ఖ్యాతి గడిచేందుకు హాయ్‌ల్యాండ్ నిర్మాణంలో ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. చైనా, జపాన్, ఇండోనేషియా, థాయ్ లాండ్, టిబెట్, కంబోడియా, బర్మా వంటి దేశాల శైలిని హాయ్ ల్యాండ్ నిర్మాణంలో వినియోగించామన్నారు. వినోద కేంద్రంలోకి ప్రవేశించిన సందర్శకులు సరికొత్త లోకంలోకి వెళ్లవచ్చునని అన్నారు. వేవ్‌పూల్, రెయిన్ డాన్స్, వంటి 40 రకాలకుపైగా వినోద అంశాలు ఇక్కడ ఉన్నాయని చెప్పారు. త్రీస్టార్ రిస్టార్స్, కాటేజీలు, బోట్‌హౌస్‌లు, అందరికీ అనువైన క్లబ్బులు, గృహాలంకరణలు, ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్, మార్షల్ ఆర్ట్స్, క్లాసికల్ అండ్ వెస్ట్రన్ డాన్స్ శిక్షణా కేంద్రాలను హాయ్ ల్యాండ్‌లో ఉన్నాయన్నారు. పరిపూర్ణ సాహిత్యంతోపాటు పరిపూర్ణ వ్యక్తిత్వానికి అవసరమైన పలు రకాల పుస్తకాలతో గ్రంథాలయం, వారాం తపు రోజుల్లో సినిమాలు, జాతీయ, అంతర్జాతీయ ప్రీమియర్‌షోలు, అన్ని రకాల సినిమాలను ఇక్కడ వీక్షించవచ్చన్నారు. సాంప్రదాయ, పాశ్చాత్య రుచులతో ఫుడ్‌కోర్టును ఏర్పాటుచేశామని, అనేక రకాల దేశవిదేశీ వంటకాలను ఫుడ్‌కోర్టు పరిచయం చేస్తుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేం దుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఇక్కడి షాపింగ్ ల్యాండ్ ద్వారా దేశ విదేశాల్లోని కళారూపాలు, హస్తకళలు, బొమ్మలు, ఇతర సామాగ్రిని అందుబాటులో ఉంచినట్లు విఆర్‌రావు అవ్వాస్ పేర్కొన్నారు. సమావేశాలు, వివాహాది శుభకార్యాలకోసం ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయని ఆయన వివరించారు.

కులం కట్టుబాట్లపై రూతమ్మ సమరం

చదువుకున్నవాళ్లుసైతం కొన్ని కట్టుబాట్లు అధిగమించడానికి సంశయిస్తారు. కానీ చదువు లేదు.. ఆర్థిక స్తోమత అసలే లేదు. కుటుంబసభ్యులూ సహకరించలేదు. గ్రామమే కాదు, పరిసర ప్రాంతాల్లో ఉన్న వేలాది మంది సొంత కులం వారూ దూరమయ్యారు. కానీ, ఆమె మాత్రం తడబాటు పడలేదు. అధైర్యపడలేదు. తాను ఎదుర్కొన్న ఇబ్బందులు తన కులంలోని ఇతర మహిళలు పడకూడదని ఆమె నిర్ణయించుకుంది. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అండతో కుళ్లుతో నిండిన కులం కట్టుబాట్లపై తిరుగుబాటు ప్రకటించింది. వ్యక్తిగతంగా ఆమె విజయం సాధించింది. తనతో పాటు పెద్దసంఖ్యలో బాధితులనూ కదిలించింది. ఇది గుంటూరు జిల్లా పెద్దకూరపాడు మండలం 75 తాళ్లురు గ్రామానికి చెందిన రూతమ్మ విజయగాథ! తన అనుభవాలను వివరించింది. ప్రజాశక్తితోనూ మాట్లాడింది.

నేను నష్టపోయాను.... పంచాయతీ పెద్దల దాష్టికంతో నా కళ్ల ముందే 387 కుటుంబాలు కూలిపోయాయి.30 మంది అభం శుభం ఎరుగని పసికందుల పాణాలు గాల్లో కలిసిపోయాయి ... వీటిని ఎంత కాలం భరించను. తప్పుచేశామని కాలే గడ్డపారను పట్టుకోమంటారు. సలసల కాగే నూనెలో చేతులు పెట్టమంటారు. మీరు సెప్పండి.. కాలే కాలే గడ్డపారను పట్టుకుంటే సేతులు కాలవా... ఆడపిల్ల పుడితే మాదా తప్పు... ఆపరేషన్ చేసి బిడ్డను తీస్తే కాపురానికి పనికిరాదని వదిలేస్తే ఆ ఆడకూతురు ఏం చేయాలి... వాకిలి కెలుకుతున్న కోడిని తిడితే జరిమానా కట్టించారు ... కుల పెద్దలు పంచాయతీలో వసూలు చేసేవి ఒక్కోసారి లక్షల్లో కూడా ఉంటాయి. గుడ్ల నీరు కుక్కుకోవడం తప్ప ఏం చేయలేని స్థితి.... ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు నేను సంఘం అండతో ఉన్నాను. పంచాయతీ పెద్దలు కుల పంచాయతీలు పెట్టడానికి కొద్దిగా తగ్గుతున్నారు. లక్షల రూపాయలు జరిమానా వేయడానికి జంకుతున్నారు. ఆలిని వదిలేసే మగాళ్లు ఆలోచిస్తున్నారు. . ఆడవాళ్లం కూసింత ధైర్యంగా ఉన్నాము' గతాన్ని తలుచుకుంటూ ఐద్వా మహాసభల్లో రూతమ్మ చెప్పిన మాటలివి. చిన్నప్పుడెప్పుడో తండ్రికి జరిగిన అన్యాయం ఆమెకు ఇంకా గుర్తుంది. దాదాపు 1970వ దశకంలోనే ఆమె తండ్రి వద్ద పంచాయతీ పేరుతో 30 వేల రూపాయలు వసూలు చేశారు. కాలే గడ్డపారను పట్టుకుంటే చెయ్యి కాలడంతో తప్పు ఆయనదేనని తేల్చి డబ్బులు లేకపోతే కులపెద్దలు అప్పు ఇచ్చి మరీ వసూళ్లు సాగించారు. అప్పటినుండి ఈ పంచాయతీలపై తనలో అసహ్యం పెరిగిపోయిందని రూతమ్మ చెబుతారు. తమ కుటుంబాలు 50సంవత్సరాల క్రితం వరంగల్ జిల్లాలో బతక లేక గుంటూరు జిల్లాకు వలస వచ్చాయని సోది చెప్పడం కులవృత్తి అని ఆమె చెప్పారు. ప్రసుత్తం జిల్లాలో కారంపూడి, దుర్గి, మాచర్ల, గురజాల వేమూరు, నగరం, వెనిగండ్లలో విస్తరించి ఉన్నారని చెప్పారు. బాల్య వివాహాలు తమ తెగలో సాధారణమని, అధికారుల దృష్టికి రాకుండా కుల పెద్దలే గోప్యంగా వివాహ తంతు జరిపిస్తారని దీనికి ఏమీ సాక్ష్యాలు ఉండవని తెలిపారు. తనకు 9సంవత్సరాల వయస్సులో మేనమామతో పెండ్లి చేశారని, 14సంవత్సరాల వయస్సులోనే బిడ్డకు తల్లయ్యానన్నారు. బాలింత జబ్బు వచ్చిన తాను సోది చెప్పే వృత్తి చేయలేనని చెబితే తన భర్త కుల పెద్దల అండతో తనను వదిలివేశాడని చెప్పారు. కనీసంగా పురిటిలో బిడ్డను ఇవ్వమన్నా ఇవ్వలేదన్నారు. తాను పుట్టింటికి వచ్చేశానని తెలిపారు. ఆ .. బిడ్డ కూడా చనిపోయాడని చెప్పారు. ఇప్పుడు ఉండి ఉంటే 20సంవత్సరాలు నిండి ఇంజనీరు చదువుతుండే వాడని కన్నీళ్ల పర్యంత మయ్యారు. కుల పెద్దలు డబ్బు మత్తులో తన కుటుంబాన్ని నాశనం చేశారని విలపించారు. ఇలాంటివి ఎన్నో సంఘటనలు... నిత్యం చూస్తూ ... భరిస్తూ గడిపానని చెప్పారు. తనకు మళ్లీ పెళ్లి చేశారని అప్పటికి తన వయస్సు 17సంవత్సరాలని తెలిపారు. రెండో భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, అదే సమయంలో తనకు ఆడపిల్ల పుట్టిందని, దానిని పెంచడం బరువుతో కూడుకున్న పని అని తనను వదిలేశాడని చెప్పింది. 'కుల పంచాయతీలో తప్పు నాదని తేల్చారు.. చదువు లేక పోతే తెలుసు కోవాల.. ఆడ బిడ్డ పుడితే నేనా... కారణం... అందుకే విరక్తి వచ్చింది. బిడ్డను తీసుకుని బయటకు వచ్చాను.' అని చెప్పారు


సంఘం అండతో ముందుకు...

'చీటి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన వ్యక్తినుండి (కోర్టుదాకా కేసు నడిచింది) మహిళా సంఘం డబ్బులు ఇప్పించింది. దీనికి అమరావతి సిపిఎం నాయకులు సూరిబాబు అన్న సాయం చేశాడు. ఆయనే ఐద్వా జిల్లా కార్యాలయానికి నన్ను పిల్చకపోయాడు. అక్కడే సిపిఎం జిల్లా కార్యదర్శి రమాదేవిగారితో మాట్లాడాను. ఆమె మా సంగతులు పేపరోళ్లకి చెప్పింది. ఆ తరువాత టీవీ ఛానళ్లవాళ్లు మా ఊరు వచ్చారు. మా సంగతులు టీవీలో చెప్పారు. రాష్ట్రం మొత్తంగా ఉన్న మా కులపోళ్లు నామీద కత్తులు నూరారు. నేను కులానికి అన్యాయం చేస్తున్నానని నామీద విషం గక్కారు. పంచాయతీ పెట్టి తప్పు కట్టమన్నారు. నాతో పాటు మరో ముగ్గురం ఈ పంచాయతీలను బహిష్కరించాము. తప్పు కట్టేది లేదని తేల్చి చెప్పాం. ఇలా చెప్పినందుకు నాతో పాటు మరో ముగ్గుర్ని కులం నుండి వెలేశారు. మాతో మాట్లాడితే లక్ష రూపాయల జరిమానా విధించారు. మేము అమరావతిలో తల దాచుకున్నాము. విషయాన్ని ఐద్వా దృష్టికి తీసుకు వెళ్లాము. రమాదేవిగారు మమ్మల్ని కలెక్టర్ దగ్గరికి తీసుకు వెళ్లారు. ఆయన డిఎస్‌పి దగ్గరకు పంపారు. ఈ లోగా నామీద తప్పుడు కేసులు పెట్టారు. పెదకూరపాడు ఎస్ఐ పంచాయతీ పెద్దలతో సమావేశం పెట్టారు. నన్ను తప్పుడు దాన్ని చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఇదే మని ప్రశ్నించిన నా కూతుర్ని చావ బాదాడు. నన్ను భయపెట్టడానికి ఇంటిపై దాడి చేశారు. మరుగుదొడ్డిని పగలగొట్టారు. ఈ విషయం పేపర్లలో రావడంతో డిఎస్సీ , రమాదేవి గారితో 75తాళ్లూరులో పంచాయతీ పెద్దలతో సమావేశం వేశారు. పంచాయతీ పెద్దల్ని ఇలాంటి సంఘటనలు జరిగితే ఊరుకోమని హెచ్చరించారు. కుల పెద్దలు దానికి ఒప్పుకున్నారు. ' పోలీసోళ్లకి కుల పెద్దలు భయపడి ఇలాంటివి జరగకుండా చేస్తారని నేను అనుకోవడం లేదు.. వాళ్లు వాళ్లూ ఒకటే... నన్ను సంపుతామని ఫోనులో బెదిరించారు. ఇప్పుడు పంచాయితీల్లో వాటా ఇస్తామని రాజీకి రమ్మంటున్నారు. నాకిప్పుడు 38 సంవత్సరాలు. నేను పుట్టిన కాడినుండి పంచాయతీ పెద్దల తీర్పులతో నాశనమైన కుటుంబాలను చూస్తూ పెరిగాను. ఇక అలా జరగనివ్వను. ఇప్పుడు నాకు భయం లేదు. మేము సంఘం అండతో ఉన్నాం' అని రూతమ్మ చెప్పారు. సంఘంలో ఉండటం తనకు గర్వంగా ఉందని ఆమె చెప్పారు. కుల పంచాయతీలతో బాధలు పడ్డ పలువురు మహిళలు ఇప్పుడు రూతమ్మ దగ్గరకు వస్తున్నారు. మహిళా సంఘం అండతో ఆమె ఇప్పుడు ఆ సమస్యలు పరిష్కరిస్తోంది.



నాగార్జునా సాగర్‌లోని మ్యూజియం

బౌద్ధ నాగరికతకు దర్పణం నాగార్జునకొండ మ్యూజియం



ప్రపంచంలోనే రెండో ఐలండ్ మ్యూజియంగా ఖ్యాతిపొందిన నాగార్జునకొండ మ్యూజియం బౌద్ధ నాగరికతకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. నిత్యనూతన సోయగాలను విరజిమ్మే కృష్ణమ్మ ఒడిలో పొదిగిన ఓ చిన్న పర్వతంపై ఈ మ్యూజియం నెలకొని ఉంది. విజయపురిసౌత్‌కు 14 కిలోమీటర్ల దూరంలోని ఈ మ్యూజియాన్ని సందర్శించాలంటే లాంచిలో నదీజలాల మధ్య పయనించాల్సిందే. సుమారు 45 నిమిషాలపాటు సాగే ఈ ప్రయాణంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ పులకరింతకులోనుకావచ్చు. చిరు అలలు, పర్వతాలు, ఎగసిపడే మత్స్యాల మధ్య ప్రయాణం ప్రతి పర్యాటకుడికి మరపురాని మధురానుభూతి కలిగిస్తుందనటం అతిశయోక్తి కాదు. భారత ప్రభుత్వం కృష్ణానదికి అడ్డుగా ఆనకట్ట నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ఈ లోయలోని ప్రాచీన అవశేషాలను ముంపునుండి రక్షించేందుకు పురావస్తు శాఖ ప్రత్యేక తవ్వకాలు ప్రారంభించింది. 1921-31, 1954-60 మధ్య కాలంలో విస్తృతంగాయ జరిగిన తవ్వకాల్లో వైదికమత నిర్మాణాలు, నివాస గృహాలు, అనేక అవశేషాలతోపాటు ప్రాచీనకాలం నాటతి మనుష్యులు వాడే లోహపు పాత్రలు, మట్టిపాత్రలు బయల్పడ్డాయి. ఈ ప్రాంతమంతా నవశిలాయుగపు సంస్కృతితో నిండి ఉన్నట్లు తవ్వకాల్లో వెల్లడైంది. తొలి, మధ్య, మలి శిలాయుగపు స్మృతుతులు క్రమానుగతంగా ఇక్కడా విర్ధిల్లినట్లు రుజువైంది. ఇక్కడ లభ్యమైన శాసనాలు, నాణేలలను అనుసరించి మఠరి పుత్రవీర పురషదత్తుడు, వశిష్ఠపుత్ర వేహువుల చాందమూలుడు, వశిష్ఠ పురురుద్రపురషదత్తుడు ఇక్ష్వాకుల వంశాన ఖ్యాతినార్జించినట్లు వెల్లడైంది. కృష్ణానది లోయలో ఇక్ష్వాక వంశీకుల పాలన వందేళ్లకుపైగా సాగినట్లు తెలుస్తోంది. ఆనాటి చారిత్రక ఆధారాలనెన్నింటినో ఈ మ్యూజియంలో భద్రపరిచారు. ప్రపంచంలో బౌద్ధమతానికి జీవంపోసి, మహాయచాన సిద్ధాంత ప్రవక్తగా కీర్తిగడించిన ఆచార్య నాగార్జునుడి పేరుతో ఉన్న ఈ మ్యూజియాన్ని 1966, ఏప్రిల్ 23న అప్పటి భారత ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి ఎం.జి.బగ్లా ప్రారంభించారు. ఈ బౌద్ధమ్యూజియంలో ప్రదర్శించే వస్తువులను నాలుగు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో విశిష్ట వస్తువులు అంటే బంగారు ఆభరణాలు, నాణేలు, గాజులు, కరకండికలు, బుద్ధదేవుని విగ్రహం, రాతియుగంలో వాడిన సాధనాలు, మొఘులాయి కాలంనాటి సమాధులు ఉంటాయి. రెండో భాగంలో పూర్వం స్థూపాలంకరణలో వినియోగించిన బుద్ధుని జీవిత సన్నివేశాలు, జాతక కథలు, చలువరాతి శిలాఫలకాలు, మణ్మయ శిల్పాలు, పాత్రలు, రాతప్రతులను ఉంచారు. మూడో భాగంలో జలాంతర్గతమైన లోయ, కుడ్యపేటికలతో సూక్ష్మంగా తయారుచేసినయ ప్రతిరూపాలు ఉన్నాయి. నాలుగో భాగంలో స్థూప, వాస్తుఫలకాలు, అర్ధగోత్ర ఫలకాలు, ఇక్ష్వాకుల కాలంనాటి స్తంభాలు, మధ్యయుగంనాటి శిల్పాలు ఉన్నాయి. సుమారు 23 చ.కిలోమీటర్ల వైశాల్యం ఉన్న కొండపై నిర్మించిన ఈ మ్యూజియాన్ని బౌద్ధమతానికి చెందిన భూటాన్, చైనా, జపాన్ తదితర దేశాలకు చెందిన విదేశీ యాత్రికులు తరచూ సందర్శిస్తుంటారు. భూటాన్ రాజు జక్మి హాంగ్‌ఛూర్ ఈ మూజియాన్ని సందర్శించి మరో జన్మంటూ ఉంటే ఈ గడ్డపైనే పుట్టించమని వేడుకున్నారట. ఆర్కియాలజీ చదివే విద్యార్థులకు ఈ మ్యూజియం, ఇందులోని వస్తు సంపద, సమాచారం ఎంతో తోడ్పడుతుంది.

వసతులుండవు... ఎగుమతికి అనుమతులు రావు

మరింత దయనీయంగా మత్స్యకారుల బతుకులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పాలకులు మారుతున్నప్పటికీ తీరప్రాంతంలో మత్స్యకారుల పరిస్థితి మారకపోగా మరింత దయనీయంగా తయారైంది. మత్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిస్థాయిలో వారిదరిచేరడంలేదు. దీంతో సముద్రసంపదపై ఆధారపడే జీవించేవారి బతులుకు అగమ్యగోచరంగా మారాయి. రేపల్లె, నిజాంపట్నం మండలం సుమారు 15వేల కుటుంబాలకుపైగా మత్య పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రధానమైనది నిజాంపట్నం హార్బర్. దీనిద్వారా 150మెకనైజ్డ్ బోట్లతో ఐదువేల కుటుంబాలు బతుకుతున్నాయి. వీరుగాక ఐదువేల మందివరకూ చిన్నచిన్నబోట్లతో చేపలవేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నారు. మరబోట్లద్వారా చేపలవేట చేయాల్సి ఉండటంతో అధికఖర్చు, ఆదాయం తక్కువ కావడంవల్ల జీవనాధారం జరగకపోవడాన్ని గుర్తించిన ప్రభుత్వం, డీజిల్ ఆయిల్ రాయితీని కల్పించింది. గత ఆరేళ్లుగా అమలులో ఉన్న ఈరాయితీ మూడేళ్లుగా నిధులు మంజూరుకాకపోవడంతో బోటుల యజమానులు సముద్రవేటకు పంపలేని పరిస్థితి ఎదురవుతోంది. ఈ ఆయిల్ రాయితీ ద్వారా బోట్ల యజమానులు కొంతవరకూ నష్టాలను పూడ్చుకుంటున్నప్పటికీ హార్బర్‌లో చేపల నిల్వకు సరైన వసతులులేక ఎగుమతులకు అవకాశం లేకపోవడంతో చేపదెబ్బతిని నష్టాలను చవిచూడాల్సి వస్తోందని బోట్ల యజమానులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సముద్రంపై ఆధారపడి జీవించేవారు, మరో పనిని చేయలేక వచ్చినవరకూ అందుకుని దీనితోనే జీవిస్తున్నామని పరిశ్రమలో పనిచేసే మత్యకారులు వై.లక్ష్మి, ధర్మారావు, వీరలక్ష్మిలు వాపోయారు.ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందటానికి ప్రతిఒక్కరికీ సంఘ సభ్యత్వం తప్పనిసరి. కాని ఈ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉండటంవల్ల సభ్యత్వనమోదు, రెన్యూవల్‌కాని జరగడంలేదు. దీంతో ఆయిల్ రాయితీలు, విపత్తుల సమయంలో ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందటంలేదని, దీనిపై అధికారులు కూడా తమకు అవగాహన కల్పించటంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. హార్బర్ అభివృద్ధికి ఇదేప్రాంతానికి చెందిన మంత్రి కృషిచేస్తున్నప్పటికీ నిధుల లేమితో అభివృద్ధి ముందుకు సాగడంలేదని మొగదారమ్మ తల్లి మెకనైజ్డ్ ఫిషింగ్‌బోట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోపిదేవి శ్రీనివాసరావు చెప్పాడు. కనీస సౌకర్యాలు లేని పరిశ్రమ

మత్స్య పరిక్రశమలోపనిచేసే కార్మికులలో నూటికి 30శాతం పైగా మహిళలపైనే కుటుంబాలు గడుస్తున్నాయి. కాని మహిళలకు పనిలో అవిసరమైన చేతి తొడుగులుకానీ, సమయపాలన కానీ లెకపోవడమే కాక కనీస వేతనం కూడా అందడం లేదు. దాదాపు 47కిమి విస్తరించిన తీర ప్రాంతం వేటకు అనుకూలంగా ఉండటం వలన కాకినాడ, విశాఖపట్నం చెన్నై తదితర ప్రాంతాలనుండి మత్స్యకార్మికులు అధిక సంఖ్యలో ఇక్కడికి వలసలువస్తుంటారు. అయితే కోస్తాకారిడార్ కారణంగా మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు తగ్గి ఏర్పడి సముద్రంలో కాలుష్యంతో వేటచేసిన చేపలు ఎక్కువకాలం నిల్వఉండడంలేదని కార్మికులు వాపోతున్నారు. ముఖ్యంగా కార్మికులలో నెలకొన్న నిరక్షరాస్యతతో బతుకులు ఛిద్రం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్య పరిశ్రమపై ఆధారపడి జీవించేవారికి కనీసం జీవిత బీమా కల్పించాలన్నా ప్రభుత్వ యోచలను కూడా అమలు పరిచే పరిస్థితి కన్పించడంలేదు. సముద్రంతోపాటు చింకలు, నదుల్లో మురుగు కాల్వల మీద చేపలు వేటాడే కార్మికులకు కాపు వలలు, విసురు వలలతో పాటు గతంలో కార్మికులకు ఉపాధి కలిగేది. కాని నేడు అందుకు భిన్నంగా ఈ ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి లేకపోగా సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నామని ఈ పరిశ్రమను వదిలి ఇతర కూలి పనులకు వెళ్లాల్సొస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ మార్కెట్లో విదేశీ మారక ద్రవ్యాన్ని దేశానికి అందించిన రొయ్యల సాగూ క్షీణించడంతో ఈ ప్రాంతంలో మత్స్య రైతులు తీవ్రంగా నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. దీనికి అవసరమైన రొయ్యల విత్తనోత్పత్తి కేంద్రాలు దానిపై పరిజ్ఞానాన్ని రైతులకు అందించడంలో ప్రభుత్వం వెనకబడిందని విమర్శలున్నాయి. ముఖ్యంగా ఆక్వా పరిశ్రమలో పనిచేసే మహిళలకు కనీస వేతనం లేకపోవడమే కాక వారి కవసరమైన సదుపాయాలు కల్పించడంలో అటు యజమానులతోపాటు ప్రభుత్వమూ చర్యలు తీసుకోవడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మత్స్య కార్మికుల జీవితాలు అగమ్య గోచరమవుతున్నాయి. వీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అనేక మార్లు ప్రజా సంఘాలు ఆందోళన బాట పట్టినప్పటికీ పాలకులకు చీమ కుట్టినట్లుకూడా లేదనడానికి నిరూపణగా ఈ తీర ప్రాంతం కన్పిస్తోంది. ఇప్పటికైనా వీరికి జీవిత బీమాతో పాటు కనీస వేతనం, కార్మికులుకు లైఫ్ జాకెట్లు, మహిళలకు చేతి తొడుగుల వంటి పరికరాలను అందించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాయితీలు, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు జరగకపోతే తీర ప్రాంతాల్లో ఆక్వా పరిస్థితి మాదిరి మత్స్య పరిశ్రమా పతనమయ్యే ప్రమాదముందని దీనిపై పాలకులు స్పందించాలని కార్మికులు కోరుతున్నారు.




రొయ్యలు వలుస్తున్న కార్మికులు, నిజాంపట్నం హార్బర్

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర

1940 నుంచి 1960 తర్వాత ఉమ్మడి కమ్యునిస్టు పార్టీ చీలిక దాకా తెనాలి అసెంబ్లీ నియోజక వర్గంలోనూ, తాలూకాలోనూ కమ్యునిస్టు, కాంగ్రెస్ పార్టీలు నువ్వానేనా అన్నరీతిలో ఉండేవి. స్వాతంత్ర్య పూర్వమే ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెనాలి అసెంబ్లీ (తెనాలి-రేపల్లె ప్రాంతం కలిసి ఉండేది) ఏకైక కమ్యూనిసుటు శాసన సభ్యుడుగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విజయం సాధించారు. 1952లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు రావి అమ్మయ్య కమ్యూనిస్టు పార్టీ తరుపునే పోటీ చేసి గట్టిపోటీనిచ్చారు. తెనాలి మున్సిపాల్టీలో బలమైన ప్రతిపక్షంగా ఉండేది. 62లో కమ్యూనిస్టు పార్టీ చీలికతో పార్టీ అనేక అటుపోట్లను ఎదుర్కొంది. గుంటూరు జిల్లాలో మొదటిగా ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ శాఖలలో తెనాలి ఒకటి. 1934లో తెనాలిలో పోలేపెద్ది నరసింహమూర్తి నాయకత్వాన శాఖ ఏర్పాటు చేశారు. 1933-34లో బెనారస్ విశ్వవిద్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు, పులవపుల శివయ్యలు చదువుకొని కమ్యూనిస్టు విధానాల పట్ల ఆకర్షితులై తెనాలి వచ్చి పార్టీకి పునాదులు వేశారు. మొదటి శాఖలో తుమ్మల వెంకట్రామయ్య, కొత్త సత్యనారాయణ, ముత్తెలి మాధవాచార్య ఉండగా సంవత్సరం తరువాత పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పోలెపెద్ది కృష్ణమూర్తి, కాకుమాను నారాయణ వంటి వారు దీనిలో చేరారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేదం ఉండడంతో 1942 దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించేవారు. తెనాలి ప్రాంతంలో అప్పటికే మాకినేని బసవపున్నయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో పనిచేసే వారు. బహిరంగంగా కమ్యూనిస్టులుగా బయటకు వచ్చిన వారు కొందరైతే, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగాను, రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను పనిచేసిన రావి అమ్మయ్య లాంటి వారు బసవపున్నయ్య సహకారంతో కమ్యూనిస్టులుగా మారి పట్టణంలో విశేష కృషి చేశారు. తెనాలి ప్రాంతంలో పార్టీ నిర్మించిన వారిలో మాకినేని బసవపున్నయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, కొరటాల సత్యనారాయణ, పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మ, చుక్కపల్లి నర్సయ్య, తుమ్మల వెంకట్రామయ్య, మొత్తెలి మాధవాచార్య, కాబోతు రామస్వామి, కోగంటి కోటయ్య, కొత్త వెంకటరత్నం, గొరికపూడి జోసఫ్, పి.రంగారావు, కొసరాజు సీతారామయ్య, ఎంవి.సుబ్బారావు, రావి అమ్మయ్య, కొండపనేని రామారావు, కొండపనేని రంగారావు, జంపాల పాణి, నిమ్మగడ్డ రత్తయ్య, కోటిపల్లి భాస్కరం, కంచర్ల కోటయ్య, ఊరబండి ఆచారి, కోట వెంకటరత్నం, నాగళ్ళ బాపయ్య, తుమ్మల వెంకటసుబ్బయ్య, పందిపాటి ఆశీర్వాదం ఉన్నారు. పలువురు మహానాయకులు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. తెలంగాణా సాయుధ పోరాటంలో హైదరాబాద్‌లో కొరియర్‌గా పనిచేసిన పరుచూరి నాగేశ్వరరావు తర్వాత తెనాలి పార్టీ నిర్మాణంలో భాగస్వామై సిపిఎం ఆవిర్భవించిన తర్వాత తాలూకా పార్టీకి నాయకత్వం వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం ఉద్యమం తెనాలిలో సాగింది. కమ్యూనిస్టులు తెనాలి ప్రాంతంలో దేశభక్తి పాటలతో పాటు, కళా సాహిత్య రంగాల్లో గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల్లో ముందుభాగాన ఉండి నడిపించారు. బాల్య వివాహ వ్యవస్థను వ్యతిరేకించి స్త్రీలకు చదువుకునేందుకు సమానహక్కులు కావాలని ఆ కాలంలో పోరాటాలు నిర్వహించారు. నిర్బంధాలను తట్టుకుని 'మా భూమి' నాటకాన్ని ప్రదర్శించారు. బుర్ర కథ దళాలు, ఇతర కళలను ప్రోత్సహించారు. మా భూమిలో నటించిన జమున సినీ రంగంలో రాణించారు. మోటూరి ఉదయం నాయకత్వాన బుర్రకథ దళంలో తెనాలికి చెందిన మహిళలు సభ్యులుగా ఉండేవారు. అదే విధంగా ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునేవి. తెలంగాణా సాయుధ పోరాటం రోజుల్లో తెనాలి ప్రాంతంలో తీవ్ర నిర్బంధకాండ సాగింది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మని గుంటూరులో, కంచర్లపాలెం గ్రామానికి చెందిన చెక్కపల్లి నర్సయ్యని పట్టుకెళ్ళి కొండపల్లి కొండల మీద చంపినట్లు పెద్దలు చెబుతారు. కమ్యూనిస్టుల స్థావరంగా భావించిన పెద్దలు చెబుతారు. కమ్యూనిస్టుల స్థావరంగా భావించిన పోలీసులు పాలపర్రు గ్రామానికి చెందిన యువకుడు బొందలపాటి అమ్మయ్యను తీసుకొచ్చి సుల్తానాబాద్ వద్ద కాల్చి చంపారు. రావి అమ్మయ్య వంటి వారు రహస్యంగా ఉంటారని పోలీసులు భావించి భయపడేట్లు చేయడానికి వీలుగా తన పేరు కల్గిన వ్యక్తిని కాల్చి చంపినట్లు రావి అమ్మయ్య తన అనుభవాలలో రాసుకున్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెనాలి నియోజక వర్గం రేపల్లె కలిసి ఉండేది. 1952లో కాంగ్రెస్ పై కృషికార్ లోక్‌దళ్ పార్టీ పోటీచేయగా 1955, 1962లో కమ్యూనిస్టు పార్టీ తరపున రావి అమ్మయ్య పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి ఆలపాటి వెంకట్రామయ్యకు గట్టి పోటీనిచ్చారు. 1967లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన సిహెచ్.శివరామచౌదరికి మద్దతు వచ్చింది. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుగా పేరు ప్రకటించింది. తెనాలలోనే 1964లో పార్టీ ప్లీనం సమావేశాలు తెనాలి చెంచుపేటలోని ఒక రైస్‌మిల్లు ఆవరణలో జరిగాయి. ఈ సమావేశంలో ముజఫర్ అహ్మద్, సూర్జిత్, జ్యోతిబసు, ఎకె.గోపాలన్, సుందరయ్య, బసవ పున్నయ్య, ప్రమోద్‌దాస్‌గుప్తా వంటి మహాయోధులంతా పాల్గొన్నారు. చివరి రోజున మార్కెట్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ప్లీనం సమావేశాల అనంతరం సుందరయ్య, పరుచూరి నాగేశ్వరరావును వెంటబెట్టుకుని సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ చీలిక, ఉగ్రవాదుల ప్రభావం నుంచి పరుచూరి నాగేశ్వరరావు, గుదిబండి శివబసివిరెడ్డి, తుమ్మల వెంకటసుబ్బయ్య, పందిపాటి ఆశీర్వాదం, కోట వెంకటరత్నం, గుదిబండి నాగిరెడ్డి, పఠాన్ మస్తాన్‌ఖాన్, రాచాబత్తుని నాగేశ్వరరావు వంటి వారు పార్టీని నిలబెట్టుకునేందుకు కృషి చేశారు. ఉమ్మడి పార్టీగా ఉండగా రేవేంద్రపాడులో రాష్ట్ర మహాసభలు, 1954లో చిలువూరులో మహిళా సంఘం రాష్ట్ర మహాసభ జరిగింది. 1970 తరువాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు రెండుసార్లు తెనాలిలోనే జరిగాయి. 1970లో లంక భూములు పాటల పోరాటం ద్వారా ఆపింది. పరుచూరి నాగేశ్వరరావు దీర్ఘకాలం డివిజన్ బాధ్యతలు చూశారు. 1984, 86, 96,98 తాలూకాలో జరిగిన కూలి పోరాటాలలో నాయకత్వం వహించి విజయం సాధించారు. అనేక గ్రామాల్లో సంబంధాలు కొనసాగిస్తూ ఉద్యోగ, కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. చైతన్యవంతులైన తెనాలి ప్రాంత ప్రజలు వామపక్ష ఉద్యమాలకు ఎప్పుడూ బాసటగా వున్నారు. ■



ఆణిముత్యం.. భారతరత్న 'మోక్షగుండం'



విశ్వేశ్వరయ్య జన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్స్‌డే ఉత్సవం జరుపుకోవడం ఎంతైనా సమంజసం. ఎన్నో విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రసాదించాయి. 1955లో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రదానం చేసినందుకు జాతియావత్తూ గర్వించింది. 1962 ఏప్రిల్ 12న ఆయన తుదిశ్వాస వదిలారు. విశ్వేశ్వరయ్య సాంకేతిక రంగంలో, పారిశ్రామిక రంగంలో సాధించిన విజయాలు నేటి ఇంజనీర్లకు ఏప్పటికీ మార్గదర్శకాలు.

ఈ విశాల విశ్వంలో ప్రతిక్షణం కోట్లకొలదీ జన్మిస్తున్నారు. పుట్టినవారందరూ పేరుప్రఖ్యాతులు గడించలేరు. వారిలో ఏ కొందరో వేళ్లమీద లెక్కపెట్టగలిగినంత మంది మాత్రమే మహాపురుషులుగా రూపొంద గలుగుతారు. కొందరు గొప్పవారుగా జన్మిస్తారు. కొందరు గొప్పతనాన్ని సాధిస్తారు. కొందరికి గొప్పతనం ఆపాదించబడుతుంది అంటాడు షేక్‌స్పియర్. గొప్పవారుగా జన్మించిన వారు కొందరే. గొప్పతనం ఆపాదించబడినా దానిని ఎంతోకాలం నిలుపుకోలేని వారుంటారు. గొప్పతనాన్ని వాస్తవంగా సాధించినవారే గొప్ప. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన చరిత్రను తానే నిర్మించుకున్న గొప్ప వ్యక్తి.

సెప్టెంబర్ 15వ తేదీ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఇంజనీర్స్ డే వేడుకలు అన్ని శాఖల్లోని ఇంజనీర్లు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు, ఆనాటి జలయజ్ఞం గురించి ఆలోచన చేసి అనేక విధములైన ఇరిగేషన్‌కు సంబంధించిన నీటి స్టోరేజి అక్విడెక్టులు, డ్యాముల నిర్మాణం చేపట్టి తిరుగులేని మహామేధావిగా ప్రపంచం మెచ్చిన ఇంజనీరుగా పేరు ప్రఖ్యాతులు గావించారు. ఆయన నడివడి, సమయపాలన, వేషాధారణకు పాశ్చాత్యులే అచ్చెరువంది శ్లాఘించిన సందర్భాలు కోకొల్లలు. ఆయన పర్యవేక్షణలో నిర్మితమైన కొన్ని జలసంబంధిత కట్టడాలు. కావేరి నదిపైన కట్టిన కృష్ణాసాగర్ డ్యామ్, బాంబేలోని పలు డ్యాములు నేటికి మానవ నిర్మిత సాక్ష్యాలుగా చెక్కు చెదరకుండా పని చేస్తున్నాయి.ప్రతి అణువులోను నాడు, నేడు, రేపు సాంకేతిక పరిజ్ఞానమే కావల్సి వస్తుంది కాబట్టి, ప్రతి ఇంజనీరుకూ ప్రతి రంగంలో ప్రాముఖ్యత ఉన్నది. కావున బాధ్యత గుర్తెరిగి నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.మానవ నిర్మితమైన కట్టడాలు శిథిలావస్థకు చేరుకొన్నవి చాలా ఉన్నాయి. ప్రజలు కూడా వీటి పరిరక్షణకు నడుంబిగించాలి. ధర్నాలు, రాస్తారోకోలు వీటి కోసం మన కోసం, మన సంపద కోసం మొదలుపెడితే బాగుంటుందేమో. ఈ రోజు భారతదేశంలో ఉన్న ఇన్ని లక్షల మంది ఇంజనీర్లు ఘనంగా చెప్పుకునే ఈ రోజున ప్రజలు, అధికారులు, అన్ని రంగాల్లోని ప్రముఖులు మన పర్యావరణ రక్షణకు కొన్ని కనీస జాగ్రత్తలు పాటించి మన ముందు తరాల వారిని రక్షించుకుందాం.ఈ భూమి మానవునికి కావాల్సిన సమస్త అవసరాలన్నీ సమకూరుస్తుంది. ఉదా : మనుగడకు ప్రాణాధారమైన నీరు, కరెంటు ఉత్పత్తికి కావాల్సిన బొగ్గు, హహనాలకవసరమైన ఇంధనం, ఆ దేశ ఆర్థిక సమతుల్యతకు అవసరమైన బంగారం ఇలా ఎన్నో... ఏదైనా కూర్చొని తింటే కొండలైనా కరుగుతాయి. మన నిర్లక్ష్యం మన ముందుతరాల వారికి 'చేతిలోచిప్ప' పెడుతుంది. ఈ రోజే ప్రారంభించండి. మన కింకర్తవ్యం భూమి. మనకిచ్చే నీటిని జాగ్రత్తగా వాడుదాం. ప్రకృతి మనకిచ్చే నీటిని జాగ్రత్త చేద్దాం మరియు ఇంకుడు గుంతల ద్వారా భూమిలోనికి పంపుదాం. ఎన్‌హెచ్-5 (చెన్నయ్ టు కలకత్తా) పేరుతో అనేక విస్తరణలు వీటి కోసం ఉన్న చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్నారు. ప్రజలు వీటి కోసం బంద్‌లు చేయండి. రాస్తారోకోలు చెయ్యం కోట్ల సొమ్ము ఖర్చుపెట్టి మన సౌకర్యాలు మెరుగు పర్చుకొంటూనే పర్యావరణాన్ని రక్షించుకోండి. అధికారులు కూడా తీవ్రంగా స్పందించాలి. భూమికి అందరూ సమానం రాజకీయ నాయకులైనా, ఎస్సీ, ఎస్టీ, బిసి అగ్రవర్ణాలు అనే తేడా లేదు. అందుకనే వాడే ప్రతినీటికి లెక్కుండాలి. బీద గొప్పా తేడాలేకుండా చూడాలి. మనిషి చేసే వ్యర్థ ప్రయోజనాలు (ఉదా : వీధి కుళాయికి ట్యాపు ఉండదు. ఎవరూ పట్టించుకోరు. ఇంటిలో నీటి కనెక్షన్ ఉందా బాధ్యతారహితంగా ట్యాంకు కనెక్షన్‌కు ట్యూబ్ బిగించి కార్లు కడుగుతూ... ఇలాంటివి) ఆపాలంటే కొన్ని కఠిన నిబంధనలు పెట్టాలి. ప్రతి ఇంటికి నీటి కనెక్షన్‌కు మీటరు బిగించాలి. బోరు కనెక్షన్‌కి కూడా పర్‌క్యాపిటీ బేసిస్ మీద లెక్కవేసి మీటర్ బిగించి వాడుకను నియంత్రించాలి. ఇది కొన్నాళ్ల తర్వాతైనా తప్పదు. ఇప్పటి నుంచే ఆచరిస్తే కొన్నాళ్లు ఇబ్బందులు తప్పవచ్చు.

cmyk

బ్రిటీష్‌వారికి వణుకుపుట్టించిన పల్నాటి బెబ్బులి కన్నెగంటి

ప్రజాశక్తి - దుర్గి

పల్నాడులో కన్నెగంటి పేరువింటేనే బ్రిటీష్ అధికారులకు వెన్నులో వణుకుపుట్టేది. తెల్లజాతి ప్రభుత్వానికి సింహస్వప్నమై కన్నెగంటి హనుమంతు పుల్లరి ఉద్యమం నడిపి వారి తుపాకీగుండ్లకు ఆహుతయ్యాడు. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో హనుమంతు వీరగాథ ఒక ఉజ్వలఘట్టంగా రూపొందింది. సిరిసంపదలకు నిలయమై వెలసిల్లిన దేశం భారతదేశం. పరాయికుక్కల కసాయిపాలనలో వారికబంధహస్తాలలో చిక్కిన భరతమాతను విడిపించేందుకు ఎందరో దేశభక్తులు అహర్నిశలు శ్రమించారు. తరతరాల పరపీడనకు చరమగీతంపాడి, చిరకాల మధురస్వప్నం స్వాతంత్ర్యం సాధించుకోవాలని వీరకిషోరాలు కత్తులతో పోరాటాలు చేశారు. తెల్లవాడి తుపాకిగుండ్లను పూలచెండులాగా ఉరికొయ్యలను ఉయ్యాలలాగా ఆహ్వానించారు. స్వేఛ్ఛా వాయువుల కోసం రగిలే సమరజ్వాలాగ్నికి సమిదలయ్యారు. ఈకోవకు చెందినవారిలో పల్నాడు బెబ్బులి ఒకరు.

కన్నెగంటి జననం

దుర్గి మండలంలోని మించాలపాడు గ్రామంలో వెంకటప్పయ్య, అచ్చమ్మ దంపతులకు 1870లో కన్నెగంటి హనుమంతు జన్మించారు. పుట్టింది వ్యవసాయ కుటుంబంలోనైనా చిన్నప్పటినుంచే నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్నారు. మొట్టమొదటిసారిగా 1920లో 'సహాయ నిరాకరణ' ఉద్యమానికి పిలుపు ఆయన తెల్లవారికి ఎదురుతిరిగేందుకు దోహదపడింది. నిరాకరణ ఉద్యమానికి ముందు పల్నాడులో 91 గ్రామాలుండేవి. తాలుకా స్థాయిలో లక్షా 92 వేల 39 మంది జనాభా ఉన్నారు. వేలాది ఎకరాలు సారవం తమైన భూమిలో ఉన్నా ప్రజలు కూటికి, గుడ్డకు అల్లాడుతూనే ఉండేవారు. పల్నాడులో అప్పటికీ, ఇప్పటికీ వ్యవసాయం వర్షాధారంగానే సాగుతోంది.

ప్రజల దీనస్థితి

వర్షం కోసం ఆధారపడడంతో సకాలంలో వర్షాలు పడక కరువు, కాటకాలు సంభవించేవి. పొలాలు పండిన, ఎండిన బ్రిటీష్ వారికిమాత్రం శిస్తులు చెల్లించక తప్పేదికాదు. ప్రజలను రాబంధుల్లా పీక్కుతినేవారు. ఫారెస్టు గార్డులు శృతిమించి పశువులకు రెండురూపాయలచొప్పున పుల్లరి చెల్లిస్తేనే గేదెలను మేతకోసం అడవికి పంపుతామని బెదిరించేవారు. బ్రిటీష్ పాలకుల ఆగడాలను అరికట్టేందుకు పుల్లరి చెల్లించవద్దని ప్రజలకు పిలుపునిచ్చిన మొట్టమొదటి వీరుడు కన్నెగంటి హనుమంతు. 'నారుపోశావా.. నీరుపెట్టావా.. కోతకోశావా.. కుప్పనూర్చావా.. ఎందుకు కట్టాలిరా పుల్లరి' అనే హనుమంతుపై బ్రిటీష్ ప్రభుత్వం కక్షగట్టింది. మరోవైపు హనుమంతు ప్రజలను చైతన్యపరుస్తూ అధికారులకు అన్ని సహాయసహకారాలను నిలిపివేయాలని కన్నెగంటి ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంకెన్నాళ్లు ఈబానిస సంకెళ్లు ఎదురుతిరిగితే పోయేదేముంది బానిససంకెళ్లు తప్ప అని ప్రజలను చైతన్యపరిచేవాడు.

మిలటరీ దాడులు

పల్నాడులో సమర్థవంతంగా జరుగుతున్న సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బ్రిటీష్ ప్రభుత్వం మిలటరీ దళాలను దింపి దాడులకు పాల్పడింది. ఈ సందర్భంగా రామాపురం, జెట్టిపాలెం, జంగమహేశ్వరపురం గ్రామాల్లో మొదటిగా దాడిచేసి ఇళ్లల్లోకి చొరబడి ప్రజల ధన, మాన, ప్రాణాలను దోచుకున్నారు. అయినా ప్రజలు భయపడకుండా శిస్తు చెల్లింపు, నిరాకరణ ఉద్యమం కొనసాగించారు. చివరికి ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో అప్పటి బ్రిటీష్ ప్రభువు రూధర్‌ఫర్డ్ కన్నెగంటికి ధనాశచూపించి ఉద్యమంనుంచి వైదొలగాలని ప్రబోభపెట్టాడు. హనుమంతు లొంగకపోవడంతో కోలగుట్ల కరణం సదాశివయ్యను రాయభారిగా పంపారు. ఉద్యమం నుంచి విరమించుకుంటే నిన్ను జమిందారును చేస్తామంటూ ఆశ చూపారు. బ్రిటీష్‌వారికి అనుకూలంగా ఉండాలని కరణం చెపుతూంటే హనుమంతు రక్తం ఉడికిపోయింది. 'ఉద్యమం నా ఊపిరి, ప్రజలే నాసర్వస్వం ఉద్యమం విరమించుకునే ప్రశ్నేలేదని' కరణంపై తిరగబడ్డాడు.

మిలటరీకి వణుకుపుట్టించిన కన్నెగంటి బెబ్బులి


125 కుటుంబాలు ఉన్న మించాలపాడుకు మూడువైపులా కొండలు, ఒకవైపు దట్టమైన అడవి ఉంది. 1922 ఫిబ్రవరి 22న మహాశివరాత్రి వేడుకల్లో ప్రజలు ఆనందోత్సవాల్లో ఉండగా తెల్లదొరలు వందమంది మిలటరీ దళంతో మించాలపాడు బయల్దేరారు. కోలగుట్ల కరణం సదాశివయ్య, దుర్గి ఎస్ఐ రాఘవయ్య మిలటరీ దళాలను అనుసరించారు. అదేసమయాల్లో ఊరికి దక్షిణభాగంలోని కొండలోయల్లో పశువులు నీటికోసం వచ్చాయి. గేదెలను ముట్టడించి మిలటరీ దళాలు ముటుకూరు చేరుస్తుండగా హనుమంతు అల్లుడు పసుపులేటి చిన్నయ్య అడ్డుతగిలి పశువులను వదిలిపెట్టాలని కోరాడు. పోలీసులు తుపాకి మడమతో అతన్ని తీవ్రంగా కొట్టి హింసించారు. ఆగ్రహించిన పశువుల కాపరులు మిలటరీపై తిరగబడ్డారు. లాఠీఛార్జ్ చేసి పశువుల కాపరులను చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న హనుమంతు నిరాయుధుడిగా మిలటరీతో యుద్ధం చేసేందుకు బయల్దేరాడు. ఆయనతో ప్రజలు కూడా వచ్చారు. ఆరడుగుల ఎత్తు.. విశాలమైన ఛాతీ.. దట్టమైన కోరమీసం.. బలిష్టమైన బాహువులు.. కలిగి తలపాగా చుట్టి వస్తున్న కన్నెగంటిని చూడగానే మిలటరీ దళాల వెన్నులో వణుకుపుట్టింది. అదిగమనించిన కోలగుట్ల కరణం సదాశివయ్య దగ్గరకు వస్తే ఎవ్వరిని బతకనివ్వడు కాల్చడంటూ మిలటరీ దళాలను ఉసిగొల్పాడు. దీంతో హనుమంతుపై మిలటరీ దళాలు తుపాకీ గుళ్లవర్షం కురిపించాయి. బులెట్ దూసుకుపోవడంతో హనుమంతు పొట్ట కుడి భాగాన్ని చీల్చుకుని రక్తం కాల్వలా పారింది. ఈ సంఘటనలో హనుమంతు, పాలేరు యల్లంపల్లి శేషు అక్కడిక్కడే నేలకొరిగారు. దాహం.. దాహం.. అంటూ కలవరిస్తున్న హనుమంతుకు నీళ్లు ఇవ్వకపోగా బ్రిటీష్ కుక్కలు కర్కసులై హనుమంతు గొంతునొక్కి తీవ్రంగా గాయపరిచారు. ఆరోజురాత్రి 7.30 గంటలకు హనుమంతు చివరిశ్వాస విడిచాడు. మరుసటిరోజు కోలగుట్ల సమీపంలో ఉన్న దంతెవాగు వద్ద హనుమంతు భౌతికకాయాన్ని ఖననం చేశారు. ఆతర్వాత పుల్లరి ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం క్షీణించింది. సమాధిచేసిన హనుమంతును దంతెవాగు, మించాలపాడు కొండలలో పుట్టి కోలగుట్ల పక్కనుంచి ఆత్మకూరు చెరువుమీదుగా మాచర్ల చంద్రవంకై ప్రవహిస్తూ ఎత్తిపోతల వద్ద 66 అడుగుల ఎత్తునుంచి నీరు కిందకు జారువారుతుంది. నాటి నుంచి నేటివరకు హనుమంతు వాగు ప్రవహిస్తూనే ఉంది. ప్రస్తుతం కన్నెగంటి సమాధిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని గత ఎన్నికలకు ముందు రాజకీయనాయకులు ఓట్లకోసం సమాధికి చుట్టూ ప్రహరిగోడ ఏర్పాటుచేసి పాలిష్‌రాళ్లు అంటించారు. ఎన్నికలు అయిపోయిన అనంతరం ఆసమాధిని పట్టించుకున్న దాఖలాలు లేవు. పల్నాటి బెబ్బులి అనిచెప్పుకుని తిరిగే రాజకీయనాయకులు, అధికారులు ప్రజలు అతని సమాధినిమాత్రం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారని మించాలపాడు ప్రజలు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కన్నెగంటి హనుమంతు విగ్రహం

చారిత్రక సంపద ఉండవల్లి గుహలు


ఉండవల్లి, గుహలు


తాడేపల్లి : అలనాటి విష్ణుకుండినుల కళాప్రావీణ్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్న ఉండవల్లి గుహలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. నిత్యం వందలాది మంది యాత్రికులు చారిత్రక కట్టడమైన ఉండవల్లి గుహలను సందర్శిస్తున్నారు. రాష్ట్రం నుంచేగాక దేశవిదేశాల నుంచి పర్యాటకుల తాకిడి అధికమైంది. కేరళలోని తిరువనంతపురంలో ఇటీవల అనంతపద్మనాభస్వామి నేలమాళిగల్లో లక్షలకోట్ల రూపాయల విలువైన సంపద బయటపడటంతో అదేరూపంలోఉన్న ఉండవల్లి అనంత పద్మనాభస్వామి గుహల్లో కూడా నిధులు ఉంటాయని పలువురు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో సందర్శకుల తాకిడి కూడా అధికమైంది. కృష్ణానదికి మైలున్నర దూరంలోని ఉండవల్లి గుహల్లో 25 అడుగుల పొడవు, 6 అడుగుల వెడల్పుతో ఏకరాతి అనంతపద్మనాభస్వామి విగ్రహం ఉంది. అతి ప్రాచీన శిల్ప వైభవాన్ని సంస్కృతిని ప్రతిబింబించే బౌద్ధగుహాలయమే అనంత పద్మనాభస్వామి గుహలు. కొండను తొలచి పొడవాటి స్థంభాలపై క్రీస్తుశకం 2 లేక 3వ శతాబ్దంలో నాలుగు అంతస్తులుగా దీనిని మలచారు. కిందిభాగంలో బౌద్ధారామాలు, బౌద్ధబిక్షువులు కూర్చుని ఉంటారు. మొట్టమొదటి అంతస్తులో 16 మంటపాలతో కూడిన గర్భాలయంలో నృసింహస్వామి, విఘ్నేశ్వరుడు, దత్తాత్రేయ విగ్రహాలు కనిపిస్తాయి. రెండోఅంతస్తులో శేషతల్పంపై శయనించిన విష్ణుమూర్తి రూపమైన అనంత పద్మనాభస్వామి ఏకరాతి విగ్రహం దర్శనమిస్తుంది. ఆయన నాబిలో తామరపువ్వు, మధ్యలో తపస్సు చేస్తున్న బ్రహ్మ, పాదాల వద్ద మధుకైటబులు, అనే రాక్షసులు విష్ణువాహనమైన గరుత్మంతుడు, తపస్సు చేస్తున్న రుషుల విగ్రహాలు ఉన్నాయి. ఒకేరాతిలో అతుకులేకుండా చెక్కడం ఈ విగ్రహం ప్రత్యేకత. ఇక్కడ వివిధ రకాల భంగిమలు, ద్వారపాలకులు, జయవిజయుల విగ్రహాలు చెక్కి ఉన్నాయి. ఉండవల్లి గుహల నుంచి మంగళగిరి పానకాల స్వామి గుడి వరకు సొరంగ మార్గముందని చెబుతారు. ఈ గుహలపై 1955లో బాపట్ల అండ్ సైన్స్ కళాశాల చరిత్ర ఉపాధ్యాయులు సిసిఎన్.శాస్త్రి పరిశోధనలు జరిపారు. 14వ శతాబ్దంలో ఇక్కడ కొండవీటి రాజులు వేసిన ఓ శాసనం ప్రకారం ఇది 6,7 శతా బ్దాల నాటిదని, క్రీస్తు శకం 1343లో అన్నిరెడ్డి కుమారుడు పంచమరెడ్డి అనంత పద్మనాభునికి దానాలు ఇచ్చినట్లు చరిత్ర చెబుతోంది. చారిత్రక ప్రాముఖ్యత గల ఉండవల్లి గుహలను ఇటీవల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అభివృద్ధిచేసింది. రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలుగా గుర్తించిన చారిత్రక కట్టడాల్లో ఉండవల్లి గుహలు ప్రధాన మైనవి. విజయవాడ పట్టణం నుంచి అమరావతి వెళ్లే దారిలో గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలో ఈ చారిత్రిక కట్టడం ఉంది.


అనంత పద్మనాభుని ఏక శిలా విగ్రహం


ప్రజాశక్తి 33వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
డి.మధుసూధనరావు
డి.ఎస్.పి. నరసరావుపేట
పి.కోటేశ్వరరావు
సి.ఐ. నరసరావుపేట రూరల్
ఎస్.జగదీష్
ఎస్.ఐ. నరసరావుపేట రూరల్


లలిత ఎక్స్‌రే & డయాగ్నోస్టిక్
అవుల ఆంజనేయులు కాంప్లెక్స్
క్రోసూరు మండలం, గుంటూరు జిల్లా. సెల్ : 9951252763
ఇచ్చట అన్ని రకాల రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు తీయబడును.
24 గంటలు సౌకర్యం కలదు.


33rd Anniversary
స్వాతంత్ర్య దినోత్సవం
మరియు ప్రజాశక్తి 33వ
వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ది కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్
పిడుగురాళ్ళ, గుంటూరుజిల్లా


మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో....
15 AUGUST
1947
సదా మీ సేవలో.....
వి. నీరజ
సబ్‌రిజిస్ట్రార్ - ప్రత్తిపాడు
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
ప్రత్తిపాడు - గుంటూరు జిల్లా
మరియు
కార్యాలయ సిబ్బంది

1981 - 2013 ప్రజాశక్తి 33 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా
పనిచేస్తున్న ప్రజాశక్తి
33వ వసంతంలోకి అడుగిడుతున్న
సందర్భంగా శుభాకాంక్షలతో...
మరియు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

సబ్ రిజిస్ట్రార్

మరియు కార్యాలయ సిబ్బంది
సత్తెనపల్లి, గుంటూరు జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలకు,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...

శ్రీమతి **కుసుమ శ్రీదేవి** ఎంపిడిఓ,
మండలాభివృద్ధి అధికారి కార్యాలయం & సిబ్బంది
పెదనందిపాడు

1981 - 2013 ప్రజాశక్తి 33 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

విలేజి రెవిన్యూ ఆఫీసర్లు - అచ్చంపేట మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఎస్.వి.రమణకుమారి ఎంఆర్ఓ	**యుగంధరామ్** డి.టి.	**అప్పారావు** ఆర్.ఐ.

జె.రామలింగేశ్వరరావు చామర్రు-1	**బి.సాంబశివరావు** చిగురుపాడు, కోగంటివారిపాలెం, అంబడిపూడి, కోసల	**ఎస్.శేషయ్య** చింతపల్లి	**బి.గోసుడు** తదువాయి, చల్లగరిగ, మిట్టపాలెం	**ఎస్.సిహెచ్.కోటయ్య** కొండూరు, నిండుజెర్ల	**ఎస్‌కె.జిలానీ** మద్దిపాడు, గింజుపల్లి	**కె.మోహనరావు** ఓర్వకల్లు, రుద్రవరం, గ్రంధసిరి
బి.శ్రీరాములు వేల్పూరు	**సిహెచ్.జానకి** పెదపాలెం-1	**జె.కోటేశ్వరరావు** తాళ్ళచెరువు	**ఆర్.బాలు** చామర్రు-2	**సిహెచ్.నాగార్జున** చెరుకుంపాలెం	**సిహెచ్.లూర్దు రాజు** కోనూరు	**ఎం.లలిత శివజ్యోతి** పెదపాలెం-2

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102M300
పుస్తకం పేరు	ప్రజాశక్తి
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	41
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	AP.Sai
పేజీలు విడదీసినది	AP.Sai
స్కాన్ చేసినది	Naveen
పరీక్ష చేసినది	THASIN
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good